www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్   సంపుటి : 16   సంచిక : 202   శుక్రవారం, ఏప్రిల్ 17, 2026 , పేజీలు - 12   వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## మంత్రాలయం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- బొలెరోను ఢీకొన్న రెడీమిక్స్ వాహనం
- ప్రమాదంలో 8మంది మృతి..పలువురికి గాయాలు
- మృతులు కర్నాటక వాసులుగా గుర్తింపు



**కర్నూలు,ఏప్రిల్ 16 :** కర్నూలు జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మంత్రాలయం మండలం చిలకలడోన వద్ద బొలెరో వాహనం-రెడీమిక్స్ లారీ ఢీకొన్నాయి. ఈ ఘటనలో 8 మంది మృతిచెందగా.. 13 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఎమ్మిగనూరులోని ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలంలోనే మిగతా2లో...

### మహిళా బిల్లుతో

# చరిత్ర సృష్టిద్దాం


● ఇందులో ఎలాంటి రాజకీయం లేదు ● 30 ఏళ్లుగా మహిళలు ఎదురు చూస్తున్నారు ● వారికి అవకాశం ఇవ్వడం మన బాధ్యత ● చట్టసభల్లోనూ వారి సత్తా చాటేలా చేద్దాం ● ఈ బిల్లు ఆమోదంలో నాకు క్రెడిట్ వద్దు ● ఏకగ్రీవంగా ఆమోదించే విపక్షాలకే దక్కుతుంది ● దీనిని విస్మరించే వారిని మహిళలు క్షమించరు ● ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన తేవద్దు ● డీలిమిటేషన్‌తో దక్షిణాదికి ఎలాంటి అన్యాయం జరగదు ● మహిళా బిల్లుపై పార్లమెంటులో ప్రధాని మోడీ ప్రసంగం



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 16 :** మహిళా రిజర్వేషన్ బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దు అని ప్రధాని మోదీ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఏ పార్టీకి అనుకూలం కాదు అన్నారు. దానికి రాజకీయ రంగు పూయవద్దు అన్నారు. ఎవరు బాధ్యులైనా, ఇప్పటికే మహిళా రిజర్వేషన్ బిల్లును ఆలస్యం చేశామన్నారు. ఈ బిల్లులను తీసుకువచ్చిన సక్సెస్ ట్రెజరీ బెంచ్‌లకు కానీ, మోదీకి కానీ దక్కదని, ఇది భారత ప్రజాస్వామ్యానికి దక్కుతుందని ఆయన అన్నారు. లోక్‌సభలో డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులను ప్రవేశపెట్టిన నేపథ్యంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిల్లు అంశంలో క్రెడిట్ ఎవరిదన్న దానిపై ఆలోచించరాదు అన్నారు. కావాలంటే మీరు క్రెడిట్ తీసుకోవచ్చు అని ఆయన ప్రతిపక్షాలకు చెప్పారు. ముందుగా 33 శాతం మంది మహిళలు ఇక్కడకు రావాలన్నారు. భారతీయ సోదరీమణులను నమ్మండి అని, వారి ఇంటెలిజెన్స్‌ను గుర్తించాలన్నారు. నారీ శక్తి వికసిత్ భారత్‌కు ఉపయోపడుతుందన్నారు. మనం తీసుకోబోయే నిర్ణయాన్ని మహిళలు వీక్షిస్తున్నారని, మన ఉద్దేశాలను కూడా గమనిస్తున్నారన్నారు.మహిళా రిజర్వేషన్ పక్రియను మరింత ఆలస్యం చేయవద్దు అన్నారు. రాజ్యాంగ సవరణ బిల్లులతో ఏ రాష్ట్రానికి అన్యాయం జరగదు మిగతా2లో...

## దేశవ్యాప్తంగా మండుటెండలు

- అప్రమత్తంగా ఉండాలన్న ఐఎండి



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 16 ):** దేశ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 8 గంటల నుంచే భానుడు భగభగమండుతున్నాడు. మధ్యాహ్నం బయట తిరగా లంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మిగతా2లో...

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

- ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో దేశంలోనే అగ్రగామి
- ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా మేడిన్ తెలంగాణ' మార్క్
- అమెరికా పెట్టుబడిదారులకు తెలియ చేయండి
- అమెరికన్ నేషనల్ వార్ కాలేజీ బృందంతో మంత్రి శ్రీధర్ బాబు




**హైదరాబాద్,ఏప్రిల్ 16 :** తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని అమెరికా పారిశ్రామికవేత్తలను మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. డ్రోన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో భారీ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అమెరికా 'నేషనల్ వార్ కాలేజ్' బృందంతో గురువారం మంత్రి సమావేశమ య్యారు.యంగ్ ఇండియా స్కిల్ మిగతా2లో...

### పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు

## హైకోర్టు నోటీసులు

- మూడు వారాల్లో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశం.. విచారణ జూన్ 6కు వాయిదా



**హైదరాబాద్,ఏప్రిల్ 16 :** పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన తొమ్మిది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వేసిన కేసులో ఫిరాయింపుదారులుగా చెబు తున్న వాళ్లకు హైకోర్టు నోటీసులు ఇచ్చింది. ఫిరాయింపుదారులు కాదంటూ స్పీకర్ ఇటీవల ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్లపై మూడు వారాల్లో కౌంటర్లు దాఖలు చేయాలంటూ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు మిగతా2లో...

## డీలిమిటేషన్‌పై కుట్ర రాజకీయాలు

- ఉత్తరాది దక్షిణాది అంటూ విభజన రేఖలు
- మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు


2లో



### తెలంగాణలో 17 నుంచి 26కు

## ఎంపిల సంఖ్య

- ఎపిలో 25 నుంచి 38కి పెరుగుదల
- డీలిమిటేషన్‌పై హోంమంత్రి అమిత్ షా వెల్లడి
- దక్షిణాదికి అన్యాయం జరగదని వివరణ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 16 :** డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఇది కావాలని చేస్తున్న ప్రచారంగా తిప్పికొట్టారు. ఏపీలో లోక్‌సభ స్థానాలు 25 నుంచి 38కి పెరుగుతాయన్నారు. తెలంగాణలో 17 నుంచి 26కు పెరుగుతాయని చెప్పారు. కర్ణాటకలో 28 నుంచి 42కు, తమిళనాడులో 39 నుంచి 59కి, కేరళలో 20 నుంచి 30కి సీట్లు పెరుగుతాయని చెప్పారు. దక్షిణాది జనాభా శాతం కంటే ఎక్కువ సీట్లు పెరుగుతాయని పేర్కొన్నారు. విపక్షాలు అవాస్తవాలు చెబుతూ ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయని విమర్శించారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ సంబంధిత బిల్లులపై మిగతా2లో...

## మరోమారు బిజెపి తెలంగాణ వ్యతిరేకత

- ప్రధాని మోదీ మొదలు తేజస్వీ వరకు అందరిదీ అదేతీరు
- మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్,ఏప్రిల్ 16 :** పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై భారతీయ జనతా పార్టీ నాయకులు మరోసారి తమ ద్వేషాన్ని వెళ్లగక్కారని, ఆ పార్టీ నేతలకు తెలంగాణ అస్తిత్వంపై గౌరవం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటాన్ని భారత్ -పాకిస్థాన్ విభజనతో పోల్చడం అత్యంత మూర్ఖత్వమని, ఇలాంటి అహంకార పూరిత, తెలంగాణ వ్యతిరేక వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. బీజేపీ నాయకులు పదే పదే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, అమర వీరుల త్యాగాలను అవమానించడం అలవాటుగా మార్చుకున్నారని మండిపడ్డారు. స్వయంగా ప్రధానమంత్రి మోదీ నుంచి మొదలుకొని ఈరోజు పార్లమెంట్ సభ్యుడు తేజస్వి సూర్య వరకు ప్రతి ఒక్కరు తెలంగాణ వ్యతిరేకతను పదేపదే చాటుకుంటున్నారన్నారు.

మిగతా2లో...



## రాజ్యసభ సభ్యులుగా సింఘ్వీ, వేం ప్రమాణం

**హైదరాబాద్,ఏప్రిల్ 16 :** తెలంగాణ నుంచి రాజ్యసభకు ఎన్నికైన అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి గురువారం పార్లమెంట్ భవనంలో రాజ్యసభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలు, రాష్ట్రానికి రావాల్సిన నిధులు, హక్కుల గురించి వాణి వినిపిస్తానని చెప్పారు. నరేందర్‌రెడ్డికి మంత్రులు సీతక్క, శ్రీహరి అభినందనలు తెలిపారు.

## తెలంగాణ అంటే అంత చులకనా తేజస్వీ

- వెంటనే క్షమాపణలు చెప్పాల్సిందే
- దీనిపై బిజెపి ఎంపిలు నోరు మెదపరా
- జాగృతి అధ్యక్షురాలు కవిత మండిపాటు



**హైదరాబాద్,ఏప్రిల్ 16 :** తెలంగాణ ఉద్యమాన్ని ఇండియా-పాకిస్థాన్ విభజనతో పోల్చడంపై జాగృతి అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. మిస్టర్ తేజస్వీ సూర్య.. తెలంగాణ ప్రజల 6 దశాబ్దాల ఆకాంక్ష అంటే నీకు అంత చులకనా? ఎంత ధైర్యం ఉంటే ఇక్కడి మిగతా2లో...

# మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

అని, ఎవర్నీ వివక్షపూరితంగా చూడబోమన్నారు. అలాగే దక్షిణాదికి అన్యాయం అంటున్న వాదనలో కూడా వాస్తవం లేదన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో తనకు క్రెడిట్ అవసరం లేదని మోదీ అన్నారు. ఒకవేళ బిల్లు పాసైన తర్వాత.. ఎవరైనా కావాలంటే వారి పేరు, ఫోటో మీద ఫుల్ పేజీ యాడ్ ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అందరి అచీవ్‌మెంట్‌గా చూడాలన్నారు. ఇది ఏ ఒక్క వ్యక్తి, లేదా రాజకీయ పార్టీకి చెందిన సక్సెస్ కాదన్నారు. కానీ ఒకవేళ మూడు దశాబ్దాల తర్వాత కూడా ఈ సంస్కరణ చేపట్టకపోతే, అప్పుడు ఆ లబ్ధి ఏ పార్టీకి దక్కదని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించేవారు భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకుంటారన్నారు. డీలిమిటేషన్ అంశంలో గ్యారెంటీ ఇవ్వనున్నట్లు ప్రధాని తెలిపారు. గ్యారెంటీ, ప్రామిస్ పదాలు వాడమంటే వాడుతానని, ఒకవేళ తమిళంలో దీనికి తగిన పదం ఏదైనా ఉందంటే దాన్ని కూడా చెబుతానని, మన ఉద్దేశం స్వచ్ఛమైందైతే, అప్పుడు పదాలతో ఆడాల్సిన అవసరం ఉండదని ఆయన అన్నారు. దేశ చరిత్రలో ఇదో కీలక ఘట్టమని ఈ సందర్భంగా మోదీ వ్యాఖ్యానించారు. కాలానుగుణంగా మనం కూడా మారాలన్నారు. వాస్తవానికి ఈ బిల్లును 30 ఏళ్ల క్రితమే ఆమోదించాల్సిందని చెప్పుకొచ్చిన ఆయన.. ఇది దేశ చరిత్రలోనే గొప్ప బిల్లు అని అభిప్రాయపడ్డారు. ఈ బిల్లును ఆమోదించడం ప్రస్తుత పార్లమెంట్‌కు ఓ కీలక సువర్ణావకాశమని ఈ సందర్భంగా మోదీ పేర్కొన్నారు. 'దేశానికి సరికొత్త దిశను సూచించే ప్రయత్నం చేస్తున్నాం. దేశంలోని సగం జనాభాకు అధికారం ఇవ్వడం అద్భుత ఘట్టం. వికసిత్ భారత్ అంటే మౌలిక వసతుల కల్పనే కాదు.. మహిళలకు అధికారం ఇవ్వడం కూడా. వికసిత్ భారత్‌లో మహిళల భాగస్వామ్యమే లక్ష్యం. మహిళలకు అధికారమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. మహిళలకు నిర్ణయాధికారం ఇవ్వడమే మా లక్ష్యం. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు లేవు. ఈ విషయంలో విపక్షాలను మహిళలు ఎప్పటికీ క్షమించరు' అని ప్రధాని చెప్పుకొచ్చారు. పంచాయతీల్లో రిజర్వేషన్లకు అందరూ అంగీకరించారు. లోక్‌సభలో మాత్రం బిల్లును అడ్డుకుంటున్నారు. ఈ బిల్లుకు మద్దతిచ్చే రాజకీయ పార్టీలకే మనుగడ ఉంటుంది. 30 ఏళ్లలో ఇదే అంశం రుజువైంది. మహిళల్లో రాజకీయ చైతన్యం పెరిగింది. అత్యున్నత చట్టసభల్లోనూ భాగస్వామ్యం కోరుతున్నారు. చీపురు పనికాదు.. పార్లమెంట్‌లో సీట్లు అడుగుతున్నారు. ఇప్పుడు బిల్లును వ్యతిరేకించిన వారిని మహిళలే శిక్షిస్తారు' అని మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతానికి 33 శాతం రిజర్వేషన్లు అమలుచేయని వ్వండని.. ఆ తర్వాత ఓబీసీ, ఇతర వర్గాల కోటాపై ఆలోచిద్దామని పార్లమెంట్ వేదికగా మోదీ కోరారు. 'పార్లమెంట్‌పై నాకు నమ్మకం ఉంది. అత్యంత వెనుకబడిన వర్గానికి చెందిన నాకు ప్రధాని పదవి దక్కింది. తప్పకుండా ఓబీసీలకు న్యాయం చేస్తాం. మహిళా రిజర్వేషన్‌కు రాజకీయ రంగు పులమొద్దు. ఈ బిల్లు రాజకీయ పార్టీల కోసం కాదు.. మహిళల కోసమే అంటూ.. రిజర్వేషన్లు మహిళల హక్కు. 2029లో రిజర్వేషన్లు అమలు చేయకపోతే మహిళలకు అన్యాయం జరిగినట్టవుతుంది. వికసిత్ భారత్ సాధనలో మహిళలదే కీలక పాత్ర. ఇప్పటికైనా మహిళా రిజర్వేషన్ ఆలస్యం కాకూడదు. దీనికి అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు. 'దేశమంతా ఒక్కటే.. ప్రాంతీయ భేదాలు ఉండకూడదు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని ప్రాంతాలూ సమానమే. ఉత్తర భారతం, దక్షిణ భారతం అనే తేడా మాకు లేదు. చిన్న రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదు. దేశాన్ని ముక్కలు చేసే అధికారం మనకు లేదు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై నాకు ఎలాంటి క్రెడిట్ అవసరం లేదు. అన్ని పార్టీలకు ధన్యవాదాలు తెలుపుతూ శుక్రవారం ప్రకటన చేస్తా. నా స్వార్థం కోసం బిల్లు అంటూ తప్పుడు ప్రచారం చేయవద్దు' అని మోదీ తన ప్రసంగంలో వివరించారు. ఈ బిల్లులతో దేశానికి సరికొత్త దశ, దిశను ఇస్తున్నాం. వికసిత్ భారత్ అంటే రోడ్లు, రైళ్లు, మౌలిక సదుపాయాలు మాత్రమే కాదు. మహిళల స్వావలంబన కూడా ఉంటేనే అది సంపూర్ణ వికసిత్ భారత్ అవుతుంది. దేశ రాజకీయాల్లో, వికసిత్ భారత్ సాధనలో మహిళల పాత్ర కీలకం. మహిళలకు అవకాశమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. రాజకీయాల్లో తమ శక్తిని చాటేందుకు మహిళలు సిద్ధంగా ఉన్నారు. ఎవరికైనా అవకాశమిస్తేనే కదా.. వారి సామర్థ్యం తెలుస్తుంది. రాజకీయాల్లో సామర్థ్యం, అనుభవం ఉన్న మహిళలు పుష్కలంగా ఉన్నారు. దేశ ప్రగతిలో మహిళలకూ భాగస్వామ్యం కల్పించాల్సిందే. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు.. మహిళలకు మనం ఇస్తున్న కానుక కాదు. అది వారి హక్కు అని మోదీ వ్యాఖ్యానించారు. 2024 ఎన్నికల్లో వీటిని అమలు చేద్దామని మేం ప్రయత్నించినా సాధ్యం కాలేదు. 2029 ఎన్నికల్లోనూ రిజర్వేషన్లు ఇవ్వకపోతే మహిళలకు అన్యాయం చేసినట్లేనని అన్నారు. బిల్లును తీసుకురాగానే కొందరు విభజన రాజకీయాలు చేస్తున్నారు. ఉత్తరాది, దక్షిణాది అంటూ మాట్లాడుతున్నారు. అలాంటి వారిని ప్రజలు ఇప్పటికే దూరం పెట్టారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదు. చిన్న రాష్ట్రం, పెద్ద రాష్ట్రం, ఉత్తరాది, దక్షిణాది అనే భేదభావం మాకు లేదు. ఏ ప్రాంతానికీ అన్యాయం జరగదని హామీ ఇస్తున్నాం అని మోదీ స్పష్టం చేశారు.

# డీలిమిటేషన్‌పై కుట్ర రాజకీయాలు

**హైదరాబాద్,ఏప్రిల్ 16** కాంగ్రెస్ మరోసారి దేశ విభజనకు కుట్రలు చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావుఆరోపించారు. సౌత్, నార్త్ అంటూ కాంగ్రెస్ పెద్ద కుట్ర చేస్తోందన్నారు. డీలిమిటేషన్‌పై తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచం దర్‌రావు పార్టీ కార్యాలయంలో మీడియాతో చిట్‌చా ట్‌గా మాట్లాడారు. గతంలో మహిళా బిల్లు అమలు చేయాలన్న రాహుల్‌గాంధీ.. ఇప్పుడెందుకు వ్యతిరేకిస్తు న్నారని ప్రశ్నించారు. బిల్లుతో దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు. నార్త్‌లో కాంగ్రెస్ పోయిందని.. త్వరలో సౌత్‌లో కూడా పోతుందంటూ వ్యాఖ్యానించారు. రేవంత్ ట్రాప్‌లో దక్షిణాది రాష్ట్రాల ప్రజలు పడరని.. సౌత్ ప్రజలు తెలివైన వారన్నారు. రేవంత్ రెడ్డి నార్త్ సౌత్ డివిజన్ రాజకీయాలు చేస్తున్నారంటూ టీబీజేపీ చీఫ్ మండిపడ్డారు. రీజినల్ పార్టీలు మాట్లాడుతున్నాయంటే ఏదో అనుకోవచ్చు.. కానీ కాంగ్రెస్ లాంటి జాతీయ పార్టీ ఇలాంటి మాటలు మాట్లాడటం సరికాదని తెలంగాణ బీజేపీ అధ్యక్షులు రాంచందర్ రావు పేర్కొన్నారు. కేరళ కంటే తెలంగాణ జనాభా ఎక్కువ. కేరళలో 20 ఎంపీ సీట్లు ఉంటే.. తెలంగాణలో 17 మాత్రమే ఉన్నాయి. సీఎం రేవంత్ ముందు కేరళలో సీట్లు తగ్గించమని కోరాలి. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా జనాభా ఉన్న రాష్ట్రాల్లో తక్కువ సీట్లు ఇచ్చారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ చేయాలని రాహుల్ గాంధీ కొత్త పార్లమెంట్ భవనంలోనే కోరారు. ఇప్పుడు 543 సీట్లలోనే మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. దక్షిణాదిలో కుటుంబ నియంత్రణ పాటించడం వల్ల జనాభా తగ్గింది.. ఉత్తరాదిన పాటించలేదని రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి వితండ వాదం చేస్తున్నారు. జీఎస్‌డీపీ మీద సీట్లు పెంచమనడం సరైంది కాదు. లోక్‌సభలో పెప్పర్ స్ప్రే చేయాలనే ప్లాన్‌లో కాంగ్రెస్ ఉంది. రాహుల్ గాంధీకి మించి రేవంత్ జాతీయ నాయకుడిగా ఎదుగుతున్నారు. రాహుల్ గాంధీకి సబ్జెక్ట్ తెలియక మాట్లాడటం లేదా? రేవంత్‌కు సబ్జెక్ట్ ఎక్కువ ఉండి మాట్లాడుతున్నారా? డీలిమిటేషన్‌ను ముందు వ్యతిరేకించింది స్టాలిన్. రేవంత్‌రెడ్డి మాత్రమే దక్షిణాది, ఉత్తరాది అని వైషమ్యాలు సృష్టిస్తున్నారు. తెలంగాణలో 50 శాతం సీట్లు పెరిగితే.. యూపీలో 50 శాతం పెరుగుతాయి. దక్షిణాదిలో సీట్లు గతంలోనే తగ్గాయి.. ఇప్పుడు తగ్గుతున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన కుల గణన సక్రమంగా జరగలేదు. మా గల్లీలో ఎవరి ఇంటికీ ఎన్యూమరేటర్ రాలేదు. ఉత్తరాదిలో కాంగ్రెస్ లేదు.. దక్షిణాదిలో కూడా పోతుంది. దక్షిణాదిలో కాంగ్రెస్ కంటే భాజపాకే ఎక్కువ ఎంపీ సీట్లు ఉన్నాయి. దేశంలో ఎప్పుడూ ఎన్నికలు జరుగుతూనే ఉంటాయి. పశ్చిమ బెంగాల్, తమిళనాడు ఎన్నికల్లో లబ్ధి పొందడానికే అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ ఎన్నికల తర్వాత పెడితే యూపీ ఎన్నికలు అంటారు.. ఆ తర్వాత పెడితే తెలంగాణ ఎన్నికలు అంటారు. అందుకే వన్ నేషన్ వన్ ఎలక్షన్ వస్తే మంచిదని రామచందర్ రావు అన్నారు.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి



(మొదటి పేజీ తరువాయి)

పెట్టుబడులు పెట్టేలా అమెరికా పారిశ్రామికవేత్తల్ని ప్రోత్సహించాలని, ఆ దేశ ఉన్నతస్థాయి ప్రతినిధి బృందాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. డ్రోన్లు, కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్, ఏరోస్పేస్ కాంపోనెంట్స్, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్, సైబర్ సెక్యూరిటీ, స్పేస్ టెక్నాలజీ, ఏఐ ఇన్ డిఫెన్స్, శాటిలైట్స్ సిస్టమ్స్ అండ్ అడ్వాన్స్డ్ కమ్యూనికేషన్స్ లో రాష్ట్రాన్ని గ్లోబల్ లీడర్ గా తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు. ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఇక్కడి అనుకూలతలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పాలసీలు మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా వివరించారు. రాకెట్ల తయారీ నుంచి అత్యాధునిక డ్రోన్ల వరకు, యుద్ధ విమానాల విడిభాగాల నుంచి శాటిలైట్ల వరకు... అన్నింటిలోనూ 'మేడిన్ తెలంగాణ' మార్క్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తోందన్నారు. ఈ రంగంలో తెలంగాణ ఏటా 30 శాతానికి పైగా వృద్ధిని రేటును నమోదు చేస్తోందన్నారు. అలాగే... 2024-26 మధ్య కాలంలో ఎగుమతుల్లో 103 శాతం కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్(సీఏజీఆర్) నమోదయ్యిందన్నారు. లాక్హీడ్ మార్టిన్, బోయింగ్, సాఫ్రాన్, ఎయిర్ బస్, డస్సాల్ట్ ఏవియేషన్ తదితర ప్రపంచ దిగ్గజ ఏరోస్పేస్ కంపెనీలతో డీఆర్డీవో, భెల్, మిధాని, బీడీఎల్,ఆర్‌సీఐ, హాల్ తదితర కేంద్ర రంగ ప్రభుత్వ సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయన్నారు. ఇవీ కాకుండా... ప్రిసిషన్ ఇంజనీరింగ్, డ్రోన్లు, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 1,500 కంటే ఎక్కువ ఎంఎస్‌ఎంఈలు 'తెలంగాణ బ్రాండ్'ను విశ్వవ్యాప్తం చేస్తున్నాయన్నారు. ÷నాన్షియల్ టైమ్స్ ఎఫ్ డీఏ ర్యాంకింగ్స్ ప్రకారం, ప్రపంచంలోనే అత్యంత 'కాస్ట్ ఎఫెక్టివ్ ఏరోస్పేస్ సిటీ'గా హైదరాబాద్ మొదటి స్థానంలో నిలిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వరుసగా ఐదుసార్లు 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును గెలుచుకుని 'గ్లోబల్ ఏరోస్పేస్ మ్యాప్'లో తెలంగాణ ఒక శక్తిమంతమైన కేంద్రంగా మారిందన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఏరో స్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాలకు అవసరమైన ఎకో సిస్టంను రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. టీజీ ఐపాస్ ద్వారా 15 నుంచి 30 రోజుల్లోగా అనుమతులు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఈ రంగానికి అవసరమైన 'రెడీ టూ స్కిల్ వర్క్ ఫోర్స్'ను అందిస్తున్నామన్నారు. పెట్టుబడులకు మాత్రమే కాదు, సాంకేతికత, పరిశోధన, తయారీ, నైపుణ్యాభివృద్ధిలో అమెరికాకు ఒక నమ్మకమైన దీర్ఘకాల వ్యూహాత్మక భాగస్వామిగా నిలిచేందుకు 'తెలంగాణ' సిద్ధంగా ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీ, అడ్వాన్స్డ్ మ్యాన్యుఫ్యాక్చరింగ్, స్పేస్ టెక్నాలజీ తదితర రంగాల్లో అమెరికా సంస్థలు, విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలతో కలిసి పని చేస్తామన్నారు. 'తెలంగాణ లాంటి ప్రగతిశీల రాష్ట్రాలతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, రాబోయే రోజుల్లో ఆ దిశగా అడుగులు వేస్తాం. అమెరికా,తెలంగాణ మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు చొరవ చూపుతాం' అని స్టేట్ డిపార్ట్ మెంట్ మినిస్టర్ కౌన్సిలర్ పాల్ నరైన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కెప్టెన్ ఫ్రాంక్ ఒకటా(నేవీ), రెనో బామ్‌ఫోర్డ్(డిఫెన్స్ సెక్యూరిటీ కోఆపరేషన్ ఏజెన్సీ), లెఫ్టినెంట్ కల్నల్ జాన్ కయాంగ్యాంగ్(ఆర్మీ), రెబెక్కా కింగ్(డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ), లెఫ్టినెంట్ కల్నల్ మైఖేల్ కూబ్(ఎయిర్ నేషనల్ గార్డ్), జోస్ సలాస్(డిఫెన్స్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఏజెన్సీ), టీజీఐఐసీ ఎండీ శశాంక, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ డైరెక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీతో స్కిల్డ్ వర్క్ ఫోర్స్ సిద్ధంగా ఉందని.. 15 నుంచి 30 రోజుల్లోనే అన్ని అనుమతులు లభించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అమెరికాతో దీర్ఘకాలిక వ్యూహాత్మక భాగస్వామ్యానికి తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. టెక్నాలజీ, రీసెర్చ్, మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో సహకారాన్ని మరింత పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఏరోస్పేస్ రంగం ఏటా సగటున 30 శాతం వృద్ధి నమోదు చేస్తోంది. ఎగుమతుల్లో 103 శాతం సీఏజీఆర్‌తో తెలంగాణ దూసుకుపోతోంది. రాకెట్ల నుంచి శాటిలైట్ల వరకు అన్ని ఉత్పత్తులపై 'మేడ్ ఇన్ తెలంగాణ' ముద్ర పడుతోంది. ప్రపంచ దిగ్గజ కంపెనీలు ఇప్పటికే తెలంగాణలో తమ కార్యకలాపాలు విస్తరించాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 1500కి పైగా ఎంఎస్‌ఎంఈలతో తెలంగాణ గ్లోబల్ బ్రాండ్‌గా ఎదుగుతోంది. 'కాస్ట్ ఎఫెక్టివ్ ఏరోస్పేస్ సిటీ'గా హైదరాబాద్ టాప్ స్థానంలో నిలిచింది. వరుసగా ఐదు సార్లు 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును అందుకోవడం తెలంగాణ సాధించిన మరో విజయం. ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా దూసుకెళ్తున్న తెలంగాణలో

# మంత్రాలయం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ఐదుగురు మృతిచెందగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురు చనిపోయారు. మృతుల్లో ఐదుగురు మహిళలు, బాలిక ఉన్నారు. కర్ణాటకలోని చిక్‌మంగళూరుకు చెందిన భక్తులు మంత్రాలయంలోని శ్రీరాఘవేంద్రస్వామి దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులు కుమార్ (60), దీపిక వీణ (35), సునీల్ (40), బెల్లి (3), పుట్టమ్మ (60), మీనాక్షి (50), తాయమ్మ (60), లోలాక్షిగా గుర్తించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందడంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన పట్ల విచారణ వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ప్రమాదంపై ఏపీ మంత్రులు భరత్, జనార్దన్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు.

# దేశవ్యాప్తంగా మండుటెండలు

(మొదటి పేజీ తరువాయి)

దేశంలోని చాలా ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఢిల్లీ, పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో 46 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. వడగాల్పుల కారణంగా జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రానున్న రోజుల్లో ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.ఎండలు దంచికొడుతున్న నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య శాఖ ప్రజలకు కీలక సూచనలు చేసింది. వడదెబ్బలు తగిలే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. కేంద్ర ఆరోగ్య శాఖ గురువారం ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టింది. ఆ పోస్టులో.. 'ప్రపంచ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడగాడ్పు లు తీవ్రతరం అవుతున్నాయి. వడదెబ్బల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండండి. వీలైనంత ఎక్కువ నీళ్లు తాగండి. ఎండలు ఎక్కువగా ఉన్న సమయంలో కష్టమైన పనులు చేయకండి. లైట్ కలర్ దుస్తులు ధరించండి. తరచుగా విశ్రాంతి తీసుకుంటూ ఉండండి. వడదెబ్బ తగిలితే .. వెంటనే ఆ వ్యక్తిని చల్లని ప్రదేశానికి తరలించండి. నేలపై పడుకోబెట్టండి. నీళ్లలో తడిపిన బట్టను కప్పండి. చల్లని నీళ్లు తాగించండి. నీటి శాతం ఎక్కువగా ఉన్న ఆహారాపదార్థాలను అతడికి తినిపించండి' అని సూచించింది. ఏప్రిల్ 20వ తేదీ వరకు తెలంగాణ, రాయలసీమ, మధ్య మహారాష్ట్ర, మరాఠ్వా డా, ఉత్తర కర్ణాటక, మధ్య ప్రదేశ్, విదర్భ, ఒడిశా, జార్ఖండ్, వెస్ట్ రాజస్థాన్‌లలో అత్యంత తీవ్రంగా వడగాడ్పులు వీస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. కేరళ, తమిళనాడు, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని సముద్ర తీర ప్రాంతాల్లో వేడి, పొడి వాతావరణ పరిస్థితులు ఉంటాయని వెల్లడించింది.

# తెలంగాణలో 17 నుంచి 26కు ఎంపిల సంఖ్య

(మొదటి పేజీ తరువాయి)

లోక్‌సభలో చర్చ సందర్భంగా అమిత్ షా ఈ వివరాలు వెల్లడించారు. జనాభా గణన ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, కుల గణన నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని , ప్రస్తుతం గృహ గణన పనులు జరుగుతున్నాయని, జనాభా గణన జరిగినప్పుడు కుల గణన కూడా చేర్చుతామని ఆయన చెప్పారు. మత ఆధారిత రిజర్వేషన్ల ఆలోచనను అమిత్ షా తిరస్కరించారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడం ఆమోదయోగ్యం కాదని, మతం ఆధారంగా ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన చెప్పారు. రాజ్యాంగంలో అలాంటి అవకాశం లేదన్నారు. అఖిలేష్ యాదవ్ డిమాండ్లపై విమర్శలు చేస్తూ.. అఖిలేష్ యాదవ్ తన పార్టీ టికెట్లన్నీ ముస్లిం మహిళలకు ఇవ్వొచ్చని, ఆయన పార్టీకి ఎలాంటి సమస్యల ఉండదని, తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన అన్నారు.

# పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

నోటీసులో తెలిపింది. ఆ తర్వాత కౌంటర్లు దాఖలు చేయాలని పిటిషనర్లను ఆదేశిం చింది. విచారణను జూన్ 6వ తేదీకి వాయిదా వేసింది. బీఆర్ఎస్ తరఫున ఎంపికై కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన దానం కడియం, శ్రీహరి, పోచారం శ్రీనివాసరెడ్డి, యాదయ్య, కృష్ణమోహన్ రెడ్డి, టి. ప్రకాశ్ గౌడ్, ఎ.గాంధీ, తెల్లం వెంకటరావు, సంజరుకుమార్, గూడెం మహిపాల్‌రెడ్డిలపై అనర్హత వేటు వేసేందుకు స్పీకర్ నిరాకరిస్తూ తీర్పు చెప్పారు. ఈ తీర్పులను సవాలు చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జి.జగదీశ్‌రెడ్డి, కె.పి.వివేకానంద, కె.సంజరు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సీహెచ్.ప్రభాకర్, పాడి కౌశిక్‌రెడ్డి, బీజేపీ అసెంబ్లీ పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పిటిషన్లు వేశారు. వీటిని హైకోర్టు చీఫ్ జస్టిస్ ఏకే సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన బెంచ్ గురువారం విచారించింది.

# మరోమారు బిజెపి తెలంగాణ వ్యతిరేకత

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ఏర్పాటు పైన విషం కక్కుతూ బీజేపీ చేస్తున్న వ్యాఖ్యలను తెలంగాణ సమాజం గుర్తు పెట్టుకుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అనేది ఎవరి దయాదాక్షిణ్యాల వల్లనో, ఎవరి భిక్ష వల్లనో ఏర్పడింది కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. దశాబ్దాల పాటు సాగిన సుదీర్ఘ పోరాటం, వేలాది మంది యువకుల బలిదానాల ఫలితంగా ఈ గడ్డ విముక్తి పొందిందని గుర్తు చేశారు. అస్తిత్వం కోసం ప్రజలు చేసిన ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటాన్ని దేశ విభజన లాంటి విషాదకర సంఘటనలతో పోల్చడం ద్వారా బీజేపీ తన కుసంస్కారాన్ని బయటపెట్టు కుందని విమర్శించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదని ఆయన హెచ్చరించారు. పార్లమెంటు సాక్షిగా తోటి ఎంపీ తెలంగాణపై విషం చిమ్ముతున్నా, అక్కడే ఉన్న ఎనిమిది మంది తెలంగాణ బీజేపీ ఎంపీలు మౌనంగా ఉండటం అత్యంత సిగ్గుచేటని కేటీఆర్ దుయ్యబట్టారు. కనీసం తెలంగాణ నుంచి ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ ఎంపీలు సైతం బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలను ఖండించకుండా మౌనంగా ఉండడం దారుణం అన్నారు. తమ కళ్ల ముందే తెలంగాణను అవమానిస్తున్నా అడ్డుకోలేక పోయిన వీరు, ప్రజలకు ఏ ముఖం పెట్టుకుని సమాధానం చెబుతారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని భావిస్తున్న ఎంపీల వైఖరిని తెలంగాణ సమాజం గమనిస్తోందన్నారు. తెలంగాణను కించపరిచిన తేజస్వి సూర్య తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలకు బీజేపీ పార్టీ కూడా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని , లేకుంటే తేజస్వి సూర్య వ్యాఖ్యలే బీజేపీ అధికారిక విధానంగా భావించాల్సి వస్తుందన్నారు.

# తెలంగాణ అంటే అంత చులకనా తేజస్వీ

(మొదటి పేజీ తరువాయి)

పోరాటాన్ని అంతలా కించపరుస్తావు? అంటూ నిప్పులు చెరిగారు. ఆరు దశాబ్దాల వివక్షకు వ్యతిరేకంగా, ఆత్మగౌరవం కోసం చేసిన ఈ మహోద్యమాన్ని తక్కువ చేసి మాట్లాడటం అజ్ఞానానికి పరాకాష్ట అని విమర్శించారు. తెలంగాణ సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను కూడా తేజస్వీ సూర్య తన వ్యాఖ్యలతో అవమానించారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం రాజకీయ విమర్శ కాదని, తెలంగాణ అస్తిత్వంపై జరిగిన దాడి అని ఆమె అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఎవరు మాట్లాడినా సరే ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ బీజేపీ ఎంపీలపై కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ సమాజాన్ని అవమానించేలా మీ పార్టీ ఎంపీ మాట్లాడుతుంటే.. మీరు ఎందుకు మౌనంగా ఉన్నారు? ఈ వ్యాఖ్యలను మీరు సమర్థిస్తున్నారా? అని ప్రశ్నించారు. వెంటనే తేజస్వీ సూర్యతో క్షమాపణలు చెప్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడే సత్తా లేకపోతే, ఎంపీలుగా కొనసాగే అర్హత మీకు లేదని, వెంటనే పదవులకు రాజీనామా చేయాలని ఘాటుగా వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును డీలిమిటేషన్‌తో ముడిపెట్టడం కేంద్ర ప్రభుత్వ పెద్ద కుట్ర అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మహిళల భుజాలపై తుపాకీ పెట్టి, డీలిమిటేషన్ బిల్లును కాల్చే ప్రయత్నం కేంద్రం చేస్తోందని ఆమె విమర్శించారు.

## వెంకటాపూర్ మండలంలో ఘనంగా 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' మండల సభ కార్యక్రమం.










**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16( పీపుల్స్ న్యూస్):**99 రోజుల 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యాచరణ లో భాగంగా వెంకటాపూర్ మండల కేంద్రం లోని రైతు వేదిక లో గురువారం మండల సభ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిఆర్ డిపార్ట్మెంట్ రాష్ట్ర డైరెక్టర్ డి. భగవాన్ రెడ్డి హాజరయ్యారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పాల్గొని ప్రజలకు దిశానిర్దేశం చేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రస్తుత పథకాలతో పాటు, భవిష్యత్తులో ప్రవేశపెట్టబోయే నూతన పథకాలపై గ్రామస్థులకు సమగ్రంగా అవగాహన కల్పించడం జరిగిందని మండల ప్రత్యేక అధికారి సామ్యూల్ తెలిపారు.

## రామప్ప దేవాలయంను సందర్శించిన ఎంసిహెచ్ ఆర్ డి శిక్షణ అధికారులు

(రామప్ప)








**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 (పీపుల్స్ న్యూస్):** మండలం లోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని గురువారు సెంట్రల్ సెక్రటరీ సర్విస్ ఏఏస్ వోలు 70 మంది సందర్శించారు. హైదరాబాద్ లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్న అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ భారత్ దర్శన్ లో భాగంగా రామప్ప దేవాలయంను దర్శించుకోనగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారికి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ ఆలయ చరిత్ర, శిల్పకళ వైభవం గురించి వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట టూరిజం సిబ్బంది, టూరిస్ట్ పోలీసులు వేణు, శ్రీనివాస్, అరుణ్ , కోర్స్ డైరెక్టర్ కిరణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, , పోలీస్, రెవెన్యూ, పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మూఢనమ్మకాలను నమ్మకండి

-హెడ్ కానిస్టేబుల్ సంపత్







**(వెంకటాపూర్) ములుగు జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 16 (పీపుల్స్ న్యూస్):** మూఢనమ్మకాలను నమ్మి మోసపోవద్దని వెంకటాపూర్ హెడ్ కానిస్టేబుల్ సంపత్ అన్నారు. గురువారం వెంకటాపురం మండలంలోని రామనజపురం గ్రామ సమీపంలో గల నాంచారమ్మ దేవాలయ ప్రాంగణంలో గుర్తు తెలియని వ్యక్తులు పూజలు చేశారన్నారు. ఇలాంటి పూజల నమ్మి భక్తులు ఎవరు భయపడద్దన్నారు. ఎస్సై చల్ల రాజు ఆదేశానుసారం పరిసరాలను పరీక్షించామన్నారు. రాత్రి జరిగిన సమాచారం పై అక్కడ ఉన్న రైతులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కానిస్టేబుల్ అజయ్, రైతులు తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కేతరి బిక్షపతి, సంఘ నాయకులు పాలకుర్తి సురేష్, దేవర్ల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోషక ఆహారం పైన్నే పిల్లల అభివృద్ధి ఆధారపడి ఉంటుంది

### పోషణ్ పక్వాడ కార్యక్రమంలో తహసిల్దార్ వసంతరావు






**చిట్యాల ప్రతినిధి ఏప్రిల్ 16 (పీపుల్స్ న్యూస్):** పిల్లలకు సమతుల్యమైన పౌష్టికాహారం సమృద్ధిగా అందించినప్పుడే వారి ఎదుగుదల అభివృద్ధి బాగుంటుందని చిట్యాల తహసిల్దార్ తూకుంట్ల వసంతరావు అన్నారు గురువారం చిట్యాల మండల కేంద్రంలోని నెంబర్ వన్ అంగన్వాడి సెంటర్ టీచర్ సంధ్యారాణి అధ్యక్షతన పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పిల్లలకు బాల్యారంభ సంరక్షణ, విద్యపై అవగాహన కల్పించారు జీరో నుండి ఆరు సంవత్సరాల వయసు ఉన్న పిల్లలలో ఎదుగుదల ఎక్కువ ఉంటుంది కాబట్టి తల్లిదండ్రులు ప్రత్యేకమైన శ్రద్ధను చూపించాలని తాసిల్దార్ కోరారు పిల్లల ఎదుగుదల ఆరోగ్య సమస్యలు మానసిక పరిస్థితులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అభివృద్ధి లోపం ఉన్న పిల్లలను గుర్తించి ఆరోగ్య సేవలు అందించేందుకు కృషి చేయాలన్నారు జింకు ప్యాకేజ్ ఆహారాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు తమ పిల్లలకు చిరుధాన్యాలు తృణధాన్యాలతో పరిపుష్టమైన ఆహారాన్ని అందించేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు అంగన్వాడి సెంటర్ల ద్వారా అందుతున్న సేవలను పూర్తిస్థాయిలో వినియోగించు కోవాలని ఆయన కోరారు ఈ సందర్భంగా అంగన్వాడి సెంటర్ కు మొదటిసారి వచ్చిన తహసీల్దార్ వసంతరావు స్థానిక సర్పంచ్ తౌటం లక్ష్మి అంతయ్య ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ వార్డు సభ్యులు నవీన్ మొగిలిలకు ఐసిడిఎస్ సూపర్వైజర్ జయప్రద అంగన్వాడీ టీచర్లతో కలిసి చింతల సంధ్యారాణి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు భాగ్యలక్ష్మి అరుణ పుల్ల భాగ్యమ్మ జ్యోతి సుజాత ఆయాలు లావణ్య విజయ పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు

# నాంచారమ్మ ఆలయంలో క్షుద్ర పూజలు...!?

### ఏఐ యుగంలోనూ మూఢనమ్మకాలు అవగాహన కల్పించని అధికారులు







**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 (పీపుల్స్ న్యూస్)**వెంకటాపూర్... మండలంలోని రామానుజాపూర్ గ్రామపంచాయతీ పరిధి ఎరుకల నాంచారమ్మ ఆలయంలో క్షుద్ర పూజలు చేసిన ఆనవాళ్లు కలకలం రేపుతున్నాయి. ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ పౌర్ణమి రోజున నాంచారమ్మ జాతర నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం అక్కడ ఏర్పాట్లు చేసేందుకు పరిశీలనకు వెళ్ళిన వారు, చుట్టుపక్కల పంట పొలాల రైతులు నాంచారమ్మ ఆలయంగా పిలవబడే పంచకూటాలయంలో క్షుద్ర పూజలు చేసిన ఆనవాళ్లు గుర్తించారు. ప్రస్తుతం ఏఐ యుగంలోనూ మూఢనమ్మకాలతో క్షుద్ర పూజలు చేస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేయడం విస్తు గొలుపుతోంది. అర్ధరాత్రి పూట శ్మశానాలు, రోడ్ల కూడళ్లలో పసుపు, కుంకుమ, నిమ్మకాయలు, జంతు బలులతో చేసిన పూజా ఆనవాళ్లు గ్రామీణ ప్రాంతాలలోస్థానికులను తీవ్ర భయాందోళనకు గురిచేస్తున్నాయి. గతంలో నాంచారమ్మ జాతర పరిసరాల్లో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. మరోసారి జాతరకు ముందు గుప్తనిధుల కోసం పూజలు చేశారా, క్షుద్ర పూజలు చేశారా అని పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు మూఢనమ్మకాలను నిర్మూలించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని పలువురు కోరుతున్నారు.

# బాలానగర్‌లో మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం ఉపాధి దిశగా మరో ముందడుగు...

### -- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



**బాలానగర్ ఏప్రిల్ 17 ( పీపుల్స్ న్యూస్):**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలో మహిళల ఆర్థిక స్వావలంబనకు దోహదపడే ముఖ్యమైన కార్యక్రమం ప్రారంభమైంది. రాజు కాలనీ గాంధీ విగ్రహం వద్ద ఉన్న కమ్యూనిటీ హాల్‌లో గురువారం మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో ఖార్డ్ సంస్థ సహకారంతో, బాలానగర్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి సమక్షంలో ప్రారంభించడం విశేషం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలపడటానికి ఇటువంటి శిక్షణ కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. శిక్షణ పూర్తి చేసిన మహిళలకు ప్రశంస పత్రాలతో పాటు ఉచితంగా కుట్టు మిషన్లు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అనేక కుటుంబాలకు ఆదాయం పొందే అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఖార్డ్ సంస్థ సమాజ సేవలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రశంసిస్తూ, ఎలాంటి లాభాపేక్ష లేకుండా టీమ్‌వర్క్‌తో ప్రజలకు సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఈ సంస్థ, మహిళల సాధికారతకు కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఇదే కార్యక్రమంలో భాగంగా చెరబండ రాజు నగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆధునిక సౌకర్యాలతో సైన్స్ ల్యాబ్‌ను కూడా ప్రారంభించారు. విద్యార్థుల శాస్త్రీయ ఆలోచనలను పెంపొందిం చేందుకు ఈ ల్యాబ్ ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.ప్రధానంగా ఇటీవల విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదానికి గురైన బాలానగర్‌కు చెందిన జీహెచ్ఎంసీ కార్మికుడు జోసెఫ్‌ను ఆయన నివాసంలో పరామర్శించి, ఆయన కుటుంబా నికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం మరియు పార్టీ తరఫున అవసర మైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖార్డ్ సంస్థ వ్యవస్థాపకులు సుమన్ మల్లాది, మధులత మల్లాది, సంస్థ సభ్యులు లక్ష్మణ్, స్థానిక మహిళలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళల సాధికారతకు, విద్యార్థుల అభివృద్ధికి దోహదపడే ఈ కార్యక్రమం బాలానగర్‌లో సానుకూల మార్పులకు నాంది పలికింది.

# బోయిన్‌పల్లి 119 డివిజన్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం ఎన్నిక

### -- ఫెలోషిప్ అధ్యక్షుడు బిషప్ డాక్టర్ జాన్ విక్టర్ సీలం



**బాలానగర్ ఏప్రిల్ 17 ( పీపుల్స్ న్యూస్):**మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయిన్‌పల్లి సర్కిల్ 119 డివిజన్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ 2026--2028 కాలానికి సంబంధించి తమ నూతన కార్యవర్గాన్ని అధికారికంగా ప్రకటించింది. ఫెలోషిప్ అధ్యక్షుడు బిషప్ డాక్టర్ జాన్ విక్టర్ సీలం వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ నియామకాలు ఏకగ్రీవంగా జరిగాయి. ఈ నేపథ్యంలో రాబోయే రెండేళ్ల పాటు ఈ కమిటీ సామాజిక బాధ్యతలతో పాటు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటుందని బిషప్ తెలిపారు. నూతన కార్యవర్గ సభ్యులుగా అధ్యక్షులుగా బిషప్ డాక్టర్ జాన్ విక్టర్ సీలం, ఛైర్మన్ రెవ. సుధాకర్ దయాడి, వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎ. సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ రెవ. టి. శ్యామ్ కుమార్, జనరల్ సెక్రటరీ రెవ. టి. వసంత్ కుమార్, కోశాధికారిగా రెవ. ఎం.దాసన్న, జాయింట్ సెక్రటరీ రెవ. బి. శాంసన్, లీగల్ అడ్వైజర్లుగా రెవ. ముత్తు దినకరన్, అసిస్టెంట్ ట్రెజరర్ రెవ. ఎన్. కరుణాకర్, వీరితో పాటు ముఖ్య సలహాదారులుగా రెవ. బి. దేవసహాయం, రెవ. జి. అనిల్ కుమార్, బ్రదర్ లియోనార్డ్ మీగర్, రెవ. జె. ప్రభాకర్ రావు వ్యవహరిస్తారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా రెవ. బి. నెహేమియా, రెవ. వి. జయరాజ్, రెవ. ఎన్. విల్సన్, రెవ. పి. ఎజ్రాష తదితరలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బిషప్ డాక్టర్ జాన్ విక్టర్ సీలం మాట్లాడుతూ ఈ ఫెలోషిప్ ప్రధానంగా రెండు లక్ష్యాలతో పని చేస్తుందని పేర్కొన్నారు. క్రైస్తవ సోదరభావాన్ని పెంపొందిం చడం, ఆధ్యాత్మిక క్షేమం కోసం కృషి చేయడంతో పాటు ప్రభుత్వా నికి, ప్రజలకు మధ్య ఒక వారధిగా ఉంటూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడటం సామాజిక న్యాయం కోసం, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నూతన కమిటీ అంకితభావంతో పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కులగనన సర్వే తప్పులతడక

**పిల్లలమర్రి రాము**
**( అఖిల గాండ్ల తెలికుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు)**



**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 (పీపుల్స్ న్యూస్):**తెలంగాణ రాష్ట్రంలో గాండ్ల కుల దేవ తెలికుల బి సి బి కులస్తులు రెండు లక్షలకు మించి ఉన్నారని, కానీ నిన్న విడుదల చేసిన సమాచార మంత్రిత్వ శాఖ విడుదల చేసిన దానిలో గాండ్లకులస్తులు కేవలం 54,000 మంది ఉన్నారని తప్పుడు సర్వే రిపోర్టు పంపించడం గాండ్ల కులస్తులను అవమానించడమే అని అఖిల గాండ్ల తెలికుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లలమర్రి రాము ఆరోపించారు సుమారు రెండు లక్షల పైచిలుకు గల గాండ్లకులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, గతంలో బీసీ కమిషన్ 33 జిల్లాలలో పర్యటించిన సందర్భంలో ప్రతి జిల్లాలో మా గాండ్లకులస్తులు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు.వెనుకబడిన మైనారిటీ లో ఉన్న బీసీలను ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయంగా ఉండాలని కానీ ఉన్న బీసీలను అవమానించే విధంగా రిపోర్ట్ తయారు చేయడం అన్యాయమని వారు అన్నారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించి నిలదీయాలంటే ఇప్పటికైనా బీసీలంతా ఏకమై కార్యాచరణ రూపొందించాలని పేర్కొన్నారు. మాకే కాకుండా ఇతర బీసీ మైనారిటీ కులస్తులకు ఇదే విధంగా తక్కువ జనాభా చూపించే విధంగా రిపోర్ట్ తయారు చేయడం జరిగింది.ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి సరియైన బీసీ జనాభా లెక్కలను రూపొందించాలని లేనిచో మా గాండ్లకులస్తులతో రాష్ట్ర రాజధానిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి ప్రభుత్వానికి తెలిసేలా రూపొందించడం జరుగుతుందని హెచ్చరించారు.పిల్లలమర్రి రాము (అఖిల గాండ్ల తెలికుల రాష్ట్ర ఉపాధ్యక్షులు)

# తెలంగాణ గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలు --- తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకుడు



**బాలానగర్ ఏప్రిల్ 17 ( పీపుల్స్ న్యూస్):**మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై బీజేపీ ఎంపీ తేజసీ సూర్య లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. తెలంగాణ రాష్ట్రాన్ని భారత్ పాకిస్తాన్ దేశ విభజనతో పోల్చడం అత్యంత బాధాకరమైనదిగా, బాధ్యతారహితమైనదిగా మదన్ మోహన్ అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది విభజన భావజాలం వల్ల కాదు; ఇది దశాబ్దాల పాటు సాగిన ప్రజల పోరాటం, వేలాది మంది విద్యార్థులు, యువత, అమరవీరుల త్యాగాల ఫలితం అని స్పష్టం చేశారు. రాజ్యాంగబద్ధంగా, పార్లమెంట్ ఆమోదంతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని దేశ విభజనతో పోల్చడం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే కాకుండా, వారి త్యాగాలను అవమానించడం అని అన్నారు. గతంలో కూడా ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణపై ఇలాంటి వ్యాఖ్యలు చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఇది బీజేపీ నాయకుల అసలు దృక్పథాన్ని బయటపెడుతోందని విమర్శించారు. తెలంగాణకు చెందిన బీజేపీ ఎంపీలు ఈ వ్యాఖ్యలను ఖండించకపోవడం, వాటిని సమర్థించినట్టేనని ఆరోపించారు. ఇది తెలంగాణ ప్రజల భావోద్వేగాలు, చరిత్ర పట్ల వారికి గౌరవం లేదని సూచిస్తుందని అన్నారు. వెంటనే ఈ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల పట్ల తమకు అత్యంత గౌరవం ఉందని, వారి త్యాగాలను ఎవరైనా చిన్నచూపు చూడటాన్ని కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు.

# పరామర్శ



**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 పీపుల్స్ న్యూస్ :**గోవిందరావుపేట మండలం కేంద్రంలోని తారకరామ కాలనీకి చెందిన గ్రామీణ వైద్యులు, ఇరుగు శ్రవణ్ కుమారుడు ఇటీవల జరిగిన దుర్ఘటనలో మరణించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యులు శ్రవణ్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం ఆదరణ గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి మద్దతుగా నిలుస్తూ, సంఘ సభ్యులు మృత బాలుడికి శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం, సంఘం తరఫున బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం రూ.15,000 నగదు సహాయం అందజేశారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు డాక్టర్ మధుసూదన్ రెడ్డి బొబ్బ మాట్లాడుతూ, గోవిందరావుపేట గ్రామపంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఒక నిరుపేద కుటుంబానికి చెందిన బాలుడు ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరమైన సంఘటనగా పేర్కొన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.సంఘం తరఫున ప్రభుత్వం వెంటనే క్రింది చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు బాధిత కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి కుటుంబంలోని పిల్లలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి తక్షణమే అందించాలి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం వెంటనే చేపట్టాలి అదనంగా, ఈ ఘటనకు బాధ్యులైన గ్రామపంచాయతీ సిబ్బందిపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కూడా కోరారు.ఈ విషయంలో సంబంధిత శాఖ మంత్రిగా ఉన్న మంత్రి సీతక్క చొరవ చూపించి, ఈ పేద కుటుంబానికి పూర్తి న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సంఘం తరఫున విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు డాక్టర్ మధుసూదన్ రెడ్డి బొబ్బ, ఉపాధ్యక్షుడు డాక్టర్ బుర్రి శ్యాంబాబు, సీనియర్ వైద్యులు డాక్టర్ యానాల వెంకటరెడ్డి, డాక్టర్ పెండెం హేమాద్రి, అలాగే సంఘ సభ్యులు డాక్టర్ కళ్యాణపు వేణుగోపాల్, డాక్టర్ వేముల కర్ణాకర్, డాక్టర్ మధ్యబోయిన సాంబయ్య, డాక్టర్ గోపిశెట్టి ఐలయ్య, డాక్టర్ దీపాక నాగరాజు, డాక్టర్ ఎండీ హజారుద్దీన్, డాక్టర్ ఆర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ ఎం సతీష్ కుమార్, డాక్టర్ పి వెంకన్న, డాక్టర్ ఏ రాజు, డాక్టర్ కె తిరుపతి, డాక్టర్ నాలి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమర్థవంతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు

**ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం**
**దివ్యాంగులకు మోటరైజ్డ్ వాహనాలు**
**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్.**







**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 (పీపుల్స్ న్యూస్):**ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని , పదవ తరగతి విద్యార్థులతో పాటు ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తుందని, దివ్యాంగుల విద్యార్థులకు మోటరైజ్డ్ వాహనాలు అందించాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు 99 రోజుల 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా, గురువారం మల్లంపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన 'మండల సభ' కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. హాజరయ్యారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలు, పథకాల ప్రయోజనాల గురించి లబ్ధిదారులు స్వయంగా వారి మాటలలోనే అందరికీ తెలియజేయడం జరిగిందని అన్నారు.ప్రభుత్వం విద్య, సామాజిక భద్రత, మహిళల ఆర్థిక అభివృద్ధి వంటి అంశాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ మరిన్ని నూతన సంక్షేమ పథకాలకు శ్రీకారం చుడుతుందని స్పష్టం చేశారు.గతంలో కేవలం హైస్కూల్ పదో తరగతి విద్యార్థులకే మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేవారని, ఇప్పుడు ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. హైస్కూల్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు, ఉదయం పూట అల్పాహారం కూడా అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. దివ్యాంగులకు చేయూతను అందించాలనే లక్ష్యంతో ఇంటర్మీడియట్ చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు, వారి సౌకర్యార్థం మోటరైజ్డ్ వాహనాలను అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' అనే నూతన పథకాన్ని ప్రవేశపెడుతుందని వెల్లడించారు.రైతులు కేవలం వరిపైనే ఆధారపడకుండా, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే ఇతర పంటల సాగు వైపు దృష్టి సారించాలని, దీనివల్ల ఎరువుల వినియోగం తగ్గి భూసారం పెరుగుతుందని వివరించారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ పంటపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, రైతులు కూడా దీనిపై అవగాహన పెంచుకోవాలని కోరారు. ఆయిల్ పామ్ సాగు చేయడం ద్వారా ఎకరానికి 40 వేల రూపాయల సబ్సిడీ అందిస్తుందని, ఒక్కసారి సాగు చేస్తే మొదటి దిగుబడి నుంచి 30 సంవత్సరాల వరకు స్థిరంగా, నికరంగా ఆదాయం వస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కల మధ్య ఖాళీ స్థలంలో అంతర పంటలుగా పప్పు దినుసులను కూడా సేద్యం చేసుకోవచ్చని, దానికి కూడా ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుందని వివరించారు.ఇంచర్ల గ్రామ శివారులో ఎర్రి గట్టమ్మ వద్ద పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ దశలో ఉందని, దీని ద్వారా 300 మందికి ఉపాధి అవకాశాలు కలగడంతో పాటు వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్ సేద్యం చేసిన రైతులు స్థానికంగానే తమ పంటను విక్రయించుకోవచ్చని పేర్కొన్నారు.నూతన పథకాల ద్వారా విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు. మల్లంపల్లి మండలంలో నూతన మార్కెట్ యార్డ్, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం మరియు పలు అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఓ కృపాకర్ , ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి , ఎంపీఓ, తాసిల్దార్, మండల స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి చేరేలా పని చేయాలి

**డి ఆర్ డి ఓ చంద్రశేఖర్**
**ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక**
**ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు సన్మానం**



**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 ( పీపుల్స్ న్యూస్) :**వెంకటాపూర్ ప్రభుత్వం అందించే అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి చేరేలా అధికారులు పనిచేయాలని డిఆర్డిఓ చంద్రశేఖర్ అన్నారు గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్డిఓ చంద్రశేఖర్ మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో పాటు భవిష్యత్తులో ప్రవేశపెట్టబోయే నూతన పథకాల గురించి ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలన్నారు. సమస్యలను పరిష్కరించేలా ప్రజలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకంలో అత్యధిక కూలీలతోటి పని చేయిస్తున్న ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు వెంకటాపూర్ రామాచారి, లక్ష్మీదేవి పేట కేతిరి రాధిక, నల్లగుంట సునీత ,రామానుజ పూర్ నర్సయ్య లతో పాటు మేట్లను సన్మానించారు.కార్యక్రమంలో పంచాయతీరాజ్ రాష్ట్ర డైరెక్టర్ భగవాన్ రెడ్డి , స్థానిక సర్పంచ్ సుగుణ , మండల స్పెషల్ ఆఫీసర్ సామ్యూల్, తహసిల్దార్ గిరిబాబు ,ఎస్ఐ చల్లారాజు, ఎంపీడీవో రాజు , ఎంఎఓ శైలజ ఐసిడిఎస్ సిడిపిఓ శిరీష ఎన్పీడీసీఎల్ ఏడిఈ వేణుగోపాల్, ఏపీఓ రాజు, ఈసీ సురేష్, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఆటోలు ఎల్లప్పుడూ రహదారికి ఎడమ వైపు లేన్ లోనే ప్రయాణించాలి

**అబిడ్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్**







**హైదరాబాద్ కమిషనరేట్:క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 16 (పీపుల్స్ న్యూస్) :** ఆటోలు ఎల్లప్పుడూ రహదారికి ఎడమ వైపు లేన్ లోనే ప్రయాణించాలని అబిడ్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్ అన్నారు. రహదారి భద్రతను మెరుగుపరచడానికి, అబిడ్స్ ట్రాఫిక్ పోలీసులు "అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఆటో రిక్షాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనల అమలుపై అవగాహన కల్పించడంతో పాటు, నియో రెటీనా హాస్పిటల్‌లో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ప్రయాణికుల భద్రత , క్రమశిక్షణతో కూడిన ప్రయాణం కోసం ఆటో డ్రైవర్లు నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని అధికారులు ఆదేశించారు ప్రతి ఆటో డ్రైవర్ తప్పనిసరిగా ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ , ఇన్సూరెన్స్ మరియు కాలుష్య నియంత్రణ పత్రాలను కలిగి ఉండాలన్నారు. డ్రైవర్లు విధిగా ఖాకీ యూనిఫాం ధరించాలన్నారు. ఆటోలో అనుమతించిన సంఖ్య కంటే ఎక్కువ మంది ప్రయాణికులను ఎక్కించకూడదు. ముఖ్యంగా డ్రైవర్ సీటు పక్కన ప్రయాణికులను కూర్చోబెట్టుకోవడం చట్టరీత్యా నేరమన్నారు. ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ఉండటానికి, కేవలం కేటాయించిన ఆటో స్టాండ్‌లు లేదా సురక్షితమైన ప్రదేశాలలో మాత్రమే ప్రయాణికులను ఎక్కించడం లేదా దింపడం చేయాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపడంపై 'జీరో టాలరెన్స్' పాటించబడుతుంది. నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనం సీజ్ చేయడంతో పాటు లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. రోడ్డు మధ్యలో అకస్మాత్తుగా ఆపడం లేదా జిగ్-జాగ్ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు చేపట్టకూడదన్నారు. ఈ డ్రైవ్‌లో భాగంగా ఆటో డ్రైవర్ల క్షేమం కోరి, అబిడ్స్ లోని నియో రెటీనా హాస్పిటల్ లో వారికి ఉచిత కంటి పరీక్షలు చేయించారు. ఈ కార్యక్రమంలో, ఎస్.ఐ.లు పాండురాజు, మహేష్ , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల క్షేమం కోసం సురక్షితమైన డ్రైవింగ్ పద్ధతులను ప్రోత్సహించడమే అరైవ్ అలైవ్ కార్యక్రమం








**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 16 (పీపుల్స్ న్యూస్) :** ప్రజల క్షేమం కోసం సురక్షితమైన డ్రైవింగ్ పద్ధతులను ప్రోత్సహించడమే అరైవ్ అలైవ్ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యమని ట్రాఫిక్ డిసిపి కాజల్ సింగ్ అన్నారు. ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో భాగంగా (3వ దశ -- 4వ రోజు), గోషామహల్ ట్రాఫిక్ పోలీసులు గురువారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఆటో, ట్రక్కు , బస్సు డ్రైవర్ల కోసం ప్రత్యేక కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం గోషామహల్ ట్రాఫిక్ పోలీసుల పర్యవేక్షణలో, మ్యాక్స్ విజన్ ఐ హాస్పిటల్ సమన్వయంతో నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 150 మంది ఆటో , ట్రక్కు డ్రైవర్లు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షల అనంతరం, కంటి సంబంధిత లోపాలు ఉన్నవారిని గుర్తించి, వారికి అవసరమైన వైద్య సలహాలను అందించారు. దృష్టి లోపాలు ఉన్న డ్రైవర్లకు కళ్లద్దాల కొరకు సిఫార్సు చేశారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ ఆధారంగా, లబ్ధిదారులకు అవసరమైన కళ్లద్దాలను స్పాన్సర్ల సహకారంతో అందజేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రాఫిక్ డిసిపి కాజల్ సింగ్, అడిషనల్ డిసిపి వేణుగోపాల్ రెడ్డి , ఏసిపి ట్రాఫిక్ ధనలక్ష్మి , ట్రాఫిక్ గోషామహల్ ఇన్‌స్పెక్టర్ బి. రాజు, అడిషనల్ ఇన్‌స్పెక్టర్ కె.ఎన్. ప్రసాద్ వర్మ , ఆసిఫ్ నగర్, కుల్సుంపురా ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ కమిషనర్ జోయల్ డేవిస్ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. డ్రైవర్ల దృష్టి సామర్థ్యాన్ని మెరుగుపరచడం ద్వారా రహదారి భద్రతను పెంపొందించవచ్చన్నారు.

# ఖాకీల మమకారం.. పోలీస్ స్టేషన్ నే పుట్టిల్లుగా!

**జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో అపూర్వ ఘట్టం**
**మహిళా కానిస్టేబుల్‌కు ఘనంగా సీమంతం**
**తండ్రి స్థానంలో నిలిచిన ఎస్‌హెచ్‌ఓ.. కుటుంబ సభ్యులుగా మారిన సిబ్బంది**



**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 16 (పీపుల్స్ న్యూస్) :** అమ్మానాన్నల పేగుబంధం లేకపోయినా.. తోటి సిబ్బందే అన్నాచెల్లెళ్లుగా, పై అధికారి పెద్దదిక్కుగా మారి ఆ మహిళా కానిస్టేబుల్‌కు మాతృమూర్తి అయ్యే ఆనందాన్ని ద్విగుణీకృతం చేశారు. కన్నవాళ్లు లేని లోటు ఏమాత్రం తెలియకుండా, పుట్టింటి బాధ్యతను భుజానికెత్తుకుని పోలీస్ స్టేషన్‌నే వేదికగా మార్చి అత్యంత ఘనంగా ఆమెకు సీమంతం నిర్వహించారు. ఖాకీ దుస్తుల వెనుక దాగి ఉన్న కల్మషం లేని కరుణను, ఆత్మీయతను చాటిన ఈ అపూర్వ ఘట్టం జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో జరిగింది. జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న సవిత కానిస్టేబుల్‌కు తల్లిదండ్రులు చిన్నప్పుడే దూరమయ్యారు. ఇటీవల ఆమె గర్భం దాల్చారు. సాధారణంగా కన్నవాళ్లు ఉంటే బిడ్డకు ఎంతో అల్లారుముద్దుగా, బంధుమిత్రుల నడుమ ఘనంగా సీమంతం జరిపిస్తారు. కానీ, తనకు ఆ భాగ్యం లేదని ఆమె మనసులో ఉన్న చిన్న బాధను గ్రహించిన జీడిమెట్ల ఎస్‌హెచ్‌ఓ గడ్డం మల్లేశ్ గొప్ప చొరవ తీసుకున్నారు. స్టేషన్‌నే ఆ మహిళా కానిస్టేబుల్ కు పుట్టిల్లుగా మార్చారు. తానే స్వయంగా ఓ తండ్రి పాత్రను పోషించి, వేడుకకు అన్నీ తానై వ్యవహరించారు.

పోలీస్ స్టేషన్ లోనే పండుగ వాతావరణం..

తోటి మహిళా పోలీసు సిబ్బందితో పాటు స్టేషన్‌లోని అధికారులంతా ఒకే కుటుంబంగా మారారు. హోదాలను పక్కనపెట్టి ఒక్కటయ్యారు. పోలీస్ స్టేషన్ లోనే పసుపు,



కుంకుమ, పూలు, పండ్లు , చీర గాజులు, స్వీట్లు అన్నీ తీసుకొచ్చి పండంటి బిడ్డకు జన్మనివ్వాలని హారతులతో పాటు ఆశీస్సులు అందించి అంగరంగ వైభవంగా సీమంతం వేడుకను నిర్వహించారు. కన్నవాళ్లు ఉంటే ఏ విధంగా చేస్తారో, అంతకంటే మిన్నగా, అద్భుతంగా ఈ వేడుకను జరిపించారు. మహిళా సిబ్బంది అంతా ఆమెకు పూలు పెట్టి, గాజులు తొడిగి ఆశీర్వదించారు.

కదిలించిన ఎస్‌హెచ్‌ఓ గడ్డం మల్లేశ్ గొప్ప మనసు:

నిత్యం నేరాలు, కేసుల విచారణలు, శాంతిభద్రతల పరిరక్షణతో బిజీగా ఉండే పోలీసులు.. తమ తోటి సిబ్బంది కోసం ఒక కుటుంబంలా మారి ఇలాంటి వేడుక నిర్వహించడం అని అందరి హృదయాలను హత్తుకుంది. “బాస్ అంటే కేవలం ఆజ్ఞలు జారీ చేసేవారే కాదు.. కష్టసుఖాల్లో అండగా నిలిచే కుటుంబ పెద్ద” అని ఎస్‌హెచ్‌ఓ గడ్డం మల్లేశ్ నిరూపించారు. కన్నవాళ్లు లేని లోటును పూడ్చుతూ, కానిస్టేబుల్ మనసుకు కొండంత అండగా నిలిచిన జీడిమెట్ల పోలీసు సిబ్బంది పట్ల స్థానికులు ప్రశంసల జల్లు కురుస్తోంది.

# రామప్ప దేవాలయాలను సందర్శించిన డిఆర్డిఓ





**(రామప్ప)ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 ( పీపుల్స్ న్యూస్):** మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయాన్ని గురువారం డి ఆర్ డి ఓ చంద్రశేఖర్ సందర్శించారు ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకర్ ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు ఆలయ చరిత్ర గురించి టూరిజం గైడ్ గోరంటల విజయ్ కుమార్ వివరించారు. వారి వెంట ఏపిఓ ధర్మేందర్, సి ఏ, రుద్రమదేవి, టూరిస్ట్ పోలీసులు, తదితరులు ఉన్నారు

## అనారోగ్యంతో మృతి చెందిన గిల కత్తుల కిరణ్ గౌడ్ కుటుంబానికి 50 కిలోల బియ్యం అందచేసిన కల్లు గీత కార్మిక సంఘం



**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 (పీపుల్స్ న్యూస్) :** ఎటునాగారం మండలంలోని శివాపురం శివారు గోగుపల్లి గ్రామానికి చెందిన గిలకత్తుల కిరణ్ గౌడ్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సంఘం గ్రూప్లో పెట్టగా కల్లుగీత బంధువులు ఇచ్చిన విరాళాలతో 50 కిలోల బియ్యం తీసుకొని ఆ కుటుంబానికి అందజేసి పరామర్శించటం జరిగింది. . ఈ సందర్భంగా కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు తాటి నవీన్ గౌడ్ చిక్కా అశోక్ గౌడ్ మండల నాయకులు మెరుగురఘు గౌడులు మాట్లాడుతూ కిరణ్ గౌడ్ మృతి సంఘానికి తీరనిలోటని అన్నారు. ఆయన కుటుంబానికి సంఘం ఎప్పుడు అండగా ఉంటుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కప్పల వెంకన్నగౌడ్. బాలికొండ నారాయణ గౌడ్.కప్పల అశోక్ గౌడ్ బుడిగ శీనుగౌడ్ .తాటి కృష్ణ గౌడ్. ఊరుగొండ రమేష్ గౌడ్.కప్పల నవీన్ గౌడ్ ల తో పాటు 20 మంది గీత కార్మికులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు.

**కూకట్ పల్లి, ఏప్రిల్ 16 ( పీపుల్స్ న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డి ని గురువారం పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన నిరంతర ప్రజా సేవకుడు,పెద్దలు వేం నరేందర్ రెడ్డి గారు తెలంగాణ ప్రజల గురించి, సమస్యల గురించి పార్లమెంట్ లో రాష్ట్ర హక్కులు, నిధుల గురించి తెలంగాణ ప్రభుత్వం తరపున పోరాటం చేసి, రాజ్యసభలో తెలంగాణ వాణి మరింత బలంగా వినిపించి తెలంగాణ అభివృద్ధి వారి భాగస్వామ్యం మరింత ఉండాలని కోరారు. భవిష్యత్తులో ప్రజాసేవలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, పీసీసీ సభ్యులు, టీపీసీసీ



అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, తెలంగాణ కాంగ్రెస్




నాయకులతో కలిసి పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి.



**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 16 (పీపుల్స్ న్యూస్) :** ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..... బొల్లారం గ్రామం శివారులో ని ఓఆర్ఆర్ బ్రిడ్జ్ క్రింద ఈ నెల 16న ఉదయం అందాజా 6:00 గంటల కన్న ముందు గుర్తు తెలియని 30 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల మగ వ్యక్తి పీట్స్ వల్ల గాని మరే ఇతర అనారోగ్య వ్యాదుల వలన మృతి చెందాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించాడంతో సంఘటన స్థలానికి చేరుకుని మృత దేహాన్ని పరిశీలించారు. అనంతరం పోస్టు మార్టం నిమిత్తం ఐడీఎ బొల్లారం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. మృతి చెందిన వ్యక్తిని గుర్తు పట్టిన వారు , తనకు సంబందించిన వారు ఐడీఎ బొల్లారం పియసు కు రాగలరు .గుర్తు పట్టినవారు ఈ పోను నెంబర్లకు ..8712661841 ,, .8712656729 లకు తెలిపగలరు .

# అరైవ్ అలైవ్" రహదారి భద్రత ప్రచారంలో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరం








**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 16 (పీపుల్స్ న్యూస్) :** “అరైవ్ అలైవ్” రహదారి భద్రత ప్రచారంలో భాగంగా, గురువారం ఐ.ఎస్. సదన్ పోలీస్ స్టేషన్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ సమన్వయంతో నిర్వహించిన ఈ శిబిరంలో ఆటో డ్రైవర్లు, బస్సు డ్రైవర్లు , క్యాబ్ డ్రైవర్లకు సురక్షితమైన డ్రైవింగ్ కోసం అవసరమైన కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమం సందర్భంగా, సురక్షితమైన ప్రయాణాలు , ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాల్సిన ప్రాముఖ్యతపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు.

ఈ వైద్య శిబిరంలో సుమారు 50 మంది డ్రైవర్లు పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు.

# బాలయ్యనగర్ లో మస్కిటో ఫాగ్ మిషన్ ప్రారంభం.



**కుత్బుల్లాపూర్,ఏప్రిల్ 16 (పీపుల్స్ న్యూస్):** గాజులరామారం డివిజన్ పరిధి బాలయ్యనగర్ లో దొమల బెడదను నివారించేందుకు గురువారం బాలయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన మస్కిటో ఫాగ్ మిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఈ నాగేష్ మాట్లాడుతూ చుట్టూ అడవి ప్రాంతం ఉండడం వలన దోమల బెడద చాలా తీవ్రత గా మారిందన్నారు. దోమల కారణంగా బస్తి నివాసులు అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. బస్తీ నివాసులందరూ చర్చించి దోమల నివారణ కోసం నూతన మస్కిటో ఫాగ్ మిషన్ ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# 30 రోజుల పాటు హెర్బల్ టీని తాగితే.. శరీరంలో జరిగే మార్పులు ఇవే..

హెర్బల్ టీ చాలా మంది రోజువారీ జీవితంలో నిశ్శబ్దంగా చేరిపోతుంది. ఒక కప్పు విశ్రాంతి కోసం, మరొకటి బరువైన భోజనం తర్వాత, ఇంకొకటి నిద్రకు ముందు.. ఇలా అలవాటుగా మారిపోతుంది. ఇది హానికరం కాకుండా సాంత్వన కలిగించేదిగా అనిపించినప్పటికీ, ప్రతిరోజూ తీసుకుంటే శరీరం మెల్లగా స్పందించడం ప్రారంభిస్తుంది. సాధారణ టీతో పోలిస్తే, హెర్బల్ టీ పూలు, వేరు, ఆకులతో తయారవుతుంది. వీటిలో ఉన్న బయో-యాక్టివ్ పదార్థాలు 30 రోజుల్లో నిద్ర, జీర్ణక్రియ, రక్తపోటు, ఒత్తిడి నియంత్రణపై ప్రభావం చూపుతాయి. 30 రోజుల పాటు హెర్బల్ టీని తాగితే శరీరంలో అనేక మార్పులు వస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.నిద్ర నాణ్యతకు. .హెర్బల్ టీని 30 రోజుల పాటు తాగడం వల్ల నిద్ర నాణ్యత మెరుగవుతుంది.చామంతి (Chamomile) వంటి శాంతిదాయక హెర్బల్ టీని ప్రతిరోజూ తీసుకుంటే, కొన్ని వారాల్లోనే నిద్ర మెరుగుపడుతుంది. పరిశోధనల ప్రకారం, ఇది రాత్రి మధ్యలో మేల్కొనే సందర్భాలను తగ్గిస్తుంది. ఇందులోని అపిజెనిన్ అనే పదార్థం మెదడులో రిలాక్సేషన్‌కు సహాయపడుతుంది. జీర్ణక్రియ సులభంగా మారుతుంది. పుదీనా (Peppermint), అల్లం (Ginger) వంటి హెర్బల్ టీలు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ఇవి పొట్టలో వాయువు, ఉబ్బరం, అసౌకర్యాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. 30 రోజుల్లో గ్యాస్, బ్లోటింగ్ సమస్యలు తగ్గినట్టు అనిపిస్తుంది. రక్తపోటుపై ప్రభావం ఉంటుంది. మందార టీ (ఽఱఎఱంఛబం)ని రోజూ తాగితే రక్తపోటు తగ్గే అవకాశం ఉంటుంది. కొన్ని పరిశోధనలు ముఖ్యంగా ప్రీ-హైపర్టెన్షన్ ఉన్నవారిలో ఇది సిస్టోలిక్ బ్లడ్ ప్రెజర్‌ను తగ్గించగలదని సూచిస్తున్నాయి. ఒత్తిడి నియంత్రణ మెరుగుపడుతుంది. చామంతి, లెమన్ బామ్ వంటి టీలు మానసిక ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. ఇవి మెదడులో ఉాదీూ, సెరొటోనిన్ వంటి న్యూరోట్రాన్స్‌మిటర్లపై ప్రభావం చూపి, మనసుకు ప్రశాంతతను అందిస్తాయి. డీహైడ్రేషన్ ఉండదు.. శరీరానికి తగినంత ద్రవాలు అందుతాయి. హెర్బల్ టీలు ఎక్కువగా కెఫీన్ లేకుండా ఉంటాయి. అందువల్ల ఇవి శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో సహాయపడతాయి. నీటిలాగానే శరీరానికి తేమను అందిస్తూ, నిద్రకు భంగం కలిగించవు. ఇక ఏ టీ ఎప్పుడు తాగాలో దాని ప్రభావంపై ఆధారపడి ఉంటుంది. చామంతి, లెమన్ బామ్ వంటి టీలు రాత్రి నిద్రకు ముందు తాగితే మంచిది. పుదీనా, అల్లం టీలు భోజనం తర్వాత తాగితే జీర్ణక్రియకు సహాయపడతాయి.హెర్బల్ టీతో తేలికపాటి ఆహారం తీసుకోవడం ఉత్తమం. ప్లెయిన్ బిస్కెట్లు, ఓట్స్ క్రాకర్స్, తాజా పండ్లు (యాపిల్, పెయిర్, బెర్రీస్), కొద్దిగా బాదం లేదా వాల్‌నట్స్, తేనె లేదా నట్స్ బట్టర్‌తో టోస్ట్.. ఇవన్నీ మంచి ఎంపికలు. భోజనం తర్వాత తాగితే తేలికపాటి శాండ్ విచ్ లేదా సలాడ్ కూడా తీసుకోవచ్చు.హెర్బల్ టీని సరైన విధంగా, సరైన సమయానికి తీసుకుంటే శరీరానికి మేలు చేస్తుంది.

# 307 ప్రభుత్వ భూమిపై కబ్జా

## "అందరిని మేనేజ్ చేశాం" అంటూ బహిరంగంగా ప్లాట్ల విక్రయం...మోసపోతున్న పేదలు.!

**కుత్బుల్లాపూర్ : ఏప్రిల్ 16 (పీపుల్స్ న్యూస్)** కుత్బుల్లాపూర్ రెవెన్యూ పరిధిలో గాజుల రామారం లో ప్రభుత్వ భూముల కబ్జాపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సర్వే నంబర్ 307కు చెందిన కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాన్ని ముగ్గురు కబ్జా రాయుళ్లు అక్రమంగా స్వాధీనం చేసుకుని, దానిని చిన్న చిన్న ప్లాట్లుగా విభజించి విక్రయిస్తున్నట్లు సమాచారం.స్థానికుల ప్రకారం, ఈ భూమిని 60 గజాల చొప్పున విభజించి ఒక్కో ప్లాట్‌ను సుమారు రూ.12 లక్షలకు అమ్ముతున్నారని తెలుస్తోంది. "అందరిని మేనేజ్ చేశాం... ఎలాంటి సమస్య ఉండదు" అంటూ కొనుగోలుదారులను నమ్మబలుకుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.ఇలా ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేసి విక్రయించడం వల్ల అమాయక పేదలు మోసపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణలో లోపం ఉందా? లేకపోతే ఈ వ్యవహారంలో మరెవరైనా ఉన్నారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ప్రభుత్వానికి చెందిన విలువైన భూములు ఇలాంటి కబ్జాల బారిన







పడుతుండగా, సంబంధిత రెవెన్యూ మరియు పోలీస్ శాఖలు ఎలాంటి చర్యలు తీసుకుంటాయన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, భూమి వివరాలు వెలికితీసి, కబ్జా దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**ప్రభుత్వ వ్యవస్థలు అంటే కబ్జారాళ్లకు భయం ఎక్కడ. ?**

గాజులరామారం పరిధిలోని 307 ప్రభుత్వ భూమి కబ్జా వివాదం రోజురోజుకూ మరింత తీవ్రరూపం దాలుస్తోంది. రెవెన్యూ శాఖ నుంచి పోలీస్ శాఖకు బదిలీ చేసిన ఈ భూమిని కూడా అధికారులు రక్షించలేకపోతున్నారన్న



ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వానికి కోట్ల రూపాయల విలువ చేసే ఈ స్థలం ప్రస్తుతం కబ్జాదారుల బారిన పడుతుండటంపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం, కబ్జారాయుళ్లు పోలీసులను సైతం లెక్కచేయకుండా రాత్రింబవళ్లు భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలుస్తోంది. ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, సంబంధిత శాఖలు---రెవెన్యూ, జిహెచ్ఎంసి, పోలీస్---ఏకీభవించి చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యాయని వారు విమర్శిస్తున్నారు. ప్రభుత్వ భూమి కాపాడాల్సిన బాధ్యత ఉన్న అధికారుల నిర్లక్ష్యం కారణంగా అక్రమ ఆక్రమణలు పెరుగుతున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. తక్షణమే కఠిన చర్యలు తీసుకొని భూమిని రక్షించాలని, కబ్జాదారులపై కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఇక ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించి, బాధ్యులపై చర్యలు తీసుకుంటారా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది.

## విజయ్ రోడ్‌షోకు పోటెత్తిన జనం



**చెన్నై:** అసెంబ్లీ ఎన్నికల్లో నగరంలో పోటీచేస్తున్న టీవీకే అభ్యర్థులకు మద్దతుగా ఆ పార్టీ అధ్య క్షుడు విజయ్ బుధవారం పాల్గొన్న రోడ్‌షోకు ప్రజలు పోటెత్తారు. ఈ నెల 23న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీచేసేందుకు నిర్ణయించిన విజయ్ 'విజిల్' గుర్తుపై పోటీచేయనున్న అభ్యర్థులకు మద్దతుగా ప్రచా రంలో పాల్గొంటున్నారు. ఇప్పటివరకు విజయ్ పలు జిల్లాల్లో రోడ్‌షో, సభల్లో పాల్గొని విజిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థి ంచారు.మంగళవారం తిరు ప్పూర్ జిల్లాలోని తిరుప్పూర్ నార్త్, తిరుప్పూర్ సౌత్, అవినాశి, పల్లడం, గాంగేయం, ధారా పురం, ఉడుమలై, మడత్తుకుళం నియోజకవ ర్గాల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగి ంచారు. బుధవారం గ్రేటర్ చెన్నైలోని టి.నగర్, ఎగ్మూర్, ట్రిప్లికేన్ నియోజకవర్గాల్లో రోడ్‌షోలో పాల్గొని ప్రజలకు అభివాదం చేస్తూ టీవీకే గుర్తు విజిల్‌ను చూపించి ఓటు వేయాలని సైగ చేశారు. సాయంత్రం 4 గంటలకు టి.నగర్‌లోని సీఐటీ నగర్ నుండి ప్రారంభమైన విజయ్ రోడ్‌షో టి.నగర్ బస్ స్టాండ్, సౌత్ ఉస్మాన్‌రోడ్డు, హబీబుల్లా రోడ్డు జంక్షన్ల మీదుగా నుంగంబాక్కంలోని వళ్లువర్‌కోట్టమ్‌కు చేరుకుంది.అక్కడ ప్రజలకు అభివాదం చేస్తూ విజయ్ చేట్‌పేట్ వంతెన మీదుగా పయనించి ఎగ్మూర్ నియోజకవర్గానికి చేరుకున్నారు. రోడ్‌షోలో పాల్గొన్న విజయ్‌ను నేరుగా చూసేం దుకు ఈలలు వేస్తూ, కేరింతలు కొడుతూ యువత ఉత్సాహంగా పరుగులు తీశారు. గతం లో విజయ్ పాల్గొన్న సభల్లో చోటుచేసుకున్న తొక్కిసలాట మళ్లీ పునరావృతం కాకుండా నగర పోలీసులు, ట్రాఫిక్ విభాగం పోలీసులు రోడ్‌షో సాగిన మార్గాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు.

## రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన బీజేపీ చీఫ్ నితిన్ నబీన్



**న్యూఢిల్లీ, ఏప్రిల్16:** రాజ్యసభ సభ్యుడిగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయ నతో రాజ్యసభ చైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి బీజేపీకి చెందిన పలువురు సీనియర్ నేతలు హాజరయ్యారు. అలాగే వేం నరేందర్ రెడ్డి, అభిషేక మను సింఘ్వీలు కూడా ఈ రోజే రాజ్యసభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వేం నరేంద్ర రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులతోపాటు పార్టీ ఎమ్మె ల్యేలు హాజరయ్యారు.బిహార్ నుంచి రాజ్యస భకు..బిహార్‌కు చెందిన నితిన్ నబీన్ ఇటీవల బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. దీంతో బిహార్‌లోని తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. బిహార్ నుంచి నితిన్ నబీన్, శివేష్ రామ్, నితీశ్ కుమార్‌తోపాటు పలువురిని రాజ్యసభ అభ్యర్థులుగా బీజేపీ ప్రకటించింది. రాజ్యసభకు వీరు ఎంపిక కావడంతో.. సభ్యుడిగా బీజేపీ చీఫ్ నితిన్ నబీన్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు.తెలంగాణ నుంచి రెండు.తెలంగాణ నుంచి రెండు రాజ్యసభ సీట్లు ఖాళీ అయ్యాయి. అవి అధికార కాంగ్రెస్ పార్టీ ఖాతాలో పడ్డాయి. పార్టీ సీనియర్ నేత, ప్రముఖ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీని వరుసగా రెండోసారి కాంగ్రెస్ పార్టీ రాజ్యసభకు పంపింది. సీఎం రేవంత్ రెడ్డికి సన్నిహితుడిగా ముద్రపడిన వేం నరేందర్ రెడ్డిని రాజ్యసభకు ఎంపిక చేశారు. దీంతో వీరిద్దరి రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఈ రోజు వారి ప్రమాణ స్వీకారం జరిగింది. తెలంగాణలో ఈ రెండు రాజ్యసభ స్థానాల్లో తీవ్ర పోటీ నెలకొంది. పలువురు సీనియర్లు సైతం తమకు రాజ్యసభ ఎంపీగా అవకాశం కల్పించాలంటూ పార్టీ అధిష్ఠానానికి వరుస బెట్టి లేఖలు రాశారు. చివరకు ఆ ఎంపీ పదవి కాస్తా వేం నరేందర్ రెడ్డిని వరించింది.

## మహిళా సాధికారతకు చరిత్రాత్మక అడుగు వేసేందుకు సిద్ధం

**న్యూ ఢిల్లీ :** మహిళా సాధికారత దిశగా దేశం కీలక ము ందడుగు వేయబోతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. తల్లులు, సోదరీ మణులకు ఇచ్చే గౌరవమే దేశానికి మనం ఇచ్చే గౌరవమని అన్నారు. మూడు రోజుల పాటు పార్లమెంట్‌లో జరగనున్న ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టనున్న సందర్భంగా ప్రధాని మోదీ ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.'ఈరోజు నుంచి పార్లమెంటులో ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయి. ఈ ప్రత్యేక సమావేశాల్లో దేశం మహిళా సాధికా రతకు చారిత్రాత్మక అడుగు వేయబోతోంది. తల్లులు, సోదరీమణుల గౌరవమే దేశ గౌరవం. అదే భావంతో ప్రభుత్వం ముందుకు సాగు తోంది' అని ప్రధాని మోదీ పోస్ట్?లో రాసు కొచ్చారు.డీలిమిటేషన్‌పై అపోహలు వద్దు : కిరణ్ రిజిజుమరోవైపు ప్రతిపాదిత డీలిమిటేషన్ బిల్లుపై విపక్షాలు అపోహలు, తప్పుడు ప్రచారం చేయవద్దని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. మహిళా



రిజర్వేషన్ అమలు లక్ష్యంగా ప్రభుత్వం తీసుకొస్తున్న చట్టాన్ని తప్పుగా అర్థం చేసుకోవద్దని ఆయన విపక్షాలకు సూచించారు. బుధవారం మీడియాతో మాట్లాడిన రిజిజు, డీలిమిటేషన్ పేరుతో మహిళా రిజర్వేషన్‌కు అడ్డంకులు సృష్టించడం సరైంది కాదని అన్నారు. దక్షిణ భారత రాష్ట్రాల ప్రజలను తప్పుదారి పట్టించవద్దని ఆయన వ్యాఖ్యానించా రు.సీట్ల పెంపు ప్రతిపాదన2023లో ఆమోదం పొందిన 'నారీ శక్తి వందన్ అధినియం' అమలుకు సంబంధించి ప్రభుత్వం కీలక సవరణలు తీసుకువస్తోంది. ఇందులో భాగంగా లోక్‌సభ స్థానాలను ప్రస్తుత 543 నుంచి గరిష్ఠంగా 850 వరకు పెంచే ప్రతిపాదన ఉంది. ఈ మార్పుల ద్వారా 2029 లోక్‌సభ ఎన్నికల నాటికి మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. జనాభా లెక్కల ఆధారంగా డిలిమిటేషన్ నిర్వహించి మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల అసెంబ్లీల్లో కూడా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు సీట్ల సంఖ్యను పెంచే ప్రతిపాదన ఉంది. రొటేషన్ పద్ధతిలో నియోజకవర్గాలను మహిళలకు కేటాయించను న్నట్లు బిల్లులో పేర్కొన్నారు.దీని ద్వారా మహిళల రాజకీయ ప్రాతినిధ్యం గణనీయంగా పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. మహిళా రిజర్వేషన్ తక్షణ అమలు, నియోజక వర్గాల పునర్విభజన, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో అసెంబ్లీ సీట్ల పెంపు ఈ మూడు బిల్లులను కేంద్రం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టను ంది. పార్లమెంట్ ఉభయ సభలు మూడు రోజుల్లో మూడు బిల్లులపై చర్చించి ఆమోదిం చనున్నాయి. వీటి ఆమోదం కోసం కేంద్రం బడ్జెట్ సమావేశాలను పొడిగించింది. బిల్లులోని ప్రతిపాదన ప్రకారం లోక్‌సభలో 1/3 వంతు సీట్లు అంటే మొత్తం 816 లోక్‌సభ స్థానాల్లో మహిళలకు దాదాపు 273 సీట్లను కేటాయిం చేలా చట్టంలో సవరణలు చేయనున్నారు. డీలిమిటేషన్‌పై విపక్షాల తీవ్ర అభ్యంతరంప్రతి పక్షాలు ఈ ప్రతిపాదనలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, మహిళా రిజర్వేషన్‌కు మద్దతు ఉన్నప్పటికీ, ప్రస్తుత విధానం వెనుక వేరే ఉద్దేశాలు ఉన్నాయని ఆరోపించారు. ఇది మహిళా రిజర్వేషన్ కాదని, డీలిమిటేషన్ పేరుతో అధికార కేంద్రీకరణకు ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ఓబీసీ, దళిత, ఆదివాసీ వర్గాల హక్కులను దెబ్బతీసే ప్రయత్నమని వ్యాఖ్యనించారు. తాజా జనగణన ఆధారంగా కాకుండా పాత 2011 డేటాను ఉపయోగించడం ద్వారా చిన్న రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని ఆయన విమర్శించారు.

## మా అభిప్రాయాన్ని ముందే చెప్పాం.. రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులపై సోనియా గాంధీ



**న్యూ ఢిల్లీ :**మహిళల రిజర్వేషన్ల అమలు, నియోజకవర్గ పునర్విభజన బిల్లులపై కాంగ్రెస్ నేత సోనియా గాంధీ తాజాగా స్పందించారు. మీడియా ప్రతి నిధుల ప్రశ్నలకు స్పందిస్తూ తమ పార్టీ వైఖరిని ముందే తెలియజేశామని అన్నారు. ఈ విషయ ంలో అదనంగా తాను చెప్పాల్సిందేమీ లేదని పేర్కొన్నారు.ఇందుకు సంబంధించిన బిల్లులను నేడు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్ వాల్, హోం మంత్రి అమిత్‌షా లోక్‌సభ ముం దుకు తీసుకొచ్చారు. 131వ రాజ్యాంగసవరణ బిల్లు, డీలిమిటేషన్ బిల్లులను మంత్రి మేఘ్‌వా ల్ ప్రవేశపెట్టగా, కేంద్రపాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాలకు సంబంధించిన బిల్లును అమిత్ షా సభ ముందు పెట్టారు. బిల్లులను అనుమతించాలా? వద్దా? అన్న అంశంపై ఓటింగ్ జరగ్గా మెజారిటీ సభ్యులు అనుకూలం గా ఓటు వ్వశారు. ఈ బిల్లులపై 12 గంటల పాటు చర్చ జరగనుంది. అవసరమైతే సమయా న్ని స్పీకర్ పొడిగిస్తారని కేంద్రం పేర్కొంది.

## టెహ్రాన్‌లో అసిమ్ మునీర్.. అణ్వాస్త్ర అంశాలపై ఇంకా ప్రతిష్టంభన



**వాషింగ్టన్:** పాకిస్థాన్ ఆర్మీ చీఫ్, ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్ ప్రస్తుతం ఇరాన్()లో పర్యటిస్తున్నారు. టెహ్రాన్‌లో ఆయన ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరగాచితో భేటీ అయ్యారు. అయితే అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తలను తగ్గించే నేపథ్యంలో అసిమ్ మునీర్ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే యుద్ధం విషయంలో ఇరాన్, అమెరికా మధ్య కొన్ని అంశాల్లో అగ్రిమెంట్ కుదిరింది. రెండు వారాల సీజ్‌ఫైర్ నేపథ్యంలో ఇంకా కొన్ని తేలని అంశాలు ఉన్నాయి. ఇరాన్ చేపట్టే అణ్వాస్త్ర కార్యక్రమాల గురించి రెండు దేశాల మధ్య ఒడంబడిక కుదరలేదని ఓ సీనియర్ ఇరానీ అధికారి తెలిపారు. అసిమ్ మునీర్ రాక వల్ల అమెరికా, ఇరాన్ మధ్య నెలకొన్న ప్రతిష్టంభన కొంత తగ్గినట్లు ఓ అధికారి చెప్పారు.

## 40ఏళ్లుగా ఇజ్రాయెల్ యుద్ధం కోసం ప్రయత్నిస్తోంది

**ఇరాన్ :**పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలపై ఇరాన్ సుప్రీం లీడర్ భారత ప్రతినిధి డా. అబ్దుల్ మజీద్ హకీమ్ ఇలాహీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత పరిస్థితిని వ్యక్తిగత యుద్ధంగా అభివర్ణిస్తూ, ఇజ్రాయెల్ నాయకత్వం చాలా కాలంగా ఇరాన్‌పై సైనిక చర్యలకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బుధవారం జైపూర్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ దశాబ్దాలుగా ఇరాన్‌పై యుద్ధాన్ని ప్రారంభి ంచాలని కోరుకున్నారని తెలిపారు.వ్యక్తిగత యుద్ధంగా భావిస్తున్నాం!'





ఇజ్రాయెల్ ప్రధాని గత 40 ఏళ్లుగా ఇరాన్‌పై యుద్ధాన్ని ప్రారం భించాలనే ఆలోచనతో ఉన్నారు. అయితే గతంలో అమెరికా అధ్యక్షులను ఒప్పించలే కపోయారు. ఈసారి మాత్రం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఒప్పించగలిగారు. అందుకే ఈ యుద్ధాన్ని వ్యక్తిగత యుద్ధంగా మేము భావిస్తున్నాం' అని ఇలాహీ వ్యాఖ్యా నించారు.40 రోజుల్లో వారు ఏ లక్ష్యాన్నీ సాధిం చలేకపోయారు!ప్రస్తుత ఘర్షణలో వ్యవహారశైలిపై కూడా ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రారంభం నుంచే చర్చలపై వారు నిజాయితీగా లేరని ఇరాన్ భావించిందని చెప్పారు. "వారు చర్చలకు సీరియస్‌గా లేరని మేము మొదటి నుంచే చెప్పాము. మా దేశంపై దాడులు చేశారు. పౌరులను చంపారు. ఇళ్లు, ఆస్పత్రులు, విశ్వవిద్యాలయాలు వంటి ప్రజా వనరులను ధ్వంసం చేశారు. కానీ 40 రోజుల్లో వారు ఏ లక్ష్యాన్నీ సాధించలేకపోయారు" అని అన్నారు.యుద్ధం ద్వారా సాధించలేని లక్ష్యాలను చర్చల ద్వారా సాధించాలనే ప్రయత్నం జరుగుతోందని కూడా ఇలాహీ పేర్కొన్నారు. 'యుద్ధంతో సాధించలేనిదాన్ని చర్చల ద్వారా సాధించాలని వారు ప్రయత్నించారు. కానీ అది కూడా సాధ్యం కాదని వారికి అర్థమైంది. వారు ప్రతి విషయాన్ని వ్యాపారంలా చూస్తున్నారు' అని విమర్శించారు.

# చట్టసభలు ఉన్నది కొందరి కోసమేనా ?



అంబేద్కర్ మహాశయుడి జయంతి జరుపుకున్న మరుసటి రోజే..పార్లమెంటులో మహిళా బిల్లు, డీలిడిటేషన్ బిల్లులు చర్చకు వచ్చాయి. నిజానికి ఈ విషయంలో పాపం అంబేద్కర్ గారు దూరదృష్టితో ఆలోచించి ఉంటే ఆనాడే ఈ అంశాలు రాజ్యాంగంలో ప్రస్తావనకు వచ్చేవి. కానీ ఆయన అందరినీ నమ్మి ఉంటారు. లేదా ఆయన ఆలోచనలను తొక్కిపెట్టి ఉంటారు. మహిళలకు ఆనాడే రిజర్వేషన్లు ప్రకటించి ఉంటే ఇవాళ ఇంతగా రాద్ధాంతం జరిగేది కాదు. ఇకపోతే బిల్లు ప్రవేశ పెట్టిన సందర్భంలో లోక్‌సభలో కేవలం 333 మంది మాత్రమే హాజరయ్యారు. మిగతా 210 మంది ఏమయ్యారన్నదే ప్రశ్న. చాలా ముఖ్యమైన బిల్లులు ప్రవేశ పెడతారని తెలిసీ ఈ 210 మంది లోక్‌సభకు రాకపోవడం తీవ్ర నేరంగా పరిగణించాలి. డివిజన్ జరిగితే కేవలం 333 మండి మాద్రమే లోక్‌సభలో ఉన్నట్లు లెకక తేలింది. ఇదొక అంశమమైతే.. కొన్ని విషయాలు విన్నప్పుడు తీవ్ర అభ్యంతరం కూడా వ్యక్తం అవుతోంది. ముస్లిం మహిళలకు ప్రత్యేక కోటా ఉండాలని సమాజ్‌వాది పార్టీ డిమాండ్ చేసింది. అంతేగాకుండా ఈ మహిళా బిల్లుకు తొందరెందుకని నిలదీసారు. బిల్లును గతంలోనే ప్రవేశ పెట్టారని, ఇప్పుడు మళ్లీ ప్రవేశ పెట్టడం ఎందుకని కాంగ్రెస్ ఎంపి కెసి వేణుగోపాల్ ప్రశ్నించారు. ఇవన్నీ చూస్తుంటే..అసలు మహిళా బిల్లు పట్ల ఎవరి ఆక్రోశం వారిదే అన్నట్లుగా సభలో వ్యవహారం కనిపించింది. ఇకపోతే పార్లమెంట్ తీరును చూస్తే ఈ బిల్లులపై చర్చ కన్నా, అసలు సభ్యుల ఎంపికపై చర్చ జరగాల్సి ఉంది. కొన్ని పార్టీలు మాఫియాలా తయరయ్యాయా అన్న అనుమానం కలుగుతోంది. పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీలు వారి గుప్పిట్లోనే ఉంటున్నాయి. కొందరే నిరంతరం ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా ఎన్నికవుతున్నారు. ఇక కుటుంబాలకైతే వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇలా కొందరి గుప్పిట్లో చట్టసభలు ఉండడం వల్ల చట్టసభల్లో అసవరమైన చర్చలు జరగడం లేదు. ప్రజా సమస్యలు ప్రస్తావనకు రావడం లేదు. లక్షల్లో జీతాలు,విలాసవంతమైన భవనాలు, సెక్యూరిటీ వంటి అదనపు అట్టహాసాలతో వీరే చట్టసభల్లో జీవితాంతం ఊరేగుతున్నారు. కాంగ్రెస్‌లో వారి పరివారమంతా చట్టసభల్లో ఉంది. సోనియా, రాహుల్, ప్రియాంక వంటి వారు ఒకే కుటుంబం నుంచి ఉన్నారు. ఎంఐఎంలో ఓవైసీ నిరంతరాయంగా ఎన్నికవుతున్నారు. అఖిలేశ్ యాదవ్ కటుంబం అటు యూపి అసెంబ్లీ, ఇటు పార్లమెంటులో తిష్ట వేసింది. మోడీ, అమిత్‌షాలు మూడు పర్యాయాలు ఇక్కడే ఉంటున్నారు. రాజ్‌నాథ్ సింగ్, గడ్కరీ ఇలా చెప్పకుంటూ పోతే అన్ని పార్టీలది ఒక్కటే లక్ష్యం. నిరంతరాయంగా చట్టసభల్లో తిష్టవేయడం. ఇలాంటి వారున్నంత కాలం చట్టసభల్లో ప్రజానుకూల చట్టాలు ఎలా వస్తాయి. మహిళల బిల్లు ఎందుకు పాస్ అవుతుంది. మహిళల పట్ల వీరికి ఎందుకు అనుకూలత ఉంటుంది. ఎందుకంటే తమ సీట్లకు ఎసరు వస్తుందేమో అన్న భావనలో అన్ని పార్టీల నేతలు ఉన్నారు. చట్టసభల్లో కొందరే గబ్బిలాల్లా పట్టుకుని వేలాడే పద్దతి పోవాలి. ఒకరికి రెండు పర్యాయాలు మాత్రమే చట్టసభలో ఉండే అవకాశం ఉండాలి. 140 కోట్ల జనాభా ఉన్న ఈ దేశంలో కొందరే చట్టసభల్లో నిరంతరంగా ఉండిపోయే కాలం పోవాలి. దీనిపై రాజ్యాంగ సవరణ జరగాలి. మోడీకి చిత్తశుద్ద ఉంటే ఈ రకమైన చట్టసవరణకు పూనుకోవాలి. దీంతో చట్టసభలు ప్రక్షాళన జరుగుతాయి. కొత్తతరం చట్టసభల్లోకి వస్తుంది. మహిళా రిజర్వేషన్లను ముందుకు తీసుకువెళ్లే ముఖ్యమైన బిల్లుపై చర్చించి ఆమోదించేందుకే పార్లమెంటు ప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తున్నారు. పనిలోపనిగా డీలిమిటేషన్ పక్రియను ముందస్తుగా అమలు పరచడం అంటే..2029 ఎన్నికల్లో అమలు చేయడం లక్ష్యంగా బిల్లు ప్రవేశ పెట్టారు. డీలిమిటేషన్‌తో దేశవ్యాప్తంగా నియోజకవర్గాల సరిహద్దుల మార్పు జరుగనుంది. సీట్ల సంఖ్య పెరగునంది. 2029 లోక్‌సభ ఎన్నికలలో ఈ పునర్విభజన జరిగేలా చట్టం తీసుకుని వచ్చేందుకు కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం నిర్ణయించింది. రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి 'నారీ శక్తి వందన్ అధినియమ్' అమలును వేగవంతం చేసేందుకు ఉద్దేశించిన ఒక ముఖ్యమైన రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదించే లక్ష్యంతో మూడు రోజుల పాటు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ప్రారంభం అయ్యాయి. నిజానికి యూపిఎ పదేళ్ల కాలంలో మహిళా బిల్లును అటకెక్కించారు. కానీ వారు ఇప్పుడు మోడీ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. గతంలోనే ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నిస్తున్నారు. నిజంగానే గత ఎన్నికల్లోనే ఈ చట్టం అమలు చేసి ఉంటే పేచీ వచ్చేది కాదు. కానీ మోడీ ప్రభుత్వం తన రాజకీయాలను తాను ప్రదర్శిస్తోంది. నియోజకవర్గాల పునర్విభజనను 2029 సార్వత్రిక ఎన్నికలలోగానే పూర్తి చేసేందుకే చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంపుదలకు మోదీ ప్రభుత్వం పూనుకున్నది.

2011 జనాభా గణన ఆధారంగా డీలిమిటేషన్ అమలును ఈ మహిళా రిజర్వేషన్‌తో ముడిపెట్టారు. లోక్‌సభ సభ్యుల సంఖ్యను 543 నుంచి 816కు పెంచడం ద్వారా ప్రస్తుతం పురుషులు కలిగివున్న మొత్తం సీట్ల సంఖ్యను తగ్గించకుండానే 33 శాతం, అంటే ఇంచుమించు 273 సీట్లను మహిళలకు రిజర్వ్ చేసేందుకు నియోజకవర్గాల పునర్విభజన తప్పనిసరి చేసేలా చట్టసవరణకు పూనుకున్నారు. అంటే మోడీ కూడా రాజకీయ ఎత్తుగడలతోనే ఉన్నారు. ఇలా చేయడం వల్ల పాతవారే ఎన్నికవుతారు. అలాగే కొందరి నియోజకవర్గాలు గల్లంతవుతాయి. అయితే మహిళలకు ఎప్పుడో చట్టసభల్లో ప్రాతినిధ్యం దక్కాల్సి ఉంది. మహిళలు అభివృద్ధి సాధించినప్పుడే సమాజం పురోగమిస్తుందనే మన చిరకాల నాగరికతా స్ఫూర్తికి ఇది నిదర్శనంగా నిలుస్తుంది. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ఈ సందర్భం మన రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమైనది. చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలన్న అంశంలో మాత్రం అందరికీ ఏకాభిప్రాయం ఉన్నా, డీ లిమిటేషన్‌తో ముడిపెట్టడాన్ని సభలో సభ్యులు వ్యతిరేకిస్తున్నారు. అయితే అలా చేయకుంటే ఇప్పుడున్న సీట్లతోనే మహిళలకు సీట్లు సర్దుబాటు చేయడానికి ఏ రాజకీయ పార్టీ సిద్ధంగా లేదు. ఇదంతా ఒక ఎత్తయితే చట్టసభలో సభ్యుల పదవీకాలాన్ని నిర్దేశించాలి. ఎన్ని పర్యాయాలు ఎంపిలుగా ఉండాలో, ఎమ్మెల్యేలుగా ఉండాలో నిర్ణయించాలి. కొందరే నిరంతరాయంగా చట్టసభలకు పరిమితం అయ్యే విధానం పోవాలి. ఇది జరిగితే తప్ప భారతప్రజాస్వామ్యానికి అర్థం లేదు.

---


## దేశాన్ని నిర్మించే దిశగా 'శక్తి' స్ఫూర్తితో సాగాలి



### మహిళా బిల్లు నేపథ్యంలో పవన్ కళ్యాణ్ పోస్ట్

**అమరావతి,ఏప్రిల్16:** భారతదేశం ఈరోజు నారీ శక్తిని గౌరవిస్తూ దేశంలోని మహిళలు వివిధ రంగాల్లో సాధిస్తున్న అసాధారణ విజయాలను వేడుక చేసుకుంటోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పార్లమెంట్‌లో మహిళా బిల్లును కేంద్రం ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో పవన్ ఎక్స్ వేదికగా స్పందించారు. చెస్ బోర్డు నుంచి ఒలింపిక్ పోడియం వరకు భారతీయ మహిళలు దేశానికి స్ఫూర్తిని అందిస్తున్నారని తెలిపారు. ఇటీవల సైప్రస్‌లో జరిగిన మహిళల క్యాండిడేట్స్ టోర్నమెంట్‌లో ఆర్.వైశాలి చరిత్ర సృష్టించారని అన్నారు. ఈ టోర్నమెంట్ గెలుచుకుని, మహిళల ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌లో పోటీపడే అర్హత సాధించిన తొలి భారతీయ మహిళగా నిలిచారన్నారు. ఈ విజయం భారత మహిళల ప్రపంచ స్థాయి ప్రతిభను మరోసారి నిరూపించిందన్నారు. గౌరవనీయ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీ బలోపేతం చేసిన పరిపాలన, ప్రజా సేవ నుంచి నారీ శక్తి ప్రయాణం.. భారత అంతరిక్ష యాత్రల్లో రితు కరిధాల్ ప్రదర్శించిన శాస్త్రీయ నైపుణ్యం వరకు విస్తరించిందన్నారు. అలాగే ప్రపంచ బాక్సింగ్ వేదికపై ఆధిపత్యం చెలాయించి దేశ గౌరవాన్ని నిలబెట్టిన నిఖత్ జరీన్ క్రీడా నైపుణ్యం కూడా.. ఈ సాధికారత ప్రయాణం భారతదేశ రాజ్యాంగ పునాదులలో లోతుగా పాతుకు పోయిందని చెప్పారు. దాక్షాయణి వేలాయుధన్, హంసా మెహతా, దుర్గాబాయి దేశ్‌ముఖ్, విజయలక్ష్మి పండిట్, రాజకుమారి అమృత్ కౌర్ వంటి రాజ్యాంగ వ్యవస్థాపక మాతృమూర్తులు ఈ పునాదులను తీర్చిదిద్దారన్నారు. వారి కృషి తరతరాల భారతీయ మహిళలకు న్యాయం, సమానత్వాన్ని అందించిందని పవన్ పేర్కొన్నారు. ప్రతిభకు అవకాశం లభిస్తే మహిళలు నాయకత్వం వహిస్తారని, రాణిస్తారని, దేశాలకు స్ఫూర్తినిస్తారని చరిత్ర చెబుతోందని డిప్యూటీ సీఎం అన్నారు. ఈ స్ఫూర్తితోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో 'నారీ శక్తి వందన అధినియమ్' సవరణ బిల్లు 2026ను ప్రవేశపెట్టారని తెలిపారు. శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా పరిపాలనలో వారికి న్యాయమైన స్థానం కల్పించే దిశగా ఇది చరిత్రాత్మక అడుగుగా నిలుస్తుందన్నారు. జనసేన పార్టీ మహిళా సాధికారత కోసం కేవలం మాటలతో కాకుండా చేతలతో ఎప్పుడూ దృఢంగా నిలబడిందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. 2019 ఎన్నికల్లో చేసిన వాగ్దానం మేరకు మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలనే నిబద్ధత, సమాన అవకాశాలు, న్యాయమైన ప్రాతినిధ్యం పట్ల జనసేనకు ఉన్న నమ్మకాన్ని ఇది ప్రతిబింబిస్తుందని తెలిపారు. మహిళలే సమాజానికి పునాది అని... కుటుంబాలను పోషించడం నుంచి దేశాన్ని తీర్చిదిద్దడం వరకు వారి పాత్రకు ప్రత్యామ్నాయం లేదని అన్నారు. ఒక మహిళ ఉన్నత స్థాయికి ఎదిగితే దేశం కూడా ఉన్నత స్థాయికి ఎదుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇది కొత్త హక్కులు ప్రసాదించడం కాదని.. మహిళలకు న్యాయబద్ధంగా చెందాల్సిన వాటిని పునరుద్ధరించడమే అని స్పష్టం చేశారు. బలమైన మహిళలు బలమైన కుటుంబాలను, బలమైన కుటుంబాలు బలమైన దేశాన్ని నిర్మిస్తాయన్నారు. ఇకపై 'నారీ శక్తి' కేవలం నినాదంగా మిగిలి పోదని.. అది మన నాగరికతకు బలమైన శక్తిగా నిలుస్తుం దన్నారు. న్యాయబద్ధమైన, సమానమైన, సాధికారత కలిగిన భారతదేశాన్ని నిర్మించే దిశగా 'శక్తి' స్ఫూర్తితో ముందుకు సాగాలి అంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.


## నిప్పుల కొలిమిలా తెలుగు రాష్ట్రాలు




**రోజురోజుకూ పెరుగుతున్న ఎండల తీవ్రత**

**భానుడి భగభగలతోఇంటికే పరిమితం అయిన జనం**

**పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ**



**హైదరాబాద్,ఏప్రిల్16:** ఎండల తీవ్రతతో తెలుగు రాష్ట్రాలు నిప్పుల కొలిమిగా మారాయి. గత నెల రోజులుగా ఆయా ప్రాంతాల్లో విభిన్న వాతావరణం చోటు చేసుకుంది. కొన్నిచోట్ల అకాల వర్షాలు, పలుచోట్ల వడగళ్ల వర్షం, చూసాం. ఇప్పుడు ఉన్నట్టుండి వడగాడ్పులు చప్పుడు వింటున్నాం. భానుడి భగభగలతో జనం మిట్ట మధ్యాహ్నం బయటకు వెళ్ళ లేక ఉన్న చోటనే ఇంట్లోనో, కార్యాలయంలోనో ఉండిపోతున్నారు. తెలంగాణలో అన్ని జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. తెలంగాణ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. పలు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఈ నేపథ్యంలోఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్‌తో పాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. రానున్న మూడు రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమేపి ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. మూడు రోజులు పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసిన జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం అవకాశం ఉందని పేర్కొంది. కొన్ని ప్రాంతాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. ఎండ వేడిమి నుండి తట్టుకోలేని పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఇప్పటికే రోడ్లు నిర్మానుష్యంగా ఉన్నాయి. ఏప్రిల్ 19 నుంచి మే 31 వరకు ప్రత్యేక వాతావరణం చూస్తామని ఈ కారణంగా కొన్ని కఠినమైన పరిస్థితులు ఎదురవుతా యని వాతావరణ శాఖ అలర్ట్ చేసింది. వడగాలులు సాధారణ రోజుల కన్నా ఎక్కువ ప్రభావం చూపుతాయి. ఆంధ్రప్రదేశ్‌లోని తీర ప్రాంతమైన కోస్తా జిల్లాల్లో వడగాలు పలు ప్రభావం నుంచి బయటపడే ఆలోచన చేయాల్సి ఉంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో కనీసం ఐదుగురు వడగాల్పులకు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఉష్ణోగ్రత 45 డిగ్రీల నుండి 55 డిగ్రీల వరకు అత్యధిక వేడిమి ఉంటుందనే హెచ్చరికల నేపథ్యంలో డాక్టర్లు, శాస్త్రజ్ఞులు సైతం మానవ సహిత జీవజాలాన్ని, జంతు జాలాన్ని వేడివాతావరణంలో ఎలా రక్షించుకోవాలో, సూచిస్తున్నారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలకు ఎవరూ బయటకు వెళ్లకూడదని వాతావరణశాఖ హెచ్చరించింది. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉక్కపోత అధికం గా ఉంటుందని, గాలిలో తేమ శాతం తగ్గిపోవడం వల్ల వడ దెబ్బ తగిలే అవకాశం ఉంది. వేసవి ఉష్ణోగ్రతలు 35డిగ్రీల నుంచి 40 డిగ్రీల వరకు ఉన్నప్పుడు బయట ఎక్కువసేపు తిరిగే వారిలో డీహైడ్రేషన్, తలనొప్పి, తల తిరగడంవంటి సమస్యలు తలెత్తే అవకాశాలు ఉంటాయి. ఎండల ధాటి 40-45 డిగ్రీలకు చేరుకుంటే, ప్రమాద స్థాయి మరింతగా పెరుగుతుంది. గడచిన పదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లో సగటు గరిష్టఉష్ణోగ్రతలు 40 డిగ్రీల కంటే ఎక్కువగానే నమోదవుతున్నాయి.విజయవాడ, కర్నూలు, రామగుండం, భద్రాచలం వంటి కొన్ని ప్రాంతాల్లో వేసవి సగటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు 45-47డిగ్రీల వరకు కూడా నమోదవుతున్నాయి. అందువల్ల గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను తాకినప్పటి నుంచి తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించడం మంచిది. ఎల్నినో కాస్త ముందే పలుకరించినా భూమధ్య రేఖ వెంబడి పసిఫిక్ మహా సముద్రం వేడెక్కుతుంది. చివరిసరిగా ఎల్నినో పరిస్థితులు 2023లో ఏర్పడ్డాయి. ఈ ఏడాదిరుతుపవనాల సమయంలో అత్యల్ప వర్షపాతం నమోదవుతుందని వాతావరణశాఖ చెబుతోంది. ఎల్నినో ప్రభావంతో దేశంలో నీటి వనరులకు కొరత ఏర్పడుతుంది.

శుక్రవారం, ఏప్రిల్ 17, 2026

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# కాంట్రాక్టర్ నిర్లక్ష్యం ఓ వ్యక్తి మృతి

- మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలి
- పరిగి మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు రసూల్



**పరిగి ఏప్రిల్ 17 :** కాంట్రాక్టర్ నిర్లక్ష్యం రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా పరిగి మండలం రాపోల్, గ్రామానికి చెందిన మొల్ల చాంద్ పాషా, బుధవారం రాత్రి తన ద్విచక్ర వాహనంపై రాపోల్, గ్రామానికి వెళ్తున్న సమయంలో షాద్ నగర్, పరిగి రహదారిపై వంతెన కోసం తవ్వి నిర్మాణం చేపట్టకుండా వదిలేయడంతో అదు పుతప్పి గుంతలో పడ్డ చాంద్ పాషా, అక్కడి కక్కడ మృతి చెందడం జరిగింది. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగింది. కాబట్టి మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని పరిగి మండల మైనార్టీసెల అధ్యక్షులు రసూల్, డిమాండ్ చేశారు. మృతుడిపై ఆధారపడి కుటుంబం జీవిస్తుంది కాబట్టి రోడ్డు కాంట్రాక్టర్ వెంటనే స్పందించి మృతుడి కుటుంబానికి 10 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని ఆయన కోరారు. రోడ్డు నిర్మాణం దిశలో ఉన్నప్పుడు ప్రమాద సూచిక బోర్డులో ఏర్పాటు చేయాలి కానీ కాంట్రాక్టర్ ఎక్కడో ఓ చోట పెడుతున్నాడు తప్ప అన్ని చోట్ల పెట్టడం లేదు అందుకే రోడ్డు ప్రమాదాలతో అమాయక ప్రజల ప్రాణాలు బలవుతున్నారని రసూల్ తెలిపారు. ప్రమాదకరంగా ఉన్నటువంటి చోట సూచిక బోర్డులు, ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

# వైభవంగా హనుమాన్, బొడ్రాయి వార్షికోత్సవ వేడుకలు



**దోమ ఏప్రిల్ 17 :** భక్తిశ్రద్ధలతో వైభవంగా హనుమాన్ బొడ్రాయి వార్షికోత్సవ వేడుకలు, వికారాబాద్ జిల్లాదోమ మండలం బొంపల్లి గ్రామంలో హనుమాన్, బొడ్రాయి వార్షికోత్సవ వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు మనివర్ధన్, అనంతకృష్ణమూర్తి, లక్ష్మీనర్సింహా, శ్రీకాంత్ ఆధ్వర్యంలో నాల్గొవ వార్షికోత్సవం సందర్భంగా హనుమంతుడికి చందనం, అభిషేకం, నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నైవేద్యాలను సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యం ఓ వ్యక్తి మృతి

- హెచ్చరిక బూతులు లేకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు



**పరిగి ఏప్రిల్ 17 :** కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోతున్న వాహనాదారులు, రోడ్డు తవ్వి సూచిక బోర్డులు పెట్టకపోవడంతో తరచూ రోడ్డు ప్రమాదాలు, బుధవారం రాత్రి వికారాబాద్ జిల్లా పరిగి మండలం రాపోల్ గేటు సమీపంలో రోడ్డు నిర్మాణం కోసం తొవ్విన గుంతలో పడి ఓ వ్యక్తి మృతి చెందడం జరిగింది. గ్రామస్తులు, తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వికారాబాద్ పరిగి మండలం రాపోలు గ్రామానికి చెందిన మొల్ల చాంద్ పాషా.. రాత్రి వేళ తన గ్రామానికి బైక్ పై బయలుదేరారు. పరిగి-షాద్‌నగర్ రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా కల్వర్టు కోసం కాంట్రాక్టర్ మధ్యలో భారీ గొయ్యి తీసి ఎలాంటి సూచికలు, హెచ్చరిక బోర్డులు, ఏర్పాటు చేయలేదు. చీకటిలో ఆ భారీ గుంత కనిపించక పోవడంతో చాంద్ పాషా తన బైక్ తో సహా నేరుగా గుంతలో పడిపోయారు. తీవ్ర గాయాలవడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. కాంట్రాక్టర్ బాధ్యతారాహిత్యం వల్లే ఈ ఘోరం జరిగిందని రాపోలు గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# వేగంగా తినే అలవాటు బరువు పెరగడానికి కారణమవుతుందా



ప్రస్తుత వేగవంతమైన జీవన శైలిలో చాలా మంది భోజనం కూడా తొందరగా ముగిం చేస్తున్నారు. పని ఒత్తిడి, సమయం కొరత కారణంగా తినే విధానం మారిపోయింది. కానీ ఇలా వేగంగా తినడం ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.వేగంగా తింటే ఏమవుతుంది?మీరు వేగంగా తిన్నప్పుడు, కడుపు నిండిందనే సంకేతం మెదడుకు చేరడానికి సమయం పడుతుంది. దీంతో అవసరానికి మించి ఆహారం తీసుకునే అవకాశం ఉంటుంది. ఇది క్రమంగా బరువు పెరగడానికి, ఊబకాయానికి దారితీస్తుంది. అదేవిధంగా, ఆహారాన్ని సరిగా నమలకపోవడం వల్ల జీర్ణక్రియ మందగిస్తుంది. దీని వల్ల అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి.

ఇతర ఆరోగ్య సమస్యలు:వేగంగా తినే అలవాటు వల్ల ఎక్కువ కేలరీలు తీసుకునే అవకాశం ఉంటుంది. గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతుంది. ఇన్సులిన్ అసమతుల్యత వల్ల టైప్-2 మధుమేహం వచ్చే అవకాశం ఉంటుంది. హార్మోన్ అసమతుల్యత, అలసట పెరుగుతాయి. ఈ అలవాటు ఎక్కువకాలం కొనసాగితే శరీరంలో కొవ్వు పేరుకుపోయి మెటబాలిజం కూడా మందగిస్తుంది.దీన్ని ఎలా నివారించాలి?నెమ్మదిగా, శ్రద్ధగా భోజనం చేయాలి.ఆహారాన్ని బాగా నమలాలి.టీవీ, మొబైల్ చూస్తూ తినడం మానుకోవాలి.క్రమబద్ధమైన సమయాల్లో తినాలి.
జంక్ ఫుడ్ తగ్గించి పండ్లు, కూరగాయలు, ప్రోటీన్, ఫైబర్ ఉన్న ఆహారం తీసుకోవాలి.
రోజూ వ్యాయామం చేయాలి.తగినంత నిద్రపోవాలి.వేగంగా తినడం ఒక చిన్న అలవాటు అనిపించినా, అది ఆరోగ్యంపై పెద్ద ప్రభావం చూపుతుంది. కాబట్టి నెమ్మదిగా తినే అలవాటు పెంచుకుంటే బరువు నియంత్రణతో పాటు మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

# ప్రజా ప్రభుత్వంలో రైతులకు మిగిలింది కష్టాలే

- ఇండస్ట్రియల్ పార్క్ మాకొద్దు..
- అభివృద్ధి చేయకున్నా పర్వాలేదు.
- మా భూములు జోలికి రావద్దు..
- బట్లచందారం గ్రామ రైతులు



**దోమ ఏప్రిల్ 17 :** ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు కోసం రైతుల అనుమతి లేకుండా దౌర్జన్యంగా వ్యవసాయ భూములు తీసుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన నోటీసులు, వెంటనే వెనక్కి తీసుకోవాలని దోమ మండలం బట్ల చందారం, గ్రామ రైతులు, డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసిన మా భూములు ఇచ్చేది లేదంటూ గత 15 రోజులుగా గ్రామంలో నిరాహార దీక్ష చెపేదితున్నారు.
ఈ సందర్బంగా రైతులు, మాట్లాడుతూ. ఇండస్ట్రియల్ పార్కు, కోసం మా ఒక్క గ్రామంలోనే 235 ఎకరాల వ్యవసాయ భూములు, తీసుకోవడమే కాకుండా అనంతరెడ్డిపల్లి, కొండయ్య పల్లి, గ్రామాలతో కలిపి మొత్తం 826 ఎకరాల వ్యవసాయ భూమిని తీసుకొని పరిశ్రమలకు కట్టబెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిపికొట్టడం కాయమన్నారు. మా ప్రాణాలు పోయినా మా భూములు ఇచ్చేది లేదంటూ.. ప్రభుత్వ తీరుపై రైతులు, మండిపడ్డారు. మా పట్ట భూముల పోతే మేము రోడ్డున పడతామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి ఫలాలను అనుభవించాల్సిన రైతులు, ఇప్పుడు బజారున పడే దుస్థితి నెలకొన్నదంటూ.. రైతులు, వాపోయారు. ఉన్న కాస్త భూముల్లో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. ఇప్పుడు కంపెనీల పేరుతో మాకు ఉన్న కాస్త భూమిని తీసుకొని మా పొట్ట కొడితే చూస్తూ ఊరకునేది లేదని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో రైతుల సంక్షేమం, భూమి రక్షణ, న్యాయమైన పరిహారం, పారదర్శక విధానాలు అమలు చేస్తామని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హామీలన్నిటిని తుంగలో తొక్కుతూ.. పేదల భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలు అమలు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు.

**- రైతుల గోస పట్టించుకోరా తిరుమలయ్య, రైతు,**
అభివృద్ధి పేరుతో మా భూములు తీసుకోవద్దని గత 15 రోజులుగా గ్రామంలో శాంతియుత నిరాహార దీక్ష చేస్తున్నాం.. కనీసం అధికారులు గానీ పాలకులు గానీ సందర్శించిన దాఖలు లేవన్నారు. వ్యవసాయాన్ని నమ్ముకుని బతుకుతున్న మాలాంటి చిన్న సన్న కారు రైతుల భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే కుట్ర చేసిందే ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, కానీ నాకు తెలియదు తెలుసుకుంటా అనడం విడ్డురంగా ఉందన్నారు. సరే మీకు తెలియకుండా భూసేకరణ చేస్తున్నారు. అనుకుందాం.. మరి 15 రోజులుగా మా గ్రామంలోని రైతులందరము నిరసన చేపడుతున్నాము కానీ ఏ ఒక్క రోజైనా మా గ్రామానికి వచ్చి మీ భూములు పోనివ్వం మీకు అండగా ఉంటాం అని రైతులను పరామర్శించిన పాపను పోలేదన్నారు.
ఓట్ల కోసం రైతుల చుట్టూ తిరుగుతారు కానీ అదే రైతుకు కష్టాలు వస్తే పట్టించుకోరా అంటూ ఎమ్మెల్యే తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, గుర్తు పెట్టుకో భూములు అమ్మాలి అనేదే మీ నిర్ణయాలు అయితే వాటిని తిప్పి కొట్టడమే.. మా రైతుల పోరాటం అని తిరుమలయ్య, అన్నారు.

# జన్మ నక్షత్రం హస్త, చిత్త ఉన్నవారి మే నెల జాతక ఫలం




తెలుగు సంప్రదాయం, వేద జ్యోతిష్య శాస్త్రం ప్రకారం జన్మ నక్షత్రానికి అత్యంత ప్రాధాన్యత ఉంది. ఒక వ్యక్తి పుట్టినప్పుడు చంద్రుడు ఏ నక్షత్రంలో ఉంటే, దాన్నే ఆ వ్యక్తి 'జన్మ నక్షత్రం' అని పిలుస్తారు. జాతక చక్రం మొత్తం ఈ జన్మ నక్షత్రం ఆధారంగానే నిర్మించబడుతుంది. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం చంద్రుడు మనస్సుకు అధిపతి. కాబట్టి, పుట్టినప్పుడు చంద్రుడు ఉన్న నక్షత్రం ఆ వ్యక్తి ఆలోచనా తీరును, ప్రవర్తనను, స్వభావాన్ని నిర్ణయిస్తుంది. మనకు తెలుగులో 27 నక్షత్రాలున్నాయి.
ఇవి కాకుండా ఉత్తరాషాఢ, శ్రవణా నక్షత్రాల మధ్య సూక్ష్మమైన అభిజిత్ నక్షత్రం ఉంటుంది. శుభ ముహూర్తాల కోసం దీన్ని పరిగణనలోకి తీసుకుంటారు. నక్షత్రం మాత్రమే మొత్తం జాతకాన్ని నిర్ణయించదు. జాతక చక్రంలో ఉండే లగ్నం, ఇతర గ్రహాల స్థితి , అవి ఇచ్చే దృష్టి కూడా ఫలితాలను మారుస్తాయి. అందుకే నక్షత్రాన్ని జాతకానికి పునాదిగా తీసుకుంటారు. వ్యక్తిగత జాతకంలోని గ్రహ స్థితులు, దశలను బట్టి ఫలితాల్లో అప్పుడప్పుడు స్వల్ప మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంటుంది.హస్త నక్షత్రానికి అధిపతి చంద్రుడు. మే నెలలో వీరికి సానుకూలమైన మార్పులు కనిపిస్తున్నాయి. మీ పనితీరులో స్పష్టత పెరుగుతుంది. క్లిష్టమైన సమస్యలను చాకచక్యంగా పరిష్కరిస్తారు. గతంలో నిలిచిపోయిన పనులు తిరిగి వేగంగా ప్రారంభమవుతాయి. తోటి ఉద్యోగుల నుండి మీకు మంచి గౌరవం లభిస్తుంది. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. పొదుపు పథకాల్లో పెట్టుబడి పెట్టడానికి ఇది సరైన సమయం. ఇంటి అవసరాల కోసం లేదా ఇంట్లో వస్తువుల కొనుగోలు కోసం కొంత డబ్బు ఖర్చు చేస్తారు.కుటుంబ సభ్యుల మధ్య ఐకమత్యం పెరుగుతుంది. మీ పిల్లల చదువు లేదా కెరీర్ విషయంలో శుభవార్తలు వింటారు. శుభకార్యాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది. ఒత్తిడి వల్ల వచ్చే చిన్న తలనొప్పి లేదా కంటి సమస్యలు ఇబ్బంది పెడతాయి. తగినంత విశ్రాంతి తీసుకోవాలి. ప్రతి సోమవారం శివుడికి అభిషేకం చేయడం లేదా లలితా సహస్రనామ పారాయణం చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది.చిత్త నక్షత్రం (కన్యా రాశి 1, 2 పాదాలు & తుల రాశి 3, 4 పాదాలు)చిత్త నక్షత్రానికి అధిపతి కుజుడు. ఈ నెలలో మీకు ధైర్యం, ఉత్సాహం ఎక్కువవుతాయి. వృత్తిపరంగా కొత్త అవకాశాలు తలుపు తడతాయి. వ్యాపారస్తులకు ఈ నెల చాలా లాభదాయకంగా ఉంటుంది. ముఖ్యంగా రియల్ ఎస్టేట్, టెక్నాలజీ రంగంలో ఉన్న వారికి ఊహించని విజయాలు దక్కుతాయి. ఉద్యోగులు తోటి ఉద్యోగులతో జాగ్రత్తగా ఉండాలి. ఆకస్మిక ధనలాభం కలిగే సూచనలున్నాయి. గతంలో ఇచ్చిన అప్పులు తిరిగి వసూలవుతాయి.
అనవసర ఖర్చులను నియంత్రించుకోవడం అవసరం. జీవిత భాగస్వామితో చిన్నపాటి మనస్పర్థలు వచ్చే అవకాశం ఉంది కాబట్టి ఓర్పుగా ఉండాలి. దూరపు బంధువుల నుండి కీలకమైన సమాచారం అందుతుంది. ఉత్సాహంగా ఉంటారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. కండరాల నొప్పులు లేదా రక్తపోటు సంబంధిత సమస్యలు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. ప్రతి మంగళవారం సుబ్రహ్మణ్య స్వామిని పూజించడం లేదా ఎర్రని పుష్పాలతో అర్చించడం వల్ల
ఆటంకాలు తొలగిపోతాయి.

# మీరు 'హోమ్ లోన్' తీసుకునేటప్పుడు.. ఈ తప్పు చేస్తే రూ.5 లక్షల వరకు నష్టం.. రూల్స్ తెలుసుకోండి..



హోమ్ లోన్ తీసుకునేటప్పుడు సాధారణంగా ఎంత రుణం ఇస్తున్నారు, నెల నెలా కట్టాల్సిన ఈఎంఐ ఎంత పడుతుంది అనే విషయాలపైనే దృష్టి పెడతారు. కానీ, వడ్డీ రేటు రకాన్ని ఎంచుకోవడంలో పొరపాటు చేస్తుంటారు. చిన్న తప్పుతో రూ.లక్షలు నష్టపోవాల్సి వస్తుంది. మారుతున్న ఆర్థిక పరిస్థితుల్లో ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం వడ్డీ రేట్ల విధానాన్ని ఎంచుకోవాల్సి ఉంటుంది. దీంతో భారీగా ఆదా చేసుకోవచ్చు. మరి ఆ వివరాలు తెలుసుకుందాం.
హోమ్ లోన్ అనేది ఏడాది రెండేళ్లలో పూర్తయ్యేది కాదు. ఒక దశాబ్ద కాలం లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు కొనసాగే సుదీర్ఘ బాధ్యత. అందుకే లోన్ తీసుకునేందుకు ప్రతి నిర్ణయం చాలా కీలకం. అది మీ ఆర్థిక భవిష్యత్తుపై భారీ ప్రభావాన్ని చూపిస్తుంది. చాలా మంది రుణగ్రహీతలు వడ్డీ రేటు విధానాన్ని సరిగ్గా అర్థం చేసుకోకుండా వడ్డీ రేటు ఎంపికలో సరైన నిర్ణయం తీసుకోరు. దీంతో హోమ్ లోన్ పూర్తిగా చెల్లించే లోపు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు అదనంగా కట్టాల్సి వస్తుంది. ప్రస్తుత మార్కెట్లో ఫ్లోటింగ్ వడ్డీ రేట్లు 7.1 శాతం నుంచి 8.5 శాతం మధ్య ఉన్నాయి. ఇక ఫిక్స్‌డ్ వడ్డీ రేట్లు 9.5 శాతం నుంచి 11 శాతం వరకు ఉంటున్నాయి. ఈ వ్యత్యాసమే మీ దీర్ఘకాలిక లాభనష్టాలను నిర్ణయిస్తుంది.
చాలా మంది వడ్డీ రేట్లు గరిష్ఠ స్థాయిలో ఉంటే భవిష్యత్తులో ఇంకా పెరుగుతాయేమో అని భయపడతారు, దీంతో ఫిక్స్‌డ్ రేట్ (ఫీఱఅఇవఎ =ఫ్వ)ను ఎంచుకుంటారు. కానీ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును తగ్గిస్తే ఫిక్స్‌డ్ వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పు ఉండదు. ఫ్లోటింగ్ వడ్డీ రేటు ఉన్నవారికి వడ్డీ తగ్గి ఈఎంఐలు తగ్గుతాయి. ఫిక్స్‌డ్ వడ్డీ రేటు తీసుకున్న వారు అధిక వడ్డీని చెల్లించాల్సి వస్తుంది. దీంతో వారు మార్కెట్ ప్రయోజనాలను అందుకోలేకపోతారు. మరోవైపు వడ్డీ రేట్లు తక్కువగా ఉన్న సమయంలో ఫ్లోటింగ్ రేటు తీసుకుంటే భవిష్యత్తులో రేట్లు పెరిగినట్లయితే ఈఎంఐ భారం పెరుగుతుంది. ఈ విషయాన్ని సరిగ్గా అర్థం చేసుకుని ఏ వడ్డీ రేటు ఎంచుకోవాలి అనేది నిర్ణయం తీసుకోవాలి.
ప్రస్తుతం ఆర్‌బీఐ రెపో రేటు 5.25 శాతం వద్ద ఉంది. గత ఏడాది కాలంలో 1.25 శాతం మేర తగ్గించింది. ఇప్పుడు మార్కెట్ ఒక స్థిరమైన దశలో ఉందని చెప్పవచ్చు. కానీ ద్రవ్యోల్బణం పెరిగితే వడ్డీ రేట్లు మళ్లీ పెంచే అవకాశం ఉంటుంది. ఇటువంటి గందరగోళ పరిస్థితుల్లో మీ లోన్ ఏ పద్ధతికి లింకై ఉందో తెలుసుకోవాలి. ఇంకా పాత ఎంసీఎల్ఆర్ (వీజూ=) లేదా బేస్ రేట్ వర్తిస్తుంటే వెంటనే దాన్ని రెపో రేటుతో అనుసంధానించిన కొత్త ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ (జుదీూ=) విధానానికి మార్చుకోవాలి. ఆర్‌బీఐ రేట్లు తగ్గిస్తే వెంటనే ఆ ప్రయోజనం అందుతుంది. ఒకవేళ ఫిక్స్‌డ్ వడ్డీ రేటులో ఉంటే ప్రస్తుతం మార్కెట్ రేట్ల కంటే ఎక్కువ చెల్లిస్తున్నప్పుడు కొంత కన్వర్షన్ ఛార్జీలు చెల్లించి అయినా ఫ్లోటింగ్ రేటుకు మారడం లాభదాయకమని బ్యాంకింగ్ విశ్లేషకులు చెబుతున్నారు.వడ్డీ రేట్లు పెరిగే సూచనలు కనిపిస్తే మీ వద్ద ఉన్న అదనపు సొమ్ముతో లోన్ కొంత భాగాన్ని ప్రీ-పేమెంట్ చేయడం మంచిది. ఇది మీ అసలు మొత్తాన్ని తగ్గిస్తుంది. దీంతో మీ వడ్డీ భారాన్ని తగ్గిస్తుంది. అంటే ఫిక్స్‌డ్ లేదా ఫ్లోటింగ్ రేటు వడ్డీ రేటు అనేవి మీ రిస్క్ తీసుకునే సామర్థ్యంపై ఆధారపడతాయి. ఫిక్స్‌డ్ రేటు మీకు ప్రశాంతతను ఇస్తే ఫ్లోటింగ్ రేటు ఫ్లెక్సిబిలిటీని ఇస్తుంది.

# సమర్థవంతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు

- ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం
- దివ్యాంగులకు మోటరైజ్డ్ వాహనాలు
- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్







**ములుగు :(ఎప్రిల్ 16) :**99 రోజుల 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా, గురువారం ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన 'మండల సభ' కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ముఖ్య అతిథులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ... ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివ రాలు, పథకాల ప్రయోజనాల గురించి లబ్ధిదారులు స్వయంగా వారి మాటలలోనే అందరికీ తెలియజేయడం జరిగిందని అన్నారు.ప్రభుత్వం విద్య, సామాజిక భద్రత, మహిళల ఆర్థిక అభివృద్ధి వంటి అంశాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ మరిన్ని నూతన సంక్షేమ పథకాలకు శ్రీకారం చుడుతుందని స్పష్టం చేశారు.గతంలో కేవలం హైస్కూల్ పదో తరగతి విద్యార్థులకే మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేవారని, ఇప్పుడు ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. హైస్కూల్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు, ఉదయం పూట అల్పాహారం కూడా అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు.దివ్యాంగులకు చేయూతను అందించాలనే లక్ష్యంతో ఇంటర్మీడియట్ చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు, వారి సౌకర్యార్థం మోటరైజ్డ్ వాహనాలను అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' అనే నూతన పథకాన్ని ప్రవేశపెడుతుందని వెల్లడించారు.రైతులు కేవలం వరిపైనే ఆధారపడకుండా, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే ఇతర పంటల సాగు వైపు దృష్టి సారించాలని, దీనివల్ల ఎరువుల వినియోగం తగ్గి భూసారం పెరుగుతుందని వివరించారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ పంటపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, రైతులు కూడా దీనిపై అవగాహన పెంచుకోవాలని కోరారు. ఆయిల్ పామ్ సాగు చేయడం ద్వారా ఎకరానికి 40 వేల రూపాయల సబ్సిడీ అందిస్తుందని, ఒక్కసారి సాగు చేస్తే మొదటి దిగుబడి నుంచి 30 సంవత్సరాల వరకు స్థిరంగా, నికరంగా ఆదాయం వస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కల మధ్య ఖాళీ స్థలంలో అంతర పంటలుగా పప్పు దినుసులను కూడా సేద్యం చేసుకోవచ్చని, దానికి కూడా ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుందని వివరించారు.ఇంచర్ల గ్రామ శివారులో ఎర్రి గట్టమ్మ వద్ద పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ దశలో ఉందని, దీని ద్వారా 300 మందికి ఉపాధి అవకాశాలు కలగడంతో పాటు వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్ సేద్యం చేసిన రైతులు స్థానికంగానే తమ పంటను విక్రయించుకోవచ్చని పేర్కొన్నారు.నూతన పథకాల ద్వారా విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు. మల్లంపల్లి మండలంలో నూతన మార్కెట్ యార్డ్, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం మరియు పలు అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఓ కృపాకర్ , ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి , ఎంపీఓ, తాసిల్దార్, మండల స్థానిక
ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మూఢనమ్మకాలను నమ్మొద్దు హెడ్ కానిస్టేబుల్ సంపత్



**వెంకటాపూర్ :(ఏప్రిల్ 16):**ప్రజలు మూఢనమ్మకాలను నమ్మొద్దని వెంకటాపూర్ హెడ్ కానిస్టేబుల్ సంపత్ అన్నారు. గురువారం వెంకటాపూర్ మండలంలోని రామానుజాపురం గ్రామ సమీపంలో గల నాంచారమ్మ దేవాలయ ప్రాంగణంలో గుర్తు తెలియని వ్యక్తులు పూజలు చేసిన నేపథ్యంలో దేవాలయ కమిటీ సభ్యుల పిర్యాదు మేరకు ఎస్సై చల్ల రాజు ఆదేశానుసారం పరిసరాలను పరీక్షించామన్నారు. రాత్రి జరిగిన సమాచారం పై అక్కడ ఉన్న రైతులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కానిస్టేబుల్ అజయ్, రైతులు తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కేతరి బిక్షపతి, సంఘ నాయకులు పాలకుర్తి సురేష్, దేవర్ల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి చేరేలా పని చేయాలి

- డి ఆర్ డి ఓ చంద్రశేఖర్
- ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక
- ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు సన్మానం



**వెంకటాపూర్ (ఎప్రిల్ 16): :**ప్రభుత్వం అందించే అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి చేరేలా అధికారులు పనిచేయాలని డిఆర్డిఓ చంద్రశేఖర్ అన్నారు గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్డిఓ చంద్రశేఖర్ మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో పాటు భవిష్యత్తులో ప్రవేశపెట్టబోయే నూతన పథకాల గురించి ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలన్నారు. సమస్యలను పరిష్కరించేలా ప్రజలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకంలో అత్యధిక కూలీలతోటి పని చేయిస్తున్న ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు వెంకటాపూర్ రామాచారి, లక్ష్మీదేవి పేట కేతిరి రాధిక, నల్లగుంట సునీత ,రామానుజ పూర్ నర్సయ్య లతో పాటు మేట్లను సన్మానించారు.
కార్యక్రమంలో పంచాయతీరాజ్ రాష్ట్ర డైరెక్టర్ భగవాన్ రెడ్డి , స్థానిక సర్పంచ్ సుగుణ , మండల స్పెషల్ ఆఫీసర్ సామ్యూల్, తహసిల్దార్ గిరిబాబు ,ఎస్ఐ చల్లారాజు, ఎంపీడీవో రాజు , ఎంఏఓ శైలజ ఐసిడిఎస్ సిడిపిఓ శిరీష ఎన్పీడీసీఎల్ ఏడిఈ వేణుగోపాల్, ఏపీ ఓ రాజు, ఈసీ సురేష్, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# సి.యం పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

- అధికారులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశం



**కాటారం (ఎప్రిల్ 16) :**ఈనెల 20వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తో కలిసి ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ..మేడిగడ్డ కాళేశ్వరం, అనంతరం కాటారం మండలం నస్తురుపల్లిలో రైతు భరోసా రెండో విడత నిధులు విడుదల కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఇట్టి కార్యక్రమాలకు పటిష్టమైన బందోబస్తు కేటాయించిన విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. నస్తూర్ పల్లి బహిరంగ సభకు విచ్చేసే ప్రజలకు మంచినీరు, మజ్జిగ ఏర్పాటు చేయాలన్నారు. బహిరంగ సభా స్థలి వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని డీపీవోకు సూచించారు. ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. చేపట్టనున్న పనులను పర్యవేక్షణ చేయాలని సబ్ కలెక్టర్ కు సూచించారు. హెలి ప్యాడ్, అప్రోచ్ రోడ్డు బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అలాగే పబ్లిక్ మీటింగ్ వద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని పిఆర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పార్కింగ్ ప్రాంతాల్లో లైటింగ్, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు అత్యవసర వైద్య కేంద్రాలు ఏర్పాటుతో పాటు అంబులెన్సులు సేఫ్ హౌస్ ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కాళేశ్వర దేవాలయాన్ని విద్యుద్దీకరణ చేయాలని ఈఓను ఆదేశించారు. అనంతరం ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ... అన్ని శాఖల అధికారులు వారి కేటాయించిన విధులపై ధ్రువీకరణ నివేదిక అందజేయాలని తెలిపారు. సీఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ నెల 19, 20 తేదీలలో ఇసుక లారీలకు అనుమతి ఇవ్వొద్దని, మూసివేయాలని ఆయన తెలిపారు. విధులు నిర్వహించు సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని కలెక్టరేట్ ఏవో కు సూచించారు. అంతకుముందు కాలేశ్వరం నస్తూరి పల్లిలో సీఎం పర్యటన హెలిప్యాడ్ పనులను పరిశీలించారు.
ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీవో హరికృష్ణ కాటారం డిఎస్పి సూర్యనారాయణ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విజిలెన్స్ తనిఖీలు




**వరంగల్ :(ఎప్రిల్ 16) :**వరంగల్ లోని ఖిలా వరంగల్ సబ్ రిజి స్ట్రార్ కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు గురువారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. భూముల క్రయ, విక్రయాల్లో ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం స్టాంపు డ్యూటీ ఫీజులు కట్టించడం లేదనే సమాచారం మేరకు, విజిలెన్స్ డిప్యూటీ డైరెక్టర్ ఆదేశాలతో వరంగల్ రేంజ్ విజిలెన్స్ డీఎస్పీ మల్లయ్య, తహసీల్దార్ లక్ష్మణ్, విజిలెన్స్ ఇన్స్పెక్టర్లు తనిఖీలు చేపట్టారు. రిజిస్ట్రేషన్ కార్యాలయ అధికారుల నుంచి డ్యాంకుమెంట్లు స్వాధీనం చేసుకుని ప్రభుత్వానికి చెల్లించే పన్నులు చెల్లింపులను పరిశీలుస్తున్నారు. తనిఖీలు అనంతరం వివరాలు
వెల్లడిస్తామని విజిలెన్స్ డీఎస్పీ మల్లయ్య పేర్కొన్నారు.

# ప్రభుత్వం విడుదల చేసిన కులగనన సర్వే తప్పులతడక

- అఖిల గాండ్ల తెలికుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లలమర్రి రాము



**వెంకటాపూర్ (16) :**తెలంగాణ రాష్ట్రంలో గాండ్ల కుల దేవ తెలికుల దీ జ దీ కులస్తులు రెండు లక్షలకు మించి ఉన్నారని, కానీ నిన్న విడుదల చేసిన సమాచార మంత్రిత్వ శాఖ విడుదల చేసిన దానిలో గాండ్లకులస్తులు కేవలం 54,000 మంది ఉన్నారని తప్పుడు సర్వే రిపోర్టు పంపించడం గాండ్ల కులస్తులను అవమానించడమే అని అఖిల గాండ్ల తెలికుల సంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షులు పిల్లలమర్రి రాము ఆరోపించారు.ఈ మేరకు ఆయన గురువువారం విలేకరుల తో మాట్లాడారు.సుమారు రెండు లక్షల పైచిలుకు గల గాండ్లకులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, గతంలో బీసీ కమిషన్ 33 జిల్లాలలో పర్యటించిన సందర్భంలో ప్రతి జిల్లాలో మా గాండ్లకులస్తులు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. వెనుకబడిన మైనా రిటీ లో ఉన్న బీసీలను ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయంగా ఉండాలని కానీ ఉన్న బీసీలను అవమానించే విధంగా రిపోర్ట్ తయారు చేయడం అన్యాయమని వారు అన్నా రు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎది రించి నిలదీయాలంటే ఇప్పటికైనా బీసీలంతా ఏకమై కార్యాచరణ రూపొందించాలని పేర్కొ న్నారు. మాకే కాకుండా ఇతర బీసీ మైనారిటీ కుల స్తులకు ఇదే విధంగా తక్కువ జనాభా చూపించే విధంగా రిపోర్ట్ తయారు చేయడం జరిగింది.ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి సరియైన బీసీ జనాభా లెక్కలను రూపొందించాలని లేనిచో మా గాండ్లకులస్తులతో రాష్ట్ర రాజధానిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి ప్రభుత్వానికి తెలిసేలా రూపొందించడం జరుగుతుందని హెచ్చరించారు.

# హక్కులతో పాటు బాధ్యతను కలిగి ఉండాలి



- జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

**ఇల్లందు న్యూస్:-** హక్కులతో పాటు ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతను కలిగి ఉండాలని భద్రాది కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఇల్లందు పట్టణంలోని అయిత కాంప్లెక్స్ నందు గురువారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన, "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో పాల్గొన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ వాహనం నడిపే ప్రతి పౌరుడు డ్రైవింగ్ లైసెన్సు, వాహనం ఇన్సూరెన్స్, పొల్యూషన్,ఆర్ సి కాగితాలను కలిగి ఉండాలని,రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ వాహనం నడపవలెనన్నారు. మద్యం తాగి, డ్రగ్స్ సేవించి ఇతరుల ప్రాణాలకు హాని కలిగించే వద్దని కోరారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, సీటు బెల్ట్ లేకుండా ఎవరు ప్రయాణించకూడదని ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు.అరైవ్ ఆ లైవ్ అనేది ఒక కార్యక్రమం కాదని ఇది ఒక ఉద్యమం అని దీనిని పోలీస్ శాఖ రవాణా శాఖ సంయుక్తంగా నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపర్డెంట్ చరణ్ సింగ్, మున్సిపల్ చైర్మన్ కిరణ్ మిత్ర, సింగరేణి జిఎం వీసం కృష్ణయ్య, కమిషనర్ ఎస్.గణేష్, ఎంఆర్ఓ సూర్య ప్రకాష్ రావు, ఎంపీడీవో ధన్ సింగ్, 22వ వార్డు కౌన్సిలర్ కోర్ల పాటి శివ కిరణ్, డీఎస్పీ వెంకన్న బాబు, హౌసింగ్ ఏఈ స్వాతి , సీఐలు టి. సురేష్, బత్తుల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్ బస్తీ సిపిఎం పార్టీ శాఖా కార్యదర్శి గా ఫూల్ కుమారి ఎన్నిక

- ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానన్న ఫూల్ కుమారి



**ఇల్లందు న్యూస్:-** ఇల్లందు పట్టణంలోని.స్టేషన్ బస్తీ లో జీవో నెంబర్ 76ప్రకారం రెగ్యులరైజ్ చేయాలని స్టేషన్ బస్తీ శాఖ సమావేశంలో తీర్మానించారు.
స్థానిక స్టేషన్ బస్తీ సిపిఎం పార్టీ శాఖా సమావేశం వాసం రాము అధ్యక్షతన గురువారం జరిగినది. ఈ సమావేశం లో పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ నబీ పార్టీ మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ లు పాల్గొని మాట్లాడుతూ స్థానిక స్టేషన్ బస్తీ లో జీవో నెంబర్ 76ప్రకారం రెగ్యులరైజ్ చేయకుండా అధికారులు, అజ్ఞత శక్తులు అడ్డు పడ్డాయని , బుగ్గ వాగు ప్రక్షాళన,మళ్లింపు చేయక పోవడం తో ఇక్కడి ప్రజలు భయాందోళన చెందు తిన్నారని, బుగ్గ వాగు నుంచి ప్రమాదం ఇంకా పొంచి ఉందని వారు అన్నారు. మున్సిపల్ ఎన్నికలలో గెలిచిన పాలకులు హామీల అమలులో చిత్తశుద్ధి చూపి హామీలు అమలు చేయాలని లేని పక్షం లో సీపీఎం ప్రజల పక్షం నిలబడి పోరాడుతుందని వారు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య గారు శాసన సభలో 76జి ఓ గురించి ప్రస్తావించడం శుభ పరిణామమని జీ ఓ ను వచ్చే వరకు వెంటపడాలని విజ్ఞప్తి చేశారు. శాఖా నూతన కార్యదర్శిగా పార్టీ సీనియర్ నేత అమరజీవి రామ్ చరణ్ పాసి సహచరిని ఫూల్ కుమారి గారిని శాఖా నూతన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో మన్యం మోహన్ రావు, వాసం మాధవి,రాము,సాదిక్, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

# వారణాసిలో అరుదైన బృహస్పతి మందిరం- గురు అనుగ్రహం పొందే పవిత్ర క్షేత్రం!





బృహస్పతి దేవతలకు గురువు. బృహస్పతి జ్ఞానానికి, అదృష్టానికి, సంపదకు అధిదేవత. హిందూ పురాణాల ప్రకారం అంగీరస మహర్షి కుమారుడైన బృహస్పతి, దేవతల గురువుగా వ్యవహరిస్తాడు. బృహస్పతి జ్ఞానాన్ని, ధర్మాన్ని బోధిస్తాడు. జ్యోతిషశాస్త్రం ప్రకారం గురువును నవగ్రహాల్లో శుభ గ్రహంగా, కీర్తి, సంతానం, విద్యను ప్రసాదించే వాడిగా భావిస్తారు. గురు గ్రహ అనుకూలత కోసం బృహస్పతి ఆలయాలు సందర్శించాలని పురాణాలు చెబుతున్నాయి. మన దేశంలో బృహస్పతి ఆలయాలు అరుదుగా ఉన్నాయి. అలాంటి వాటిల్లో ఒకటి ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం వారణాసిలో ఉంది. ఈ కథనంలో వారణాసిలో వెలసి ఉన్న బృహస్పతి మందిర్ విశేషాలు తెలుసుకుందాం.

వారణాసిలో బృహస్పతి మందిరం ఎక్కడుంది? ప్రముఖ పుణ్యక్షేత్రం కాశీలో వెలసిన విశ్వనాథుని ఆలయానికి 1 కి.మీ. దూరంలో, దశాశ్వమేధ్ ఘాట్?కు 500 మీటర్ల దూరంలో బృహస్పతి మందిరం వెలసి ఉంది. కాశీకి వెళ్లినవారు ఈ బృహస్పతి మందిరాన్ని కూడా తప్పకుండా దర్శించుకోవడం పరిపాటి. ఈ పురాతన బృహస్పతి ఆలయం ఎల్లప్పుడూ భక్తులతో కిక్కిరిసి ఉంటుంది.

**పౌరాణిక నేపథ్యం**

పురాణాల ప్రకారం దేవగురువు బృహస్పతి అంగీరస మహర్షి కుమారుడు. శివునిపై ఆయనకున్న ప్రగాఢ భక్తి కారణంగా, ఆయన దేవతల గురువుగా నియమించారు. పురాణాల ప్రకారం మహాదేవుడు కాశీని తన రాజధానిగా చేసుకున్నప్పుడు, స్వర్గంలోని దేవతలందరూ కూడా మోక్ష నగరమైన కాశీలో నివసించాలని కోరుకున్నారు. అందరూ వారణాసిలో తమకు అనువైన స్థలం కోసం శ్రీ మహాదేవుడిని వేడుకున్నారు. శివుడు అందరికీ అనువైన స్థలాన్ని ప్రసాదించాడు.

**ఉన్నతమైన స్థానంలో గురువు**

అలాగే దేవతలందరికీ గురువైన బృహస్పతికి కూడా శివుడు విశ్వనాథ ఆలయానికి చాలా సమీపంలో ఒక ప్రదేశాన్ని ప్రసాదించాడు. బృహస్పతి దేవతలందరికీ గురువు కాబట్టి, ఆయన స్థానం ఇతర దేవతలందరి కంటే ఎత్తులో ఉండాలి. అందువల్ల బృహస్పతి స్వామి ఆలయం ఇతర దేవతల ఆలయాల కంటే కొంచెం ఎత్తైన ప్రదేశంలో నెలకొని ఉంది. ఈ విధంగా దేవతలందరూ తమ తమ స్థానాల నుంచి బృహస్పతిని నిరంతరం దర్శించుకోగలరు.

**బృహస్పతి తపస్సు - శివుని వరం**

బృహస్పతి శివుని కోసం ఎన్నో సంవత్సరాలు తపస్సు చేయగా శివుడు ప్రత్యక్షమయ్యాడు. శివుడిని చూడగానే బృహస్పతి పారవశ్యంతో శివుని స్తుతించసాగాడు. బృహస్పతి వాగ్ధాటికి మెచ్చిన శివుడు, బృహస్పతి దేవతలందరికీ అధిపతి అవుతాడని వరం ఇచ్చాడు. అలాగే మంచి వాక్శుద్ధి ఉంది కాబట్టి అతనికి వాచస్పతి అనే బిరుదును కూడా ప్రసాదించాడు. వరం ఇచ్చాడు. బృహస్పతి సంవత్సరాల తరబడి తపస్సు చేసి ఇక్కడ ఒక శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజించాడని, తద్వారా ఈ ప్రదేశం అత్యంత పవిత్రంగా మారిందని స్థానికుల విశ్వాసం.

**బృహస్పతి మందిర విశేషాలు**

కాశీలో బృహస్పతి మందిరం విశ్వనాథుని ఆలయానికి వెళ్లే మార్గంలో ఉంది. ఎత్తైన ప్రదేశంలో ఉన్న ఈ ఆలయానికి మెట్ల మార్గంలో చేరుకోవాలి. గర్భాలయంలో బృహస్పతి సుందర రూపం దర్శనమిస్తుంది. కాశీ విశ్వనాథ ఆలయంలో దర్శనం చేసుకున్న తర్వాత బృహస్పతి ఆలయానికి వచ్చి పూజలు జరపడం ఒక శుభప్రదమైన సంప్రదాయంగా భక్తులు భావిస్తారు.

**పూజోత్సవాలు**

బృహస్పతి ఆలయానికి ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. ఆలయంలో ఉదయం, మధ్యాహ్నం, రాత్రి మూడు వేళల్లో త్రికాల హారతులు ఉంటాయి. గురు శుక్రవారాల్లో రాత్రి 11 గంటలకు మరో ప్రత్యేక హారతి కూడా ఉంటుంది. ఏకాదశి, పౌర్ణమి వంటి తిథుల్లో, మహాశివరాత్రి, గురుపూర్ణిమ వంటి పర్వదినాలు ఇక్కడ విశేషంగా నిర్వహిస్తారు. పవిత్రమైన శ్రావణ మాసంలో హరియాలి పేరిట ప్రత్యేక అలంకరణ, విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**గ్రహ దోష ఉపశమనం**

జ్యోతిష్య శాస్త్రం ప్రకారం గురువును శుభగ్రహంగా భావిస్తారు. వ్యక్తిగత జాతకంలో ఒక్క గురువు అనుకూలంగా ఉంటే చాలు సకల శుభాలు చేకూరుతాయని విశ్వాసం. అందుకే గురువు అనుగ్రహం కోసం వారణాసి బృహస్పతి మందిర్?లో ప్రత్యేక పూజలు జరుగుతాయి. జాతకరీత్యా గురువు అనుకూలంగా లేనప్పుడు ఈ మందిరాన్ని దర్శించి, గురు దోష నివారణ పూజలు జరిపించుకోవడం వలన గురుబలం పెరిగి సకల శుభాలు చేకూరుతాయి.

**గురువారం యొక్క ప్రత్యేక ప్రాముఖ్యత**

జ్యోతిష్య శాస్త్రం ప్రకారం బృహస్పతి పూజకు గురువారం అత్యంత పవిత్రమైనదని అంటారు. గురువారం రోజు బృహస్పతికి పసుపు రంగు వస్త్రాలు, పసుపు, చందనం, పసుపు రంగులో ఉండే ప్రసాదం సమర్పించడం వలన గురు బలం పెరుగుతుందని విశ్వాసం. గురువారం పుష్యమి నక్షత్రంతో కలిసి వచ్చినప్పుడు వారణాసి బృహస్పతి మందిరంలో చేసే ప్రత్యేక పూజ వలన గురు దోషాలు తొలగుతాయని విశ్వాసం.

**గురు బృహస్పతి ఆశీస్సులు**

గురు బృహస్పతిని పూజించడం వల్ల వృత్తిలో పురోగతి, వైవాహిక ఆనందం, సంతాన భాగ్యం, ఆర్థిక వృద్ధి. సకల గ్రహ దోషాల నుంచి ఉపశమనం లభిస్తుందని విశ్వాసం. జీవితంలోని క్లిష్టమైన సమస్యలు, ఊహించని అవరోధాలను అధిగమించడానికి గురువు అనుగ్రహం సహాయపడుతుందని భక్తుల విశ్వాసం. కాశీ యాత్రకు వెళ్లినప్పుడు బృహస్పతి మందిరాన్ని కూడా తప్పకుండా దర్శించుకుందాం… గురువు అనుగ్రహంతో సకల శుభాలు పొందుదాం.

**ఓం శ్రీ గురుభ్యోనమః**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# ప్రేమకూ హద్దుండాలి - లేదంటే అలుసైపోతారట!



ప్రేమ, పెళ్లి లాంటి బంధాలు నిలబడాలంటే ఒకరినొకరు అర్థం చేసుకుంటూ సాగాలి. ఈ క్రమంలో చిన్నచిన్న తప్పులను క్షమించడం ఎంతో అవసరం. అది లేకుంటే నిరంతం గొడవలు, మనస్పర్థలతో జీవితం నరకం అవుతుంది. అయితే, ఈ మన్నించడం మరీ ఎక్కువైతే చివరికి మనకు మనం మిగలకుండా జీవితాన్ని కోల్పోయే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో బంధాలు బాగుండాలంటే సర్దుకుపోవాలి, కానీ దానికి ఓ హద్దు ఉంటుందని చెబుతున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

ఎల్లలు లేని ప్రేమ చూపిస్తున్నారా? : ఎవరి మీదైనా చెప్పలేనంత ప్రేమ ఉండడం మంచిదే. ఏదీ ఆశించకుండా ప్రేమించడం గొప్ప విషయం. కానీ, ఆ ప్రేమను అవతలి వాళ్లు అలుసుగా తీసుకోకుండా చూసుకోవాలంట ంన్నారు నిపుణులు. కలకాలం కలిసుండాలంటే ప్రేమతో పాటు ఒకరిపై ఒకరికి నమ్మకం, గౌరవం కూడా అవసరమని చెబుతున్నారు. ఎదుటి వారు మిమ్మల్ని కించపరిచే సందర్భాల్లో కూడా, వారిపై ఉన్న విపరీతమైన ప్రేమ కారణంగా మౌనంగా ఉండడం మంచిది కాదని సూచిస్తున్నారు. ఈ క్రమంలో మీ సహనానికి హద్దులు ఉన్నాయని అవతలి వారితో నిస్సంకోచంగా చెప్పాలని సలహా ఇస్తున్నారు. "దాంపత్య బంధం" నిత్యనూతనంగా ఉండాలా? - ఈ సలహాలు పాటిస్తే మంచిదంటున్న నిపుణులు!

అందరికీ అదే మంత్రం వద్దు : మానవత్వం తెలిసిన వారిలో ఏవైనా చిన్నచిన్న లోపాలు ఉంటే మన సహనం, ప్రేమతో మార్చవచ్చు. కానీ, ఒక మృగంలా ఆలోచించే, ప్రవర్తించే వారిని అతిగా క్షమించడం అస్సలు మంచిది కాదంటున్నారు నిపుణులు. మీ పట్ల తరచూ అనుచితంగా ప్రవర్తించినా, మీపై శారీరకంగా దాడి చేసినా క్షమించవద్దని చెబుతున్నారు. అటువంటి వారు మీ మంచితనం వల్ల మారకపోగా, మీ ప్రేమను అసమర్థతగా భావిస్తారని పేర్కొంటున్నారు. ముందే కళ్లు తెరవండి : మీరు ప్రేమించే వారి ప్రవర్తనా, ప్రాధాన్యాలు మారుతున్నప్పుడు గమనించండి. ఎప్పుడూ ఒకేలా ఉండడం, ఎలాంటి పరిస్థితుల్లో అయినా అదే గౌరవం, ప్రేమ చూపడం ఎవరి వల్లా సాధ్యం కాదు. కానీ, ముఖ్యమైన సందర్భాలలో కూడా మిమ్మల్ని తరచూ మర్చిపోతుంటే, నిర్లక్ష్యం చేస్తుంటే ఎప్పటిలా క్షమించేయడం మంచిది కాదంటున్నారు నిపుణులు. వారి లైఫ్?లో మీ స్థానం గురించి ప్రశ్నించమని చెబుతున్నారు. మీరు అనుభవించే మానసిక ఒత్తిడిని వారితో పంచుకోమంటున్నారు. ఇలాంటి సున్నితమైన విషయాలను నిర్లక్ష్యం చేయడం వల్ల మీ లైఫ్?లో మీకు తెలికుండానే చేజారే అవకాశం ఉందని వరిస్తున్నారు. ఇవీ గమనించండి : భార్యభర్తల మధ్య అనుబంధం విషయంలో కొన్ని అంశాలను దృష్టిలో ఉంచుకోవాలంటున్నారు నిపుణులు.

అనవసరమైన వాదనలు ఇష్టపడని వారు అవతలి వారు ఏం చేసినా చూసీ చూడనట్టు ప్రవర్తిస్తారని నిపుణులు చెబుతున్నారు. కానీ, లోలోపల ఆ అసంతృప్తి వారిని చాలా కుంగదీస్తుందని పేర్కొంటున్నారు. దీనివల్ల దంపతులిద్దరి మధ్య అగాథం ఏర్పడుతుందని తెలియజేస్తున్నారు. అలాంటి వారు తమ వివాహ జీవితాన్ని ఆస్వాదించలేరని సూచిస్తున్నారు.

కొంతమంది పెళ్లైన కొత్తలో తమ భాగస్వామిపై ఉన్న విపరీతమైన ప్రేమతో తాము అంగీకరించలేని విషయాలను కూడా క్షమించేస్తారని నిపుణులు చెబుతున్నారు. అదే, అలుసుగా తీసుకుని అవతలివారు తమ ప్రవర్తన కష్టం కలిగిస్తుందని తెలిసినా మారరని తెలియజేస్తున్నారు.

అప్పుడప్పుడూ తప్పులు చేసే భాగస్వామిని క్షమించిన వారి దాంపత్యం చాలా అన్యోన్యంగా సాగే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఒకరిపై ఒకరికి నమ్మకం, ప్రేమ పెరుగుతాయని పేర్కొంటున్నారు. అటువంటి వారు తమ వైవాహిక జీవితంలో సంతృప్తిగా ఉండే అవకాశం ఉందంటున్నారు. అదే, నిరంతరం ఒకరు తప్పులు చేయడం, మరొకరు దాన్ని క్షమించడం అలవాటైన జంటలు దాంపత్య జీవితంపై విరక్తితో పాటు విపరీతమైన మనోవ్యథను ఎదుర్కొనే ప్రమాదం ఉంటుందంటున్నారు.

# ఆడి నుంచి మరో లగ్జరీ కారు- డిజైన్, ఫీచర్లపై ఓ లుక్కేద్దాం రండి!




లగ్జరీ కార్ల తయారీ సంస్థ ఆడి ఇండియా మార్కెట్లో తన సరికొత్త మోడల్ 'ఆడి ూు8'ను విడుదల చేసింది. ఈ కారును కంపెనీ రూ. 1.78 కోట్ల (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరతో ప్రవేశపెట్టింది. ఈ కొత్త ఆడి ూు8, కంపెనీ అగ్రశ్రేణి 'ు8' శ్రేణిని మరింత విస్తరిస్తుంది. ఈ శ్రేణిలో ఇప్పటికే స్టాండర్డ్ ఆడిు8 (రూ. 1.13 కోట్లు), అత్యున్నత శ్రేణి ఆడి ూ ు8 (రూ. 2.34 కోట్లు) మోడళ్లు ఉన్నాయి. కొత్త ఆడి ూు8 ఈ రెండు మోడళ్ల మధ్య స్థానంలో నిలిచింది. ఇది స్టాండర్డ్ మోడల్‌తో పోలిస్తే మెరుగైన పనితీరును అందించడంతో పాటు, డిజైన్‌లోనూ కొన్ని సూక్ష్మమైన మార్పులను కలిగి ఉంది. కొత్త ఆడి ూు8 ఇంజిన్: ఈ కొత్త ూు8, 507 ఎప్ట్రజూ శక్తిని అందించే 4.0-లీటర్ ట్విన్-టర్బో ఎ8 పెట్రోల్ ఇంజిన్?ను కలిగి ఉంది. ఈ ఇంజిన్ 8-స్పీడ్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్‌తో వస్తుంది. ఇది శక్తిని నాలుగు చక్రాలకు సరఫరా చేస్తుంది. ఇదే ఇంజిన్?ను ూ ు8 మోడల్‌లో కూడా ఉపయోగించారు. అయితే ఆ మోడల్‌లో దీన్ని మరింత అధిక శక్తిని ఉత్పత్తి చేసేలా ప్రత్యేకంగా ట్యూన్ చేశారు. మోడల్‌లో, ఇదే ఇంజిన్ 640 ఎప్ట్రజూ శక్తిని ఉత్పత్తి చేస్తుంది. దీనికి భిన్నంగా, స్టాండర్డ్ ఆడి ు8 మోడల్‌లో 3.0-లీటర్ టర్బో-పెట్రోల్ ఎ6 ఇంజిన్ ఉంటుంది. ఇది 340 ఎప్ట్రజూ శక్తిని అందిస్తుంది. కొత్త ూు8 కేవలం 4.1 సెకన్లలోనే 0 నుంచి 100 ఎఎజూప్త్ర వేగాన్ని అందుకోగలదని, అలాగే దీని టాప్ స్పీడ్ ఎలక్ట్రానిక్‌గా 250 ఎఎజూప్త్రకు పరిమితం చేసినట్టు కంపెనీ పేర్కొంది. ఆడి ూు8 డిజైన్: డిజైన్ పరంగా ఈ కొత్త "ఆడి ూు8", రూపాన్ని నిలుపుకొంది. కానీ మరింత స్పోర్టీ స్టైలింగ్, బాడీ అంతటా సిల్వర్ డీటైలింగ్‌ను కలిగి ఉంది. ముందు భాగంలో, ఇది మరింత క్లిష్టమైన ప్యాటెర్న్, మందపాటి సరౌండ్‌తో కూడిన పెద్ద సింగిల్‌ఫ్రేమ్ గ్రిల్‌ను కలిగి ఉంది, దీనికి ఇరువైపులా పదునైన ూజుఱ హెడ్‌ల్యాంప్‌లు ఉన్నాయి. దీని ముందు బంపర్‌పై కాంట్రాస్టింగ్ సిల్వర్ యాక్సెంట్‌లతో హైలైట్ చేసిన పెద్ద ఎయిర్ ఇన్‌టేక్‌లు ఉన్నాయి. ఇవి ఈ ూఖఎకి మరింత అగ్రెసివ్ రూపాన్ని అందిస్తాయి. కలర్ ఆప్షన్లు: ఈ కొత్త ఆడి ూు8 మొత్తం ఎనిమిది రంగుల ఆప్షన్‌లలో లభిస్తుంది. వాటిలో అస్కారి బ్లూ, మిథోస్ బ్లాక్, డేటోనా గ్రే, గ్లేసియర్ వైట్, చిల్లీ రెడ్, వైటోమో బ్లూ, శాటిలైట్ సిల్వర్, సఖీర్ గోల్డ్ ఉన్నాయి. కారు సైడ్ ప్రొఫైల్ విషయానికి వస్తే, దీని వాలుగా ఉండే రూఫ్‌లైన్, వెడల్పాటి వీల్ ఆర్చ్‌లను అలాగే ఉంచారు. అయితే 21-అంగుళాల మల్టీ-స్పోక్ అల్లాయ్ వీల్స్, ముందు ఫెండర్లపై 'ఞ' బ్యాడ్జింగ్‌తో ూు8 స్టాండర్డ్ మోడల్ నుంచి భిన్నంగా ఉంటుంది. విండో లైన్ చుట్టూ, వాహనం దిగువ భాగాలలో ఉన్న ముదురు రంగు ఎక్స్?టీరియర్ ఎలిమెంట్లు దీనిని స్టాండర్డ్ ు8 నుంచి మరింతగా వేరు చేస్తాయి. వెనుక వైపు, టెయిల్‌గేట్? చివరి వరకు వెడల్పాటి ూజుఱ లైట్ బార్ విస్తరించి ఉంటుంది. అదనంగా, బంపర్‌లో డిఫ్యూజర్-స్టైల్ ఇన్సర్ట్‌తో పాటు నాలుగు ఎగ్జాస్ట్ అవుట్ లెట్‌లు ఉన్నాయి. ఆడి ూు8 ఇంటీరియ ర్: ఇం టీరియర్ విషయానికి వస్తే, ఇది ఆడి సు పరిచితమైన లేఅవుట్‌ను కలిగి ఉంది. దీని ప్ర త్యేకత విశాలమైన, క్షితిజ సమాంతర డాష్‌బోర్డ్ డిజైన్. క్యాబిన్‌లో లెదర్, అల్కాంటారా అ ప్హోల్స్టరీ కలయికను ఉపయోగించారు. సీట్లు, స్టీరింగ్ వీల్ రెండింటిపైనా 'ఞ' బ్యాడ్జింగ్‌ను చూడవచ్చు. ఈ కొత్త ఆడి ూు8, కంపెనీకి చెందిన ట్విన్-స్క్రీన్ వీవీ× ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, ప్రత్యేక 'ఞ' గ్రాఫిక్స్‌తో కూడిన 12.3-అంగుళాల డిజిటల్ డ్రైవర్ డిస్‌ప్లేతో వస్తుందిా హెడ్‌రెస్ట్‌లకు కూడా 'ఞ' బ్యాడ్జ్‌లు అతికించారు.

# సీలియన్ 7 'ఫస్ట్ యానివర్సరీ ఎడిషన్' లాంఛ్- బుకింగ్‌లు ప్రారంభం




ప్రముఖ ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ దీణ ఇండియా తన 'దీణ సీల్' మోడల్ మొదటి వార్షికోత్సవ ఎడిషన్ (?ను భారతదేశంలో విడుదల చేసింది. భారత మార్కెట్లో ఈ సంస్థకు చెందిన అగ్రశ్రేణి ఎలక్ట్రిక్ పెర్ఫార్మెన్స్ ూఖఎ ప్రవేశపెట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా ఈ ప్రత్యేక ఎడిషన్‌ను పరిచయం చేశారు. మార్కెట్లో దీని బుకింగ్?లు ప్రారంభమయా ్యయి. ఆసక్తి ఉన్న కస్టమర్లు దేశంలోని డీలర్‌షిప్‌ల వద్ద రూ. 70,000 మొత్తాన్ని చెల్లించి దీనిని బుక్ చేసుకోవచ్చు. ఫస్ట్ యానివర్సరీ ఎడిషన్ ఆఫర్లు: వార్షికోత్సవ కార్యక్రమాలలో భాగంగా, కంపెనీ మొదటి 1,100 మంది వినియోగదారులకు అదనపు యాజమాన్య ప్రయోజనాలను అందిస్తోంది. వీటిలో ఉచిత 11 ఎఔ హోమ్ ఛార్జర్ (ఇన్?స్టాలేషన్? సహా), అలాగే రెండేళ్ల పాటు ఉచిత సర్వీసు, నిర్వహణ సేవలు ఉన్నాయి. కంపెనీ అందిస్తున్న ఈ ప్రత్యేక ప్యాకేజీ కింద, లో-వోల్టేజ్ బ్యాటరీకి సంబంధించిన వారంటీని కూడా పొడిగించారు. ఈ బ్యాటరీ లిథియం ఐరన్ ఫాస్ఫేట్ (సాంకేతికతపై ఆధారపడి పనిచేస్తుంది. దీని వారంటీ పరిధిని ప్రామాణికంగా ఉండే 6 సంవత్సరాలు లేదా 1,50,000 ఎఎ నుంచి 8 సంవత్సరాలు లేదా 1,50,000 ఎఎకు పెంచారు. కారు హై-వోల్టేజ్ బ్యాటరీకి వర్తించే ప్రామాణిక వారంటీ (8 సంవత్సరాలు లేదా 1,60,000 కి.మీ) మాత్రం యథాతథంగా కొనసాగుతుంది. ఏప్రిల్ 30, 2026 వరకు జరిగే బుకింగ్‌లకు మాత్రమే ఈ ప్రయోజనాలు వర్తిస్తాయని గమనించాలి. ఈ కారులో ఎలాంటి మార్పులు చేశారు?: ఈ 'యానివ్యకేజీ కింద, లో-వోల్టేజ్ బ్యాటరీకి సంబంధించిన వారంటీని కూడా పొడిగించారు. ఈ బ్యాటరీ లిథియం ఐరన్ ఫాస్ఫేట్ (సాంకేతికతపై ఆధారపడి పనిచేస్తుంది. దీని వారంటీర్సరీ ఎడిషన్'లో 'ఘుష్ట్రదీశ్రీబవ' కలర్ ఇంటీరియర్ థీమ్?ను పొందుపరిచారు. ఇది కారు క్యాబిన్‌కు ఒక విశిష్ట శైలిని అందిస్తుంది. అదేసమయంలో ఈ ూసముద్ర-ప్రేరిత డిజైన్ ఫిలాసఫీకి కూడా కట్టుబడి ఉంటుంది. ఫీచర్లు, స్పెసిఫికేషన్లు: స్పెసిఫికేషన్ల విషయానికి వస్తే, దీణ సీలియన్ 7 కొత్త యానివర్సరీ ఎడిషన్, స్టాండర్డ్ మోడల్ మాదిరిగానే ఫీచర్లను ఉంది. ఇది అదే 82.56 బ్లేడ్ బ్యాటరీని ఉపయోగిస్తుంది. ప్రీమియం, పెర్ఫార్మెన్స్యకేజీ కింద, లో-వోల్టేజ్ బ్యాటరీకి సంబంధించిన వారంటీని కూడా పొడిగించారు. ఈ బ్యాటరీ లిథియం ఐరన్ ఫాస్ఫేట్ (సాంకేతికతపై ఆధారపడి పనిచేస్తుంది. దీని వారంటీ అనే రెండు వేరియంట్లలో లభిస్తుంది. పెర్ఫార్మెన్స్ వేరియంట్ గురించి మాట్లాడుకుంటే, ఇది 4.5 సెకన్లలో 0 నుంచి 100 ఎవేగాన్ని అందుకోగలదు. 542 కిలోమీటర్ల రేంజ్‌ను అందిస్తుంది. అదే సమయంలో ప్రీమియం వేరియంట్ 6.7 సెకన్లలో 0--100 వేగాన్ని అందుకోగలదు. ఇది 567 కిలోమీటర్ల రేంజ్‌ను అందిస్తుంది. ఈ ఇతర ఫీచర్లలో ఇంటెలిజెంట్ టార్క్ అడాప్టేషన్ కంట్రోల్ సెల్-టు-బాడీ ( టెక్నాలజీ ఉన్నాయి. ఇది బ్యాటరీ ప్యాక్‌ను నేరుగా వాహ నిర్మాణంలోకి అనుసంధాని స్తుంది, తద్వారా దాని నిర్మాణ దృఢత్వం, సామర్థ్యం రెండింటినీ మెరుగుపరు స్తుంది. ఇ ంటీరియర్ ఫీచర్లు: ఇది 15.6-అంగుళాల తిరిగే టచ్‌స్క్రీన్, క్విల్టెడ్ నాప్పా లెదర్ సీట్లు, 128-రంగుల యాంబియంట్ లైటింగ్, ఎలక్ట్రిక్ సన్‌షేడ్‌తో కూడిన పనోరమిక్ గ్లాస్ రూఫ్, 12-స్పీకర్ల డైనాడియో సౌండ్ సిస్టమ్, హీట్ అండ్ వెంటిలేషన్ సౌకర్యం కలిగిన సీట్లు, 50ఔవైర్‌లెస్ ఛార్జింగ్, వెహికల్-టు-లోడ్ ) సామర్థ్యం వంటి సదుపాయాలను అందిస్తుంది.



# కోహ్లీని ఆశ్చర్యపరిచిన మయాంక్ యాదవ్

క్రికెట్ మైదానంలో పోటీ ఎంత తీవ్రంగా ఉన్నా, ఆటగాళ్ల మధ్య ఉండే గౌరవం ఆటకు అసలైన అందాన్ని తెస్తుంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా బుధవారం రాత్రి ఎం. చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య జరిగిన ఉత్కంఠభరిత పోరులో అటువంటి ఒక అరుదైన దృశ్యం చోటుచేసుకుంది. మ్యాచ్ ముగిసిన తర్వాత లక్నో సూపర్ జెయింట్స్ యువ ప్లేయర్ చేసిన ఒక పని, విరాట్ కోహ్లీని సైతం ఆశ్చర్యానికి గురిచేసింది. లక్నో సూపర్ జెయింట్స్ నిర్దేశించిన 147 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్‌సీబీకి విరాట్ కోహ్లీ (49 పరుగులు, 34 బంతులు) అద్భుతమైన పునాది వేశారు. తన క్లాసిక్ షాట్లతో చిన్నస్వామి స్టేడియాన్ని హోరెత్తించిన కోహ్లీ, కేవలం ఒక పరుగు దూరంలో హాఫ్ సెంచరీ మిస్ చేసుకున్నారు. అయితే, ఆర్‌సీబీ 5 వికెట్ల తేడాతో విజయం సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకున్న తర్వాత, మైదానంలో ఆటగాళ్లందరూ ఒకరినొకరు అభినందించుకుంటున్న సమయంలో ఒక విశేషం జరిగింది. లక్నోకు చెందిన ఒక యువ ఫాస్ట్ బౌలర్ (వార్తల ప్రకారం మయాంక్ యాదవ్ లేదా యువ పేసర్ మయుక్ చౌదరి) విరాట్ కోహ్లీ దగ్గరికి వెళ్లి, ఆయన పట్ల ఎంతో వినయాన్ని ప్రదర్శించారు. కోహ్లీని ఒక లెజెండ్‌గా భావించే ఆ యువ బౌలర్, కోహ్లీ దగ్గరికి వచ్చి ఆయన ఆశీర్వాదం తీసుకున్నట్లుగా ప్రవర్తించడమే కాకుండా, వికెట్ల మధ్య కోహ్లీ వేగం మరియు ఫిట్‌నెస్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ హఠాత్పరిణామానికి కోహ్లీ కాసేపు ఆశ్చర్యపోయినా, వెంటనే ఆ యువ ఆటగాడిని ఆత్మీయంగా హత్తుకుని మెచ్చుకున్నారు. ఈ మ్యాచ్‌కు ముందు విరాట్ కోహ్లీ చీలమండ గాయంతో ఇబ్బంది పడుతున్నట్లు వార్తలు వచ్చాయి. అందుకే ఆయన ఈ మ్యాచ్‌లో 'ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్'గా బరిలోకి దిగారు. ఫీల్డింగ్ చేయకపోయినా, బ్యాటింగ్ సమయంలో ఆయన క్రీజులో పరిగెత్తిన తీరు చూస్తుంటే ఎక్కడా గాయం లక్షణాలు కనిపించలేదు. ఆ యువ బౌలర్ కూడా ఇదే విషయాన్ని కోహ్లీతో చర్చిస్తూ, "మీ ఎనర్జీ లెవల్స్ చూస్తుంటే మాకే ఆశ్చర్యంగా ఉంది" అని అన్నట్లు తెలుస్తోంది. ఈ మ్యాచ్‌లో ఆర్‌సీబీ బౌలర్లు రసిక్ సలాం (4/24), భువనేశ్వర్ కుమార్ (3/27) అద్భుత ప్రదర్శనతో లక్నోను 146 పరుగులకే కట్టడి చేశారు. అనంతరం కోహ్లీ 49 పరుగులతో మెరవగా, చివర్లో రజత్ పాటిదార్ (27), జితేష్ శర్మ (23) మెరుపులు మెరిపించి ఆర్‌సీబీకి సునాయాస విజయాన్ని అందించారు. కేవలం 15.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించిన బెంగళూరు, తమ రన్ రేట్‌ను భారీగా మెరుగుపరుచుకుని టేబుల్ టాపర్‌గా నిలిచింది.

# వరల్డ్ టైటిల్ రేసులో వైశాలి

చెస్ ప్రపంచంలో భారత యువ కెరటం వైశాలి రమేష్ బాబు సరికొత్త చరిత్ర సృష్టించింది. ఉత్కంఠభరితంగా సాగిన మహిళల కాండిడేట్స్ టోర్నమెంట్ 2026లో విజేతగా నిలిచి ప్రపంచ ఛాంపియన్ టైటిల్ కోసం జూ వెన్‌జున్‌తో తలపడే అవకాశాన్ని దక్కించుకుంది. ఆఖరి రౌండ్లో రష్యా క్రీడాకారిణి కటెరినా లగ్నోపై అద్భుత విజయం సాధించిన వైశాలి రమేష్ బాబు.. మొత్తం 14 రౌండ్లలో 8.5 పాయింట్లు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. దీంతో ప్లే-ఆఫ్స్ అవసరం లేకుండానే ఆమెను విజేతగా ప్రకటించారు. టోర్నీ ఆరంభంలో తక్కువ రేటింగ్ కలిగిన క్రీడాకారిణిగా బరిలోకి దిగిన వైశాలి, అసాధారణ ప్రతిభను కనబరిచింది. చివరి రౌండ్ మొదలయ్యే సమయానికి ఆరుగురు క్రీడాకారిణులు రేసులో ఉండటంతో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అయితే వైశాలి తన ప్రత్యర్థి లగ్నోను తెలివిగా ఓడించి టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఈ విజయంతో ఆమె తన రేటింగ్‌ను 26 పాయింట్ల వరకు పెంచుకోవడమే కాకుండా, తన కెరీర్‌లో అత్యుత్తమ మైలురాయిని చేరుకుంది. మరోవైపు బిబిసార అసౌబాయేవా తన చివరి గేమ్‌లో దివ్య దేశ్‌ముఖ్‌తో డ్రా చేసుకుని రెండో స్థానంతో సరిపెట్టుకుంది. ఝూ జిన్నర్, అలెగ్జాండ్రా గోర్యాచ్కినా సంయుక్తంగా మూడో స్థానంలో నిలిచారు. వైశాలి గెలుపుపై భారత చదరంగ




దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్ హర్షం వ్యక్తం చేశారు. "వైశాలి అద్భుతమైన సన్నద్ధతను, పట్టుదలను ప్రదర్శించింది. కష్టాలను ఎదుర్కొని విజయాన్ని అందుకుంది. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ఇద్దరు భారతీయులు ఉండటం గర్వకారణం" అని ఆయన ప్రశంసించారు. వెస్ట్‌బ్రిడ్జ్ ఆనంద్ చెస్ అకాడమీలో శిక్షణ పొందిన వైశాలికి ఈ విజయం చాలా ప్రత్యేకం. గతంలో గ్రాండ్ స్విస్ టైటిళ్లను గెలుచుకున్న వైశాలి, ఇప్పుడు ప్రపంచ మహిళల చెస్ ఛాంపియన్‌షిప్ బెల్టుపై కన్నేసింది. చెన్నైకి చెందిన ఈ యువ గ్రాండ్ మాస్టర్, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ కీర్తిని మరోసారి ఇనుమడింపజేసింది. రాబోయే టైటిల్ పోరులో ఆమె జూ వెన్‌జున్‌కు గట్టి పోటీనిస్తుందని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు.



# ముకుల్ చౌదరికి కృనాల్ పాండ్యా వార్నింగ్

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో నిన్న బుధవారం జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ), లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జీ) జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో ఆర్సీబీ గెలుపొంది.. ఐపీఎల్ పాయింట్ల పట్టికలో తొలిస్థానానికి ఎగబాకింది. అయితే ఈ మ్యాచ్ జరుగుతున్న తొలి ఇన్నింగ్స్ అనగా లక్నో బ్యాటింగ్ చేస్తున్న సమయంలో మైదానంలో ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య వాగ్వాదం జరిగింది. లక్నో బ్యాటర్ ముకుల్ చౌదరితో ఆర్సీబీ లెగ్ స్పిన్నర్ కృనాల్ పాండ్యా మధ్య వివాదం చెలరేగింది. కృనాల్ పాండ్యా బౌలింగ్‌లో ముకుల్ చౌదరి ఓ పవర్ ఫుల్ షాట్ కొట్టగా.. అదే సమయంలో వారిద్దరి మధ్య మాటలు జారినట్లు తెలుస్తోంది. అయితే కెమెరాలో ఆర్సీబీ స్పిన్నర్ కృనాల్ పాండ్యా కోపంతో అరుస్తున్నట్లు చూపించారు. కానీ, వారిద్దరి మధ్య ఏం జరిగిందనే విషయం తెలియరాలేదు. అయితే పిచ్‌లో ఉండే వికెట్ మైక్స్ వారి మాటలను రికార్డు చేశాయి. బౌండరీ తర్వాత కృనాల్ పాండ్యా స్లెడ్జింగ్‌కు పాల్పడినట్లు తెలిసింది. ముకుల్ చౌదరి మొదట కొట్టిన భారీ షాట్ తర్వాత.. కృనాల్ పాండ్యా ఆ బ్యాటర్‌ను స్లెడ్జింగ్ చేస్తూ, మరోసారి అదే షాక్ ఆడమని సవాలు విసిరాడు. క్రీజ్‌లో మానసిక ఒత్తిడిని కలిగించే ప్రయత్నంలో, పాండ్యా తర్వాతి బంతినే కొట్టమని చౌదరిని స్పష్టంగా సవాలు చేశాడు. అదే విధంగా తన తర్వాతి బాల్‌లో కూడా బౌండరీతో ముకుల్ అలరించాడు. ఆ షాట్ తర్వాత ముకుల్ పాండ్యాతో నేరుగా కళ్ళలోకి చూస్తూ, తాను సవాలును స్వీకరించానని చెప్పాడు. తన తర్వాతి ఓవర్‌లో బ్యాటర్ వికెట్ తీస్తానని పాండ్యా శపథం చేయడంతో ఈ వాగ్వాదం కొనసాగింది. టీ20 క్రికెట్ మ్యాచ్ టెన్షన్ వాతావరణంలో స్లెడ్జింగ్ లేదా ఇరు టీమ్స్ సవాళ్లు సాధరణమైనా.. అయితే అందుకు కొంత హద్దు ఉంది. ప్రస్తుతం వీరిద్దరి వాగ్వాదం ఇప్పుడు ఐపీఎల్ నిర్వహణ అధికారుల వద్దకు చేరింది. క్రికెట్ స్ఫూర్తిని కాపాడేందుకు ఆటగాళ్ల ప్రవర్తన మరియు మైదానంలో దూకుడుకు సంబంధించి ఐపీఎల్ పాలక మండలి కఠినమైన మార్గదర్శకాలను పాటిస్తుంది. పరిస్థితి శారీరక ఘర్షణగా మారకుండా నివారించడానికి, స్టేడియంలో ఉన్న అంపైర్లు ఆటగాళ్లను నిశితంగా గమనిస్తూ కనిపించారు. ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు సంబంధించి మ్యాచ్ రిఫరీ నుండి వచ్చే ఏవైనా తదుపరి నివేదికల వల్ల, సంబంధిత ఆటగాళ్లకు జరిమానాలు లేదా అధికారిక హెచ్చరికలు విధించే అవకాశం ఉంది.



# రిషబ్ పంత్ ఎడమ మోచేతికి గాయం

ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా బుధవారం ఎం. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, లక్నో సూపర్ జెయింట్స్ మ్యాచ్‌లో ఒక ఊహించని పరిణామం చోటుచేసుకుంది. ఎల్ఎస్‌జీ కెప్టెన్ రిషబ్ పంత్ బ్యాటింగ్ చేస్తూ తీవ్రంగా గాయపడ్డాడు. మూడవ ఓవర్‌లోనే ఎయిడెన్ మార్క్రమ్ అవుట్ అవ్వడంతో క్రీజులోకి వచ్చిన పంత్, జోష్ హాజిల్‌వుడ్ వేసిన నాలుగో ఓవర్‌లో ఇబ్బంది పడ్డాడు. హాజిల్‌వుడ్ సంధించిన ఒక షార్ట్ డెలివరీని భారీ షాట్ ఆడబోయిన క్రమంలో బంతి నేరుగా పంత్ ఎడమ మోచేతికి బలంగా తగిలింది. ఆ దెబ్బకు పంత్ విపరీతమైన నొప్పితో మైదానంలోనే విలవిలలాడిపోయాడు. ఫిజియో వచ్చి ప్రాథమిక చికిత్స చేసినప్పటికీ పంత్ నొప్పి తగ్గలేదు. ఆ బాధ భరించలేక అతను కన్నీళ్లు పెట్టుకోవడం అక్కడున్న వారందరినీ కలిచివేసింది. బ్యాటింగ్ కొనసాగించలేక రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగే ముందు, తన వాచిన మోచేతిని బౌలర్ హాజిల్‌వుడ్‌కు చూపిస్తూ ఆవేదన వ్యక్తం చేశాడు. పంత్ మైదానాన్ని వీడటంతో లక్నో క్యాంప్‌లో ఆందోళన మొదలైంది. అయితే, తన జట్టు కోసం పంత్ అద్భుతమైన పోరాట పటిమను కనబరిచాడు. 16వ ఓవర్‌లో ఆయుష్ బదోని అవుట్ అయిన తర్వాత, తన ఎడమ చేతికి భారీగా బ్యాండేజ్ కట్టుకుని మళ్ళీ క్రీజులోకి వచ్చాడు. తన ఆరోగ్యం కంటే జట్టు ప్రయోజనాలే ముఖ్యమని పంత్ నిరూపించాడు. అయితే ఒక్క పరుగుకే వెనుదిరగడం ఫ్యాన్స్ కు నిరాశ కలిగించినా, అతని ఫైటింగ్ స్పిరిట్ ను అంతా మెచ్చుకుంటున్నారు. ఈ మ్యాచ్‌కు ముందు లక్నో ఓపెనర్ మిచెల్ మార్ష్ బ్రాడ్‌కాస్టర్లతో మాట్లాడుతూ టీ20 క్రికెట్ మారుతున్న తీరుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.




# సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌కు ధోనీ దూరం!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలో చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఈ లీగ్‌లో ఏకంగా 5 సార్లు ట్రోఫీ ని గెలుచుకొని..మోస్ట్ సక్సెస్‌ఫుల్ ఫ్రాంచైజీగా నిలిచింది. కానీ, గత రెండు సీజన్లుగా చెన్నై సూపర్ కింగ్స్ లీగ్ దశలో మ్యాచ్ గెలిచేందుకే తీవ్రంగా శ్రమిస్తోంది. కొన్ని సందర్భాల్లో పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగుభాగన ఉండి ట్రోల్స్ కు గురవుతోంది. అయితే చెన్నై గెలుపులోనూ ధోనీ ఉండగా.. ఇప్పుడు టీమ్‌లో ధోనీ లేకపోవడమే జట్టు వైఫల్యానికి ప్రధాన కారణమని ఫ్యాన్స్ అంటున్నారు. ఈ సీజన్‌లో గాయం కారణంగా రెండు వారాల పాటు దూరమైన మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ.. లేకపోవడం చెన్నై టీమ్ వైఫల్యానికి కారణంగా తెలుస్తోంది. దీంతో ధోనీ ఎప్పుడొస్తాడని సీఎస్కే టీమ్ సహా అభిమానులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే శనివారం ఏప్రిల్ 18న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరగనున్న మ్యాచ్‌లో ధోనీ ఆడబోతున్నాడనే వార్తలు వచ్చాయి. కానీ, ఈ మ్యాచ్‌కు కూడా ధోనీ అందుబాటులో ఉండడం లేదని సమాచారం. సీఎస్కే మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ.. ఏప్రిల్ 23న వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్‌తో జరిగే ఐపీఎల్ 2026 మ్యాచ్‌లో అందుబాటులో ఉంటాడని తాజా సమాచారం. పిక్క కండరాల గాయం కారణంగా ఆరంభ మ్యాచ్‌లకు దూరమైన సంగతి తెలిసిందే. ధోనీ లేకుండా చెన్నై ఆడిన మ్యాచ్‌ల్లో 2 విజయాలు, 3 ఓటములతో సతమతమవుతోంది. అయితే సీఎస్కే తరువాతి మ్యాచ్ సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) ఏప్రిల్ 18న జరగనుంది. అయినా కూడా ఏప్రిల్ 23న ముంబై ఇండియన్స్‌తో జరిగే మ్యాచ్‌లో ఆడనున్నాడని తెలుస్తోంది. ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం.. సీఎస్కే వర్గాల నుంచి వచ్చిన సమాచారం ప్రకారం ధోనీ పూర్తి ఫిట్‌నెస్‌కు దగ్గరగా ఉన్నాడు. 2011 వన్డే ప్రపంచ కప్ టైటిల్‌ను భారత్‌కు అందించిన వాంఖడే మైదానంలో జట్టులోకి తిరిగి వచ్చే అవకాశం ఉంది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలో ఐదు మ్యాచ్‌లలో రెండు విజయాలతో సీఎస్కే ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో ఉంది. ఇటీవలే కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)తో మ్యాచ్‌కు ముందు, ధోనీ సీఎస్కే బ్యాటింగ్ కోచ్ మైఖేల్ హస్సీతో కలిసి శిక్షణ తీసుకున్నాడు. కానీ, అతను మైదానంలోకి రాలేదు.

# ముంబై ఇండియన్స్‌లోకి క్రిష్ భగత్

ఐపీఎల్ 2026 సీజన్‌లో వరుస ఓటములతో సతమతమవుతున్న ముంబై ఇండియన్స్ జట్టు కీలక నిర్ణయం తీసుకుంది. గాయం కారణంగా టోర్నీకి దూరమైన యువ ఆటగాడు అథర్వ అంకోలేకర్ స్థానంలో క్రిష్ భగత్ అనే కొత్త కుర్రాడిని జట్టులోకి తీసుకుంది. సీజన్ ప్రారంభానికి ముందే అంకోలేకర్ మోకాలి గాయంతో తప్పుకోగా, నాలుగు మ్యాచ్‌ల తర్వాత ముంబై మేనేజ్‌మెంట్ ఈ రీప్లేస్‌మెంట్‌ను అధికారికంగా ప్రకటించింది. నేడు పంజాబ్ కింగ్స్‌తో జరగనున్న కీలక మ్యాచ్‌కు ముందే ఈ మార్పు చోటుచేసుకోవడం విశేషం. 21 ఏళ్ల క్రిష్ భగత్ రైట్ హ్యాండ్ ఆల్‌రౌండర్. ఇతడు దేశవాళీ క్రికెట్‌లో పంజాబ్ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. క్రిష్ ఒక మంచి పేస్ బౌలర్ మాత్రమే కాదు, లోయర్ ఆర్డర్‌లో వచ్చి భారీ షాట్లు ఆడగల సమర్థుడు. గత రెండేళ్లుగా ఇతడు ముంబై ఇండియన్స్ ట్రయల్స్‌లో పాల్గొంటున్నాడు. ఈ ఏడాది జరిగిన డివై పాటిల్ టీ20 కప్‌లో రిలయన్స్ జట్టు తరపున ఆడి తన ప్రతిభను చాటుకున్నాడు. క్రిష్ భగత్ ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభం నుంచి ముంబై ఇండియన్స్ జట్టుతో ఒక సపోర్ట్ బౌలర్‌గా ప్రయాణిస్తున్నాడు. ప్రాక్టీస్ సెషన్లలో, ప్రాక్టీస్ మ్యాచ్‌ల్లో ఇతడు వేసిన బంతులకు కోచింగ్ స్టాఫ్ ఫిదా అయిపోయారు. "క్రిష్ చూపించిన అంకితభావం, కష్టపడే తత్వం మమ్మల్ని ఆకట్టుకున్నాయి. అందుకే అతడిని ప్రధాన జట్టులోకి తీసుకున్నాం" అని ముంబై ఇండియన్స్ ఒక ప్రకటనలో తెలిపింది.




# మంగ లేకపోతే తిరుపతి వదిలివెళ్లే ప్రసక్తే లేదు

## రమేశ్‌బాబు తనయుడు తెరంగేట్రం

## జయకృష్ణ హీరోగా శ్రీనివాసమంగాపురం

మంగ లేకపోతే తిరుపతి వదిలివెళ్లే ప్రసక్తే లేదు అంటున్నాడు శ్రీను. ఎంతగానో ప్రేమించిన మంగ తనది కాదు అని తెలిసిన క్షణం శ్రీను ఏ నిర్ణయం తీసుకున్నాడో తెలియాలంటే 'శ్రీనివాస మంగాపురం' చూడాల్సిందే. సూపర్‌స్టార్ కృష్ణ మనవడు, మహేశ్‌బాబు సోదరురుడ రమేశ్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని కథానాయకుడిగా పరిచయం అవుతున్న చిత్రమిది. రవీనా టాండన్ కుమార్తె రషా థడానీ కథానాయిక. మోహన్‌బాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. అజయ్ భూపతి దర్శకుడు. అగ్ర నిర్మాత సి.అశ్వనీదత్ సమర్పణలో... చందమామ కథలు పిక్చర్స్ పతాకంపై పి.కిరణ్ నిర్మిస్తున్నారు. బుధవారం ఈ సినిమా టీజర్‌ని ప్రముఖ కథానాయకుడు మహేశ్‌బాబు సామాజిక మాధ్యమాల్లో విడుదల చేశారు. 'ఈ క్షణం ఇప్పటికిప్పుడు నీకేమనిపిస్తుంది... నేనస్సలు నీ ఫ్రెండ్ లిస్ట్‌లో ఉన్నానా?' అంటూ కథానాయకుడు అడగ్గా, టాప్ టెన్‌లో ఉంటావులే... అంటూ కథానాయిక ఇచ్చే సమాధానంతో టీజర్ మొదలవుతుంది. శ్రీను, మంగా అనే యువ జంట చుట్టూ అల్లుకున్న కథతో ఈ చిత్రం రూపొందుతున్నట్టు తెలుస్తోంది. 'అందమైన జంట, ఆకట్టుకునే ప్రేమకథ, హత్తుకునే భావోద్వేగాలు, అత్యున్నత నిర్మాణ విలువలతో తెరకెక్కుతోన్న చిత్రమిది. తిరుపతి నేపథ్యం సినిమాకి మరింత కొత్తదనాన్ని తీసుకొచ్చింద'ని సినీవర్గాలు చెప్పాయి. ఈ చిత్రానికి సంగీతం: జి.వి.ప్రకాశ్‌కుమార్, ఛాయాగ్రహణం: జయకృష్ణ, కూర్పు: మాధవ్ కుమార్ గుళ్లపాటి, ప్రొడక్షన్ డిజైన్: సాహి సురేశ్.




# వరుణ్ తేజ్ మోకాలికి శస్త్రచికిత్స...

## పవన్ కల్యాణ్ స్పందన



యువ హీరో వరుణ్ తేజ్ త్వరగా కోలుకోవాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు. 'బరి' సినిమా కోసం ప్రాక్టీస్ చేస్తుండగా వరుణ్ తేజ్ తీవ్రంగా గాయపడగా ఆయన మోకాలికి శస్త్రచికిత్స జరగడం తెలిసిందే. దీనిపై పవన్ స్పందించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు."యువ కథానాయకుడు వరుణ్ తేజ్ 'బరి' చిత్రం కోసం ప్రాక్టీస్ చేస్తుండగా గాయపడి మోకాలికి శస్త్రచికిత్స చేయించుకున్నారని తెలిసింది. ఆయన త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను. వైద్యులు, ఫిజియోథెరపిస్టుల సలహాలు పాటిస్తూ సంపూర్ణ ఆరోగ్యంతో మళ్లీ కెమెరా ముందుకు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని పవన్ కల్యాణ్ తన ప్రకటనలో పేర్కొన్నారు.ప్రస్తుతం వరుణ్ తేజ్ వైద్యుల పర్యవేక్షణలో విశ్రాంతి తీసుకుంటున్నారు.





# స్వయంభూ నుంచి రారా ధీవర పాట ప్రోమో విడుదల

టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'స్వయంభూ'. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన రాగా, ఇప్పుడు ఈ చిత్రం మ్యూజికల్ ప్రయాణాన్ని ప్రారంభించేందుకు సిద్ధమైంది చిత్రయూనిట్. ఇందులో భాగంగా ఈ సినిమాలోని మొదటి పాట 'రా రా ధీవర' పాటకి సంబంధించిన ప్రోమోను విడుదల చేసింది. దీనికి సంబంధించిన ఫుల్ పాటను ఈరోజు సాయంత్రం 6.03 గంటలకు విడుదల చేయబోతున్నట్లు తెలిపింది. ఒక యోధుడి స్ఫూర్తిని చాటిచెప్పే విధంగా సాగే ఈ గీతం ప్రేక్షకులను ఆకట్టుకోనుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో పిక్సెల్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో నిఖిల్ సరసన సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కేజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ వేసవిలో 'స్వయంభూ' వెండితెరపై భారీ స్థాయిలో సందడి చేయనుంది.

# సాయి పల్లవి బాలీవుడ్ ఎంట్రీ..ఏక్‌దిన్


స్టార్ బ్యూటీ సాయి పల్లవి బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న చిత్రం 'ఏక్ దిన్'. అమిర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే.. హీరోయిన్ (సాయి పల్లవి) ఇందులో ఒక అరుదైన వ్యాధితో బాధపడుతుంటుంది. అయితే తనను ప్రేమించిన హీరో (జునైద్) అమెతో ఒక్కరోజు అయిన ప్రేమతో గడపాలని కోరుకుంటాడు. అయితే ఆ ఒక్క రోజు వారి జీవితాలను ఎలా మార్చేసింది అనేది కథాంశం. తెలుగులో ఈ చిత్రం ఒక రోజు అనే పేరుతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాకు సునీల్ పాండే దర్శకత్వం వహిస్తుండగా.. అమిర్ ఖాన్, మన్సూర్ ఖాన్, అపర్ణ పురోహిత్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రామ్ సంపత్ సంగీతం అందిస్తున్నాడు. సాయి పల్లవి హిందీలో నటిస్తున్న మొదటి సినిమా కావడంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి.



# తన ఫొటోలతో ప్రచారం చేసుకున్నారంటూ తమన్నా పిటిషన్.. కొట్టివేసిన హైకోర్టు

'పవర్ సోప్స్' కంపెనీపై ప్రముఖ సినీ నటి తమన్నా దాఖలు చేసిన పిటిషన్‌ను మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. తన ఆరోపణలకు సంబంధించి ఆమె తగిన సాక్ష్యాలు చూపలేకపోవడంతో న్యాయస్థానం పిటిషన్‌ను తోసిపుచ్చింది. బ్రాండ్ ప్రమోషన్స్‌కు సంబంధించి తమన్నా, పవర్ సోప్స్ కంపెనీ మధ్య 2008లో ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం 2009 అక్టోబర్ వరకు తమన్నా ఫొటోలతో పవర్ సోప్స్ ప్రచారం చేసుకోవడానికి అనుమతి ఉంది.అయితే ఒప్పందం గడువు ముగిసినప్పటికీ 2010-2011 మధ్య ఈ సంస్థ తన ఫొటోలను అనుమతి లేకపోయినప్పటికీ ఉపయోగించుకుందని తమన్నా ఆరోపించారు. ఇందుకు గాను తనకు రూ.1 కోటి పరిహారం నష్టపరిహారం ఇప్పించాలని కోర్టును ఆశ్రయించారు. అయితే ఇందుకు సంబంధించి సాక్ష్యాలు చూపలేదంటూ కోర్టు తమన్నా పిటిషన్‌ను కొట్టివేసింది.





# సింగరేణి నేపథ్యంలో సంయుక్త తాజా చిత్రం 'బ్లాక్ గోల్డ్'

టాలీవుడ్ 'గోల్డెన్ లెగ్' సంయుక్త మీనన్ తన తాజా చిత్రం 'బ్లాక్ గోల్డ్' షూటింగ్‌లో ఎదురైన సవాళ్లను వివరిస్తూ సోషల్ మీడియా వేదికగా స్పందించింది. సినిమా తెరపై ఎంత గ్లామరస్‌గా కనిపించినా, దాని వెనుక చిత్ర యూనిట్ పడే శ్రమ ఎంతటిదో ఆమె పెట్టిన పోస్ట్ నిరూపిస్తోంది.

సింగరేణి బొగ్గు గనుల నేపథ్యంలో సాగే ఈ సినిమా కోసం చిత్ర యూనిట్ మంచిర్యాలలో షూటింగ్ నిర్వహించింది. అక్కడ 40 నుంచి 45 డిగ్రీల తీవ్రమైన ఉష్ణోగ్రతల మధ్య పనిచేయడం తమను శారీరకంగా, మానసికంగా పరీక్షించిందని సంయుక్త పేర్కొంది. మండుతున్న ఎండలు, తీవ్రమైన అలసట వేధించినప్పటికీ చిత్ర బృందం ఎక్కడా వెనకడుగు వేయకుండా పనిచేసిందని ఆమె కితాబునిచ్చింది. డీహైడ్రేషన్ బారిన పడకుండా తన పర్సనల్ టీమ్ (నిహారిక, పార్థు) తీసుకున్న జాగ్రత్తలు, దర్శకుడు యోగి అందించిన ప్రోత్సాహం వల్లే ఈ కఠినమైన షెడ్యూల్‌ను పూర్తి చేయగలిగానని తెలిపింది.మంచిర్యాల షెడ్యూల్ ముగిసిన వెంటనే సంయుక్త నేరుగా తిరుమలకు చేరుకుంది. శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్న ఆమె, ఆ ప్రశాంతతలో దిగిన ఫొటోలను అభిమానులతో పంచుకుంది. ఎంతటి ఒత్తిడిలో షూటింగ్ ప్రారంభించానో, అంతే ఉత్సాహంతో తిరిగి వస్తున్నానని ఆమె ఆనందం వ్యక్తం చేసింది.

# సందీప్ కిషన్ ...పవర్‌పేట

'పవర్ పేట'సినిమాపై గురువారం అధికారిక ప్రకటన వెలువడింది. సందీప్ కిషన్ హీరోగా ఈ చిత్రం తెరకెక్కనుంది. సందీప్ యాక్టింగ్ కెరీర్‌కు 16 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కొత్త సినిమా పోస్టర్‌ను టీమ్ విడుదల చేసింది. చెస్ బోర్డుపై రక్తపు మరకలు, ఎర్ర గులాబీతో డిజైన్ చేసిన పోస్టర్ సినిమాపై ఆసక్తి రేకెత్తించేలా ఉంది. ప్రేమ, గౌరవం, రాజకీయం ప్రధానాంశాలుగా ఈ సినిమా తెరకెక్కనున్నట్లు అర్థమవుతోంది. కృష్ణచైతన్య దర్శకత్వం వహించే ఈ చిత్రానికి మణిశర్మ మ్యూజిక్ డైరెక్టర్. 70ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి నిర్మిస్తున్నారు. హీరోయిన్, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. ఓ ప్రియా ప్రియా, చిన్నదాన నీకోసం (ఇష్క్), గుండెజారి గల్లంతయ్యిందే తదితర హిట్ పాటలను రాసిన కృష్ణ చైతన్య 'రౌడీ ఫెలో'తో దర్శకుడిగా మారిన సంగతి తెలిసిందే. తర్వాత 'ఛల్ మోహన్ రంగ', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' తెరకెక్కించారు. ఎప్పటినుంచో 'పవర్ పేట'పై చర్చ నడుస్తోంది. చైతన్య ముందుగా ఈ సినిమాని నితిన్‌తో తెరకెక్కిస్తున్నట్లు గతంలో వార్తలొచ్చాయి. కానీ, అది కార్యరూపం దాల్చలేదు. ఈ క్రమంలో విశ్వక్‌సేన్ పేరు తెర పైకి వచ్చింది. దానిపైనా స్పష్టత రాకపోవడంతో.. సందీప్ కిషన్‌తో చేయనున్నారంటూ ఇటీవల ప్రచారం జరిగింది. ఎట్టకేలకు ఇప్పుడు అనౌన్స్‌మెంట్ వచ్చింది.




Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com